నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
శుక్రవారం 7-2-2025 పేజీలు 12
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం




# విశాఖ నుంచి విహారానికి విలాస నౌక



విశాఖపట్నం, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్

ఏపీలో పర్యాటకుల అభిరుచి మేరకు 'క్రూజ్ పర్యటన'పై నిర్వాహకులు దృష్టిసారించారు. ఇప్పటికే పర్యాటకశాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక కసరత్తు పూర్తయింది. విశాఖ నుంచి విలాసనౌక (లగ్జరీ యాచ్) నడిపేందుకు వీలుగా రాష్ట్ర పర్యాటకా భివృద్ధి సంస్థతో డాల్ఫిన్ ఓషన్ క్రూజెస్ సంస్థ ఇటీవల అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఫిషింగ్ హార్బర్ వద్ద పర్యాటక విలాసనౌకలో పర్యాటకులను ఎక్కించుకొని సముద్రంలోనే 4 గంటలు విహరింపజేసేలా ప్రణాళిక రూపొందిస్తున్నారు.

## కొత్త డివిజన్‌లో
# ఒరిస్సాకు పోయిన అరకు రైల్వే




### రైల్వే జోన్లోనూ ఆంధ్రాకు ద్రోహం
### -కళ్ళు మూసుకున్న కూటమి
### -సంబరాలు ఎందుకో..!

విశాఖపట్నం, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్

విశాఖ కేంద్రంగా ఏర్పడిన దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటులో కేంద్రం ఉత్తరాంధ్రకు తీరని ద్రోహం తలపెట్టింది. ఇప్పటి వరకూ వాల్తేరు డివిజన్ లో ఉన్న అరకు ఇప్పుడు ఒరిస్సా లోని రాయగడ డివిజన్ కు వెళ్ళిపోయింది. అయినా ఏపీ ప్రభుత్వం ఎటువంటి అభ్యంతరం తెలపలేదు. కొత్తవలస నుంచి బచేలీ వరకూ ఉన్న రైల్వే లైను ఒరిస్సాలోని రాయగడ జోన్కు బదిలీ అయిపొయింది.. వాల్తేరు రైల్వే జోన్కు కిరండోల్ ల్కెన్ గుండెకాయ లాంటిది. ఏడాదికి 10 వేల కోట్ల రూపాయల ఆదాయం మిగతా 2లో

# విశాఖ కేంద్రంగా సౌత్ కోస్టల్ రైల్వే జోన్‌ను స్వాగతిస్తున్నాం..

### 'కూటమి' విజ్ఞప్తిని పరిగణనలో తీసుకున్న కేంద్రానికి ధన్యవాదాలు
### : ఎంపీ శ్రీభరత్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు వెల్లడి

విశాఖపట్నం, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్



వెనుకబడిన ఉత్తరాంధ్ర అభివృద్ధికి వాల్తేర్ డివిజన్‌ను విశాఖ డివిజన్‌గా పేరు మార్చి, విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్‌ను ఏర్పాటు చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గాజువాక నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ రావు, విశాఖ ఎంపీ శ్రీ భరత్ పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి దోహదం చేసేలా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని హర్షిస్తాం అని చెప్పారు. విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటు చేసిన దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లో వాల్తేరు డివిజన్‌ను పూర్తిగా తొలగించడం సరికాదంటూ కూటమి ప్రభుత్వం కేంద్రా నికి విజ్ఞప్తి చేసింది అని, ఆ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న కేంద్ర ప్రభుత్వం విశాఖ కేంద్రంగా నాలుగు డివిజన్లతో దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది అని తెలియజేశారు. ఇది ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన కీలక ముందడుగు అని తెలిపారు. ఈ నిర్ణయం కూటమి ప్రభుత్వం సాధించిన మరో ఘన విజయంగా, విశాఖ రైల్వే అభివృద్ధిలో చారిత్రాత్మకమైన ముందడుగుగా నిలిచిపోతుంది. పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలకు మెరుగైన రైలు సేవలు అందించడంతో పాటు ప్రాంతీయ అభివృద్ధికి ఇది మరింత ఊతమిస్తుంది అని విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు రైల్వే కేటాయింపుల్లో మరింత ప్రాధాన్యం లభించేందుకు ఈ నిర్ణయం దోహదం చేస్తుంది తెలియజేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి సాధించారు అని ఇప్పటికే నష్టాల్లో ఉన్న స్టీల్ ప్లాంట్‌కు రూ.11,440 కోట్లు కేంద్రం నుంచి సాధించడంతో పాటు కేంద్ర బడ్జెట్‌లో క్యాపిటల్ షేర్ కింద మరో రూ.3,295 కోట్లు కేటయించారు ఆయన తెలిపారు. దేశ ప్రధానే విశాఖకు వచ్చి రూ.2 లక్షల కోట్లు విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేశారు అని తెలిపారు. విశాఖను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దేందుకు మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని. రైల్వే జోన్ సాధించడం లో ఎంపీ ఎం. శ్రీభరత్, కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కూడా చాలా కృషి చేసారని కొనియాడారు. రాష్ట్రం మరింత ప్రగతి సాధించేందుకు టీడీపీ కృషి కొనసాగిస్తుందని కేంద్రంతో సమన్వయం చేస్తూ రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు కట్టుబడి ఉంటాం అని వివరించారు.

# ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు చేపట్టాలి

### విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విజయనగరం క్రైం, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్



ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషను వెలువ డడంతో జిల్లాలో ఎన్నికల కోడ్ను కఠినంగా అమలు చేయాలని, ఎన్నికల కోడ్ ను ఉల్లం ఘిస్తే కఠిన చర్యలు చేపట్టాలని అధికా రులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ గురు వారం ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమీషను నోటిఫి ేషను వెలువవడంతో ఎన్నికల నిబంధనలు, ప్రవర్తనా నియమావళిని జిల్లాలో ఖచ్చితంగా అమలు చేయాలని, ఎన్నికల కోడ్ ను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు చేపట్టాలని అధి కారులను ఆదేశించారు. ఎన్నికల కోడ్ మార్చి 8వరకు అమలులో ఉంటుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రాంగణాల్లోను, పబ్లిక్ ప్రదేశాల్లో రాజకీయ నాయకులు ఫోటోలు ఉన్న ఫ్లెక్సీలు లేకుండా చూడాలని, విగ్రహాలకు ముసుగులు వేసే విధంగా మున్సిపల్, పంచాయతీ, రెవె న్యూ అధికారుల సమన్వ యంతో చర్యలు చేపట్టాల న్నారు. ప్రతీ పోలీసు స్టేషను పరిధిలో తుపాకుల లైసెన్సులు కలిగిన వ్యక్తుల నుండి ఆయు ధాలను డిపాజిట్ అయ్యే విధంగా చూడా లన్నారు. ఎన్నిక లను దృష్టిలో పెట్టుకొని నాన్ బెయిలబుల్ వారెంట్లను ఎగ్జిక్యూటివ్ చేయాలని, ఇందుకు బృందాలను ప్రత్యేకంగా ఏర్పా టు చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. గ్రామాల్లో బెల్టు షాపులు మిగతా 2లో

# ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి మరో నామినేషన్



విశాఖపట్నం, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి నాలుగో రోజు ఒక నామినేషన్ దాఖలు అయ్యింది. పీడీఎఫ్ బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి కోరెడ్ల విజయగౌరి బుధవారం తన మద్దతుదారులతో కలిసి విశాఖపట్నం ఆర్.వో., జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ కు సంబంధిత పత్రాలు అందజేసి నామినేషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ ఆమె చేత ప్రమాణం చేయించారు. ఏఆర్వో బి.హెచ్. భవానీ శంకర్, నోడల్ అధికారి దయానిధి, ఎన్నికల సెల్ అధికారులు అభ్యర్థులకు సహకారం అందించారు. ఇదిలా ఉండగా ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి ఇప్పటి వరకు నాలుగు నామినేషన్లు దాఖలయ్యాయి.



# గురువు కాదు... కీచకుడు

### విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించిన టీచర్‌ను చితకొట్టిన గ్రామస్థులు

బుచ్చయ్యపేట, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్

ఆశీర్వదించాల్సిన చేతులు అసభ్యంగా తాకాయి. ఉపాధ్యాయుడు కీచకుని గా మారడంతో ఆగ్రహించిన ప్రజలు బుద్ధి చెప్పారు. విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించిన మిగతా 2లో

# మెరుపుల్లా.. జాతీయ రహదారులు..!



(మేజర్‌న్యూస్-విశాఖపట్నం)

### రన్‌వేలకు ధీటుగా రోడ్లు -3 గంటల వ్యవధిలో వేరా రాష్ట్రాలకు దూసుకుపోవచ్చు! -ఉత్తరాంధ్ర- రాయపూర్ మధ్య అత్యాధునిక హైవే -ఎన్‌డిఎ ప్రభుత్వ సహకారంతో హైవే నిర్మాణ పనుల్లో జోరు

ఒకప్పుడు సింగిల్ లైన్ రోడ్లు, ఎక్కడ చూసినా గతుకులే.. ఎక్కడికక్కడ ట్రాఫిక్ జాములతో రోడ్డు ప్రయాణం దుర్భర పరిస్థితుల నుంచి నుంచి, రన్‌వేలను తలపించే నేషనల్ హైవేలు అందుబాటులోకి వచ్చేశాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రోడ్ల నిర్మాణం పై ప్రత్యేక దృష్టి సారించడంతో రోడ్డు రవాణా వ్యవస్థ మరింత సౌకర్యవంతంగా మారింది. గతంలో రోడ్డు రవాణా వ్యవస్థలో ప్రయాణం కాలాతీతం కావడంతో జల, వాయు మార్గాలను ఉపయోగించుకునే పరిస్థితి ఉండేది. కానీ ఇప్పుడు కేవలం 3 గంటల వ్యవధిలోనే రాష్ట్రాలను దాటేసే అత్యాధునిక, సౌకర్యవంతమైన హైవేలు వచ్చేసాయి. వెనుకబడిన ప్రాంతంగా గుర్తింపు పొందిన ఉత్తరాంధ్రకు అత్యాధునిక హైవేలు అందుబాటులోకి రావడంతో ఈ ప్రాంతం నుంచి ఒరిస్సా, రాయపూర్ తో సహా మరికొన్ని రాష్ట్రాలకు కేవలం కొద్ది గంటల్లోనే చేరుకునే అవకాశం ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్‌లో నేషనల్ హైవేలు, స్టేట్ హైవేలు, బైపాస్‌లు, ఫ్లై ఓవర్లకు సంబంధించి పనులు వేగవంతం అయ్యాయి. రాష్ట్రంలో ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా సమీక్షలు చేస్తున్నారు. రాష్ట్రంలో విశాఖపట్నం-రాయపూర్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణ పనుల్లో స్పీడ్ పెంచారు. మూడు రాష్ట్రాలు ఛత్తీస్‌గఢ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ మీదుగా ఆరు లైన్లుగా ఈ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వేను నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఈ మేరకు విశాఖపట్నం జిల్లా సబ్బవరం మండల పరిధిలో రోడ్డు నిర్మాణం పూర్తి కాగా, నేమ్ బోర్డులు, సైన్ బోర్డులు, సిగ్నల్ లైట్లు, సోలార్ లైట్లు, సీసీ కెమెరాల వంటి పనులు పూర్తయ్యాయి. గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వేలో ఎక్కడా మనుషులు, పశువులు దాటకుండా ఉండేందుకు గ్రిల్స్ ఏర్పాటు చేశారు. అలాగే సబ్బవరం సమీపంలో చిన్నయ్యపాలెం దగ్గర అనకాపల్లి-ఆనందపురం నేషనల్ హైవేను కలుపుతూ సింగిల్ ట్రంపెట్ ఫ్లైఓవర్ నిర్మాణం మినహా మిగిలిన పనులు కూడా పూర్తయ్యాయి. కేంద్రం ఐదేళ్ల క్రితం భారతమాల ప్రాజెక్టు ఫేజ్-1 కింద ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌లను కలుపుతూ ఆరు లైన్లుగా గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వేను నిర్మించాలని కేంద్రం ప్రతిపాదించింది. 2021లో ఈ ఎక్స్‌ప్రెస్ వేకు సంబంధించి డీపీఆర్, భూసేకరణ, టెండర్ ప్రక్రియలు పూర్తయ్యాయి. ఏడీబీ నిధులు దాదాపు రూ.20 వేల కోట్లతో నిర్మించే ఈ వే పనుల్ని మొత్తం 18 ప్యాకేజీలుగా విభజించారు. ప్రస్తుతం ఉన్న నేషనల్ హైవేతో (రాజాపులోవ-రాయ్‌పూర్) సంబంధం లేకుండా కొత్తగా ఈ ఎక్స్‌ప్రెస్ వేను నిర్మిస్తున్నారు. ఈ ఎక్స్‌ప్రెస్ వే మిగతా 2లో

# అరకులోయలో మినీ రైల్వే స్టేషన్

### అరకులోయ పార్లమెంట్ సభ్యురాలు తనూజరాణి

అరకులోయ, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్



ప్రముఖ పర్యాటక కేంద్రం అరకులోయలో మినీ రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని అధికారులను భారత ప్రభుత్వ రైల్వే, ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్ కాస్టింగ్ టెక్నాలజీ మంత్రి అశ్విన్ వైష్ణవ్ ఆదేశించినట్లు అరకులోయ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ గుమ్మా.తనూజరాణి వెల్లడించారు.కేంద్ర రైల్వేశాఖ మంత్రిను మర్యాదపూర్వకంగా కలిసిన పార్లమెంట్ సభ్యురాలు గిరిజన ప్రాంతంలోని రైల్వే సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. అనంతరం న్యూఢిల్లీ నుంచి ఆమె చరవాణి ద్వారా గురువారం విలేకరులతో మాట్లాడుతూ అరకులోయ పర్యాటక కేంద్రంలోని రైల్వే రిక్వెస్ట్ స్టాప్ వద్ద నూతనంగా మినీ రైల్వే స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించారన్నారు. కిరండోలు పాసింజర్ రైళ్ల ప్రయాణికులు, పర్యాటకులు, కళాకారులు, వ్యాపారులు, విద్యార్థులు, గిరిజనుల సౌకర్యార్థం రిక్వెస్ట్ స్టాప్ పరిధిలో వెంటనే మినీ రైల్వే స్టేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు చరవాణి ద్వారా మంత్రి ఆదేశించారని ఆమె తెలిపారు. రైల్వే రిక్వెస్ట్ స్టాప్ వద్ద కిరండోలు పాసింజర్ రైలు నిలుపుదల,ఈ ప్రాంతం రైల్వే సమస్యలను డిఆర్ఎం దృష్టికి తీసుకువెళ్లిన విషయాన్ని కూడా కేంద్రమంత్రి వద్ద ప్రస్తావించినట్లు ఆమె చెప్పారు. వాల్తేరు రైల్వే డివిజన్లో ఉన్న అరకు రైల్వేను మిగతా 2లో

# రూ.4 కోట్ల విలువైన భూమిపై కన్ను

### కబ్జా చేసే క్రమంలో దుకాణాల ధ్వంసం -ఫిర్యాదు చేసినా స్పందించని పోలీసులు





మాడుగుల, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొందరు ఘరానా వ్యక్తులు రెచ్చిపోతున్నారు. ఎంతలా అంటే బయట నుంచి గుర్తు తెలియని వ్యక్తులను తీసుకువచ్చి విధ్వంసం సృష్టిస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. మాడుగుల నియోజకవర్గం, కె.కోటపాడు మండలం, లంకవానిపాలెం గ్రామంలో గత రెండు రోజుల క్రితం దుకాణాలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన విషయం మిగతా 2లో

## గీత కార్మికుల మద్యం దుకాణాల్లోనూ
# సిండికేట్..!

### గీత కార్మికుల హక్కులను హరిస్తే ఉమ్మడి పోరాటం
### :జనసేన నియోజకవర్గ ఇన్చార్జి బలగ ప్రవీణ్ కుమార్



నరసన్నపేట, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్

కల్లుగీత కార్మికులు, ఉపకులాలకు కూటమి ప్రభుత్వం కేటాయించిన మద్యం దుకాణాలలో రాజకీయ ప్రేమేయంతో పొందేందుకు చేస్తున్న ప్రయ త్నాలుపై జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ బలగ ప్రవీణ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం కల్లుగీత కార్మికుల, ఉపకులాల అభివృద్ధికి కేటాయించిన 10% మద్యం దుకాణాలను దక్కించుకునేందుకు వివిధ రాజకీయ పక్షాలు సిండికేట్‌గా ఏర్పడి గీత కార్మికుల హక్కులను హరించేందుకు ప్రయత్నిస్తున్నాయని, అటువంటి వాటికి గీత కార్మికుల ప్రతినిధిగా, గీత కార్మికుల హక్కులను రక్షించేందుకు కలిసికట్టుగా పోరాడుతామని ఒక ప్రకటనలో ఆయన హెచ్చరించారు. నరసన్నపేట నియోజకవర్గంలో మద్యం దుకాణాలు చేజిక్కించుకునేందుకు వివిధ రాజకీయ పక్షాల ప్రతినిధులు సిండికేట్ గా ఏర్పాడేందుకు చేస్తున్న ప్రయోజనాలను కల్లుగీత కార్మికుల తరఫున, శ్రీశైన ప్రతినిధుల తరఫున అడ్డుకుంటామని నియోజకవర్గంలో రాజకీయ నాయకుల ప్రోద్బలంతో మద్యం దుకాణాలు పొందేందుకు ఆ పార్టీకి చెందిన శ్రీసైన, కల్లుగీత కార్మికుల చేత దరఖాస్తులు చేయించి మద్యం దుకాణాలను హస్తగతం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్న ప్రయత్నాలకు శ్రీసైన, గీత కార్మికులు, ఉప కులాలు తో కలసి ఉమ్మడిగా ఎదుర్కొంటామని ఆయన హెచ్చరించారు.

# పార్టీ సంస్థాగత నిర్మాణంపై దృష్టి సారించాలి

### -త్వరలో సిటీ అనుబంధ కమిటీలు
### -పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలు పాటించాలి
### -జనసేన పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ వెల్లడి



విశాఖపట్నం, ఫిబ్రవరి 6, మేజర్‌న్యూస్

జనసేన సంస్థాగత నిర్మాణంపై దృష్టి సారించాలని జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ సీతంపేట పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పిలుపునిచ్చారు. ఈరోజు పశ్చిమ నియోజకవర్గం ముఖ్య నాయకులు, వార్డు అధ్యక్షులతో జరిగిన సమావేశంలో జనసేన పార్టీ అధ్యక్షులు, సౌత్ ఎమ్మెల్యే శ్రీ వంశీ కృష్ణ శ్రీనివాస్ మాట్లాడారు. జనసేన పార్టీ బలోపేతానికి నగర కమిటీలతో పాటు, వార్డు అనుబంధ కమిటీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. జనసేన పార్టీ కేంద్ర పార్టీ కార్యాల యం ఆదేశాల మేరకు త్వరలో కమిటీలు సంబంధించిన అంశాలు వివరి స్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలు, సూచనలు మిగతా 2లో



# ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

లేకుండా చూడాలని, విస్తృతంగా దాడులు నిర్వహించాలని, మద్యంను అక్రమంగా విక్రయించే వారిపై కేసులు నమోదు చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. రాత్రి బీట్లును, పగటి బీట్లును వేయాలని, గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అంశాలను ముందుగా గుర్తించి, ఎటువంటి శాంతిభద్రతల సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. దత్తత గ్రామాల్లో పోలీసు సిబ్బంది వారంలో రెండుసార్లు సందర్శించి, క్షేత్ర స్థాయిలో సమాచారాన్ని సేకరించి, ఉన్నతాధికారులకు ఎప్పటికప్పుడు అందించాలని పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. ఎన్నికల కోడ్ ను అమలు చేసేందుకు క్షేత్ర స్థాయిలో సంబంధిత సిఐలు వారి పరిధిలోని పని చేసే ఎస్ఐలకు మార్గదర్శకం చేయాలన్నారు. ఎన్నికల కోడ్ అమలు తీరును విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, బొబ్బిలి డిఎస్పీ జి.భవ్య రెడ్డి, చీపురుపల్లి డిఎస్పీ ఎస్. రాఘవులు పర్యవేక్షించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.

# గురువు కాదు... కీచకుడు

(మొదటి పేజీ తరువాయి)

ఉపాధ్యాయునికి దేహశుద్ధి చేసిన ఘటన గురువారం బుచ్చయ్య పేట మండలం , వడ్డాదిలో చోటుచేసుకుంది. స్థానిక ప్రైవేట్ స్కూల్లో నేషనల్ టాలెంట్ స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని పట్ల మ్యాథ్స్ టీచర్ గంగా ప్రసాద్ బుధవారం సాయంత్రం ట్యూషన్ టైంలో అసభ్యంగా ప్రవర్తించాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు, గ్రామస్థులు గురువారం స్కూలుకు వచ్చి అందరి సమక్షంలో ఆ ఉపాధ్యాయుడికి దేహశుద్ధి చేసి పోలీసులకి అప్పగించారు. కాగా ఈ ఘటనపై హెూం మంత్రి వంగలపూడి అనిత తీవ్రంగా స్పందించారు. కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు.

# మేరుపుల్లా.. జాతీయ రహదారులు..!

(మొదటి పేజీ తరువాయి)

మొత్తం పొడవు 464 కిలోమీటర్లు కాగా, దీనికి ఎన్‌హెచ్-130 సీడీ నంబరు కేటాయించారు. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 100 కిలోమీటర్లు కాగా,నాలుగు ప్యాకేజీలుగా విభజించారు. ఒడిశాలో 240 కిలోమీటర్లు 11 ప్యాకేజీలు.. ఛత్తీస్‌గఢ్‌లో 124 కిలోమీటర్లు మూడు ప్యాకేజీలుగా నిర్ణయించారు. ఆంధ్రప్రదేశ్‌లో సబ్బవరం నుంచి పార్వతీపురం మన్యం జిల్లా ఆలూరు వరకు నాలుగు ప్యాకేజీలుగా పనులు జరుగుతున్నాయి. ఈ నాలుగు ప్యాకేజీలలో 'ఆలూరు-జక్కువ 1వ ప్యాకేజీ, జక్కువ-కొర్లాం 2వ ప్యాకేజీ, కొర్లాం-కంటకాపల్లి 3వ ప్యాకేజీ, కంటకాపల్లి-సబ్బవరం 4వ ప్యాకేజీ'గా విభజించారు. ఈ ఎక్స్‌ప్రెస్ వేలో సబ్బవరం నుంచి కొత్తవలస మండలం కంటకాపల్లి వరకు సుమారు 20 కిలోమీటర్లు రోడ్డు నిర్మాణ పనులు దాదాపుగా పూర్తయ్యాయని చెబుతున్నారు. ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే 2024 చివరి నాటికి నిర్మాణం పూర్తికావాల్సి ఉండగా.. అయితే కొన్ని నికారణాల వల్ల ఏడాది ఆలస్యంగా 2025 డిసెంబరునాటికి పూర్తి అవుతుందని ఎన్‌హెచ్‌ఏఐ చెబుతోంది. ఈ ఎక్స్‌ప్రెస్ వేలో సబ్బవరానికి ఏడు కిలోమీటర్లు దూరంలో గులివిందాడ- చీపురువలస దగ్గర టోల్ ప్లాజ్ ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఎక్స్‌ప్రెస్ వే అందుబాటులోకి వస్తే విశాఖపట్నం- రాయ్‌పూర్ మధ్య దూరం 130 కిలోమీటర్లు, ప్రయాణ సమయం ఆరు గంటలు తగ్గుతుందని చెబుతున్నారు. మరోవైపు సబ్బవరం నుంచి షీలానగర్ వరకు సాగరమాల (పోర్టు కనెక్టివిటీ రోడ్డు) రోడ్డు నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వగా.. రూ.950 కోట్లు కేటాయించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే భూసేకరణ పూర్తికాగా.. నిర్మాణ పనులు ప్రారంభం కావాల్సి ఉంది. ఈ రోడ్డు పూర్తి చేస్తే విశాఖలో భారీ వాహనాల రద్దీ పూర్తిగా తగ్గనుంది.

# పార్టీ సంస్థాగత నిర్మాణంపై దృష్టి సారించాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి ఒక్కరు పాటించాలని ఈ సందర్భంగా తెలిపారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడానికి ప్రతి ఒక్క కృషి చేయాలని కోరారు. కూటమి కార్యకలాపాలలో పాల్గొనాలని అన్నారు.కార్యక్రమంలో జనసేన పార్టీ వెస్ట్ ఇంచార్జ్ ప్రశాంతి, పార్టీ ముఖ్య నేతలు రామకృష్ణ, శ్యామ్, సురేష్, వార్డ్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# అరకులోయలో మినీ రైల్వే స్టేషన్

(మొదటి పేజీ తరువాయి)

కొనసాగించాలని రైల్వేశాఖ మంత్రిను అభ్యర్థించినట్లు ఆమె తెలిపారు.విశాఖపట్నం కేంద్రంగా ఏర్పడిన దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటులో కేంద్ర ప్రభుత్వం వాల్తేరు డివిజన్ పరిధిలో ఉన్న అరకు రైల్వేను ఒడిస్సా లోని రాయగడ డివిజన్ కు విభజించడం సరికాదని మంత్రికు విన్నవించామన్నారు.వాల్తేరు రైల్వే జోన్ కు కిరండోలు, కొత్తవలస,అరకు రైల్వే లైన్ గుండెకాయ వంటిదని, ఈ లైన్ ద్వారా రైల్వేశాఖకు ఏడాదికి సుమారు పదివేల కోట్ల రూపాయల మేర ఆదాయం వస్తుందని, అటువంటి అరకు రైల్వేను రాయగడకు కలపడం సమంజసం కాదని మంత్రికి తెలిపామన్నారు.ఈ మేరకు కొత్తగా ఏర్పడే విశాఖపట్నం రైల్వే డివిజన్లో అరకును కొనసాగించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించినట్టు పార్లమెంట్ సభ్యురాలు చెప్పారు.తమ వినతి పత్రాన్ని అందుకొని పరిశీలించిన కేంద్ర మంత్రి వాల్తేరు రైల్వే డివిజన్లో అరకును కొనసాగించే విషయమై పునః పరిశీలన జరిపి తదుపరి చర్య తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు ఎంపీ డాక్టర్ గుమ్మా.తనూజారాణి తెలిపారు.రైల్వేశాఖకు సంబంధించిన సమస్యలను నేరుగా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని కేంద్ర మంత్రి చెప్పారన్నారు.

# రూ.4 కోట్ల విలువైన భూమిపై కన్ను

(మొదటి పేజీ తరువాయి)

తెలిసిందే. గత రెండు నెలలుగా మాడుగుల టీడీపీ నాయకుడు వియ్యంకుడు తమ్ముడు దుకాణాలను అక్కడి నుండి తొలగించాలంటూ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేసి ఉన్నారు. సదరు దుకాణదారులు తాము గత 40 ఏళ్లుగా మేము ఆ దుకాణాల ద్వారా అక్కడే బ్రతుకు తెరువు సాగిస్తూ నివశిస్తున్నాం అని పోలీసులను వేడుకున్నారు. గ్రామ ప్రజలు కూడా అది ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న స్థలం వాళ్ళను కాళీ చేయించే హక్కు ఎవరికీ లేదని మద్దతు తెలుపడంతో విషయం అంతటితో సద్దుమణిగింది. విషయం తెలుసుకున్న మాడుగుల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పైలా ప్రసాద రావు ఈ విషయమై స్పందించి వారికి అండగా ఉంటానని తెలిపారు. ఆయన వచ్చి పరామర్శించిన మరుసటి రోజే ఈ ఘటన జరగడం విశేషం. ఆయనకు మంచి పేరు రాకూడదనే ఇలా చేసారు అని కొంత మంది చర్చించుకుంటున్నారు. ఈ దుకాణాలను ఆనుకొని రూ.4 కోట్ల విలువైన స్థలాన్ని కబ్జా చేయడానికి గత 5 ఏళ్లుగా సన్నాహాలు జరుగుతున్నా గత ప్రభుత్వ హయంలో గ్రామ ప్రజలు వారి ఆగడాలను తిప్పికొట్టారు. ప్రభుత్వం మారిన క్రమంలోనే మరోసారి కబ్జా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ముందుగా దుఖానాలను దౌర్జన్యంగా తొలగించారని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు. దుకాణాలను కాళీ చేయించడం కుదరక పోవడంతో రాత్రికి రాత్రే దుకాణాలను తగలపెట్టాలని విజయనగరం నుంచి కొంతమంది కిరాయి రౌడీలను రప్పించినట్లు ప్రజలు అనుకుంటున్నారు. ఆ ముందు రోజు రాత్రి కొంతమంది బొలెరో వాహనంలో వచ్చి ముందు పరిసరాలను పరిశీలించినట్లు తెలుస్తుంది. గుర్తు తెలియని దుండగులు బోలేరు వాహనంలో వచ్చి దుకాణంపై ఉన్న రేకుల ను తొలగించి ధ్వంసం చేస్తుండగా, సమీపంలోని వ్యక్తులు శబ్దాలను గ్రహించి బయటికి వచ్చి చూడడంతో దుండగులు అక్కడికక్కడే వదిలేసి పారిపోయినట్లు తెలుస్తుంది. ఇప్పుడు దుకాణాలను ఇలా చేయలను కున్నారు. రేపు ఇళ్లపై వీళ్ళు అరాచకాలు చేయరని నమ్మకం ఏంటని గ్రామ ప్రజలు భయపడుతున్నారు. ఈ విషయమై పోలీసులకు పిర్యాదు చేసినా ఇప్పటి వరకు ఎటువంటి ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడం అనుమానాలకు దారి తీస్తుంది. దీనిలో ఎమ్మెల్యే స్థాయి వ్యక్తులు, కొంతమంది పోలీసు అధికారుల హస్తం ఉన్నట్లుగా పుకార్లు షికార్లు చేస్తున్నాయి.

# కొత్త డివిజన్‌లో ..

(మొదటి పేజీ తరువాయి)

కిరండోల్ ల్కెను మీదనే వస్తోంది. కిరండోల్ లైను లేని వాల్తేరు డివిజన్ను ఊహించుకోలేము. అయితే ఒరిస్సాలోని రాజకీయ శక్తులన్నీ కలసి ఆంధ్రాలోని కొత్తవలస నుంచి బచేలీ వరకూ రాయగడ డివిజన్కు పట్టుకుపోతున్నా ఆంధ్రా. రాజకీయ నాయకులు చూస్తూ కూర్చున్నారు. గతంలో విశాఖ ఎంపీగా కంభంపాటి హరిబాబు వున్న సమయంలో రాయగడ డివిజన్లో ఆంధ్ర ప్రాంతాన్ని కలపడానికి వీలు లేదని పట్టుబ ట్టారు. దీంతో అప్పట్లో ఈ ప్రతిపాదన ఆగిపోయింది. అయితే ఇప్పుడు ఒరిస్సా లోని కిరం డోల్ తో పాటు, ఆంధ్రా లోని కొత్తవలస, అరకు వరకూ కూడా ఒరిస్సా పట్టుకుపోయింది. అయినా ఇప్పటి ఎంపీ శ్రీభరత్ కళ్ళు మూసుకొని కూర్చున్నారన్న విమర్శలు మిన్నంటాయి. టూరిజం పరంగా ఏపీలో అరకుకు ఎంతో ప్రాధాన్యత వుంది. దేశ, విదేశాల నుంచి పర్యాటకుల నిత్యం వస్తూనే వుంటారు. అలాంటి అరకును రాయగడ డివిజన్లో కలిపేస్తుంటే ఏపీ ప్రభుత్వం నిమ్మ కుండడాన్ని ఉత్తరాంధ్ర ప్రజలు రగిలిపో తున్నారు. ఇప్పటికే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆడమన్నట్టల్లా అడుతున్న కూటమి ప్రభుత్వంతో ఉత్తరాంధ్ర తీవ్రంగా నష్టపోతోంది. ఒక్క పక్క విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేయడంలో కేంద్రానికి కూటమి ప్రభుత్వం పరుగులుపెట్టి మరి సహకరిస్తోంది. ఇప్పుడు కొత్తగా ఏర్పడే విశాఖపట్నం డివిజన్ లో అరకును కూడా వదిలేసుకుంది.. ఉత్తరాంధ్ర ప్రజలకు ఇంత ద్రోహం తలపెట్టిన తరువాత కూడా రైల్వే జోన్ను మేమే తెచ్చాం అంటూ కూటమి ప్రభుత్వం సంబరాలు చేసుకుంటోంది.

# జిసిసి ద్వారా చింతపండు కొనుగోలు ప్రారంభం

## జిసిఎం సాలూరు మేనేజర్ జె రామారావు

మక్కువ , ఫిబ్రవరి 6 , మేజర్ న్యూస్ :-



గిరిజనులు సేకరించిన చింతపండును గిరిజన సహకార సంస్థ మంచి మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేపడుతున్నామని సాలూరు జి సి ఎం మేనేజర్ జే రామారావు తెలిపారు. గురువారంనాడు దుగ్గేరు గిరిజన సంతను పురస్కరించుకొని జిసిసి ద్వారా గిరిజనుల నుండి కొనుగోలు చేపడుతున్న చింతపండును మేనేజర్ జె రామారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజనులు సేకరిస్తున్న పిక్కతో చింతపండును 36 రూపాయలకు జిసిసి కొనుగోలు చేస్తున్నట్టు తెలిపారు. గిరిజనులు దళారులకు తక్కువ ధరకు చింతపండు విక్రయించకుండా నేరుగా నాణ్యమైన చింతపండును జిసిసికి విక్రయించాలని కోరారు. సాలూరు జి సి ఎం సొసైటీ పరిధిలోగల ఐదు మండలాల్లో పరిధిలో పది పి పి సి సెంట్రల్ తో పాటు 36 డిఆర్ డిపోల ద్వారా చింతపండు కొనుగోలు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ మేరకు 2024 - 25 సీజన్ కు గాను పిక్కతో చింతపండు మద్దతు ధర 34 రూపాయల నుండి 36 రూపాయలకు పెంచుతూ గిరిజన సహకార సంస్థ వైస్ చైర్మన్ తో పాటు మేనేజింగ్ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్టు ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో గిరిజన రైతులు నాణ్యమైన చింతపండును సేకరించి జీసిసికి విక్రయించాలని సాలూరు సొసైటీ మేనేజర్ జె రామారావు కోరుతున్నారు.

# ఉపాధి పనులు పరిశీలించిన ఏపీవో సుశీల



తెర్లా, ఫిబ్రవరి 6 (మేజర్ న్యూస్ ) :

మండల పరిధిలోని పలు గ్రామాల్లో ముమ్మరంగా ఉపాధి పనులు చేపట్టారు గురువారం జగన్నాధవలస రాజయ్యపేట తదితర గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను ఏపీవో సుశీల పరిశీలించారు. ఈ సందర్భంగా వేతనదారులతో మాట్లాడుతూ ఉపాధి పనులు నాణ్యతగా చేపట్టాలని సగటు వేతనం 280 వచ్చేలా ఉపాధి పనులు చేయాలని వేతనదారులకు ఆమె సూచించారు. మండలంలో 32 25 నందికి టార్గెట్ ఇవ్వగా 2832 మంది వేతన దారులు కు పనులు కల్పించామన్నారు చెరువు పనులు పీటర్ ఛానల్ వంటి పనులకు శ్రీకారం చుట్టామని ఆయా పనులను సక్రమంగా నిర్వహించే ఇచ్చిన కొలతలు ప్రకారం పనులు చేయాలని వేతనదారులకు ఆమె సూచించారు. ప్రస్తుతం 33 పంచాయతీలలో ఉపాధి పనులు చేపడుతున్నట్టు ఆమె ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె వెంట సాంకేతిక సహాయకులు క్షేత్ర సహాయకులు వేతనదారులు ఉన్నారు.

# చేప పిల్లలను విడిచి పెడుతున్న ఎంపిడిఓ రవికుమార్

బొబ్బిలి, ఫిబ్రవరి 06: మేజర్ న్యూస్:

మత్స్య సంపద యోజన కార్యక్రమం కిందచేప పిల్లలను గురువారం ఎంపిడిఓ పి. రవికుమార్ విడిచి పెట్టారు.ఈ మేరకు బొబ్బిలి నియోజకవర్గంలో,4 మండలాలు కలిపి,రెండు లక్షల 18 వేల చేప పిల్లలను 36 ప్రభుత్వ ట్యాంకులలో విడిచిపెట్టే కార్యక్రమం అలజంగి గ్రామంలో ప్రారంభమైంది.ఈ కార్యక్రమంలో ఫిషరీస్ అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్, మత్స్య కారుల సంఘం అధ్యక్షులు కంచి వెంకటరావు, సచివాలయం ఉద్యోగు లు మత్స్యకారులు, ఫిషరీస్ డిపార్ట్మెంట్ వారు ఈ కార్యక్ర మంలో పాల్గొన్నారు.

# పిల్లలకు బాల్యవివాహాలపై అవగాహన సదస్సు



అనకాపల్లి, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్:

మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో జిల్లా బాలల సంరక్షణలో భాగంగా మహా విశాఖ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో పిల్లలకు బాల్యవివాహాలపై అవగాహన సదస్సులు గురువారం నిర్వహించారు. కౌన్సిలర్ ఎండి గౌషియా భాను మాట్లాడుతూ బాలికలు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై, బాల్యవివాహాలు చేసుకోరాదని, చేసుకుంటే తద్వారా వచ్చే దుష్ఫలితాలు పై అవగాహన కల్పించారు. అలాగే చదువు పట్ల ఉండే ప్రాముఖ్యత పై అవగాహన కలిగించారు. సోషల్ వర్కర్ మంగ, స్కూల్ టీచర్లు పాల్గొన్నారు.

# డైట్‌లో "వైబ్రేంట్ డైట్ -2025" వేడుకలు

అనకాపల్లి, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్

స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజిరింగ్ అండ్ టెక్నో లజీ (ఆటిమోహౌస్) కళాశాల నందు పద్దెనిమిది వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సదర్భంలో వైబ్రంట్ డైట్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రోషణి అపరంజి కొరాటి ఐఏఎస్, జాయింట్ డెవలప్మెంట్ కమిషనర్, వీ సేజ్, కేంద్ర వాణిజ్య%ఉ% పరిశ్రమలు శాఖ, శ్రీ రామ్ పెంటకోట , సీనియర్ వైస్ ప్రెసిడెంట్ , గ్లోబల్ ఐ.టీ అప్లికేషన్స్, టెన్నికో, నార్త్ విల్లీ, మిచిగాన్, యుఎస్ఎ పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఆర్.వైకుంఠ రావు మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికి సంబంధించి కళాశాల జాతీయ స్థాయిలో సాధించిన విజయాలను , అభివృద్ధిలను వార్షిక నివేదిక ద్వారా వివరించారు. తదుపరి కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ వైబ్రేంట్ డైట్ సంబంధించి అనేక సాంస్కృతిక, క్రీడలు నిర్వహించామని దాని ద్వారా విద్యార్థుల నైపుణ్యం ప్రతిబింబించే విధంగా ఉంటుంది అని చెప్పారు. జాతీయ స్థాయిలో సాంకేతిక రంగాల్లో గొప్ప ఆవిష్కరణలకు డైట్ కళాశాలకు 4వ స్టార్ ర్యాంకింగ్ సాధించింది అని చెప్పారు. ప్రస్తుత సాంకేతిక రంగంలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మెషీన్ లెర్నింగ్, ముఖ్య పాత్ర వహిస్తుందని, విద్యార్థులు అందరికీ అందుకు సంబంధించిన శిక్షణ ఇస్తున్నాం అని, దాని ఆధారంగా విద్యార్థులు పరిశోధన విభాగంలో పరిశోధన పత్రికలను, బుక్ చాప్టర్స్ ని ప్రచురిస్తున్నారు అని విద్యార్థులకి అభినందనలు తెలియ చేశారు. గౌరవ అతిథి అయిన శ్రీ రామ్ పెంతకోట మాట్లాడుతూ "విద్యార్థుల తలచుకుంటే ఏదైనా సాధించవచ్చు అని" ప్రస్తుత కాలంలో ప్రాబ్లెమ్ సాల్వింగ్, లాజికల్ థింకింగ్, క్రమశిక్షణ, కష్టపడే తత్వం ఉండాలని తెలియచేశారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్ ప్రాముఖ్యత దానికి సంబందించిన ఉద్యోగ అవకాశాలు దేశ , విదేశాలలో ఉన్నాయని, విద్యార్థులు అందరూ ఆ అవకాశాలను అందిపుంచుకోవాలని తెలియచేశారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథి అయిన రోషిని అపరంజి కోరటి మాట్లాడుతూ విధ్యాభ్యాసం, ఉద్యోగ అవకాశాలను ఉపయోగించుకోవలని తెలియచేశారు. ఆమె కూడా ఒక సాధారణ మధ్య తరగతి నుంచి ఎంతో కష్టాలను ఎదుర్కొని ఐఎయస్ సాధించారని చెప్పారు. తన లాగే విధ్యార్థినిలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని " ఎయిమ్ బిగ్ వర్క్ హార్డ్ "అనే సంకల్పం ప్రతి ఒక్క విద్యార్థికి ఉండాలని సూచించారు. తదుపరి కళాశాల కల్పిస్తున్న ఉద్యోగ అవకాశాలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకుంటున్నారని మేనేజ్మెంట్ వారికి ముఖ్య అతిధి అభినందనలు తెలియ చేశారు. చివరిగా ఉద్యోగాలు వచ్చిన విద్యార్థులకి, అకడమిక్ ట్యాపర్స్, వారి తల్లిదండ్రులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



# ప్రతి రైతుకు భూ ఆధార్ లేదా ఫార్మర్ రిజిస్ట్రీ

## వ్యవసాయ శాఖ ఏడీ శ్యాం సుందర్

బొబ్బిలిరూరల్ ,ఫిబ్రవరి06, మేజర్ న్యూస్:



ప్రస్తుతం రైతులకు భూ ఆధార్ లేదా ఫార్మర్ రిజిస్ట్రీ అనే కార్యక్రమం వ్యవసాయ శాఖ ద్వారా చేపట్టి పడుతుందని వ్యవసాయ శాఖ ఏడీ మజ్జి శ్యాం సుందర్ తెలిపారు.ఈ కార్యక్రమము కు ముఖ్య ఉద్దేశం వ్యవసాయదారులు ఐన ప్రతి రైతుకు ఒక ఐడి(గుర్తింపు నంబర్) ఇవ్వబడుతుంది. ఇది ఏ విధంగా అంటే మనకు ఆధార్ ఎటువంటిదో భూమికి కూడా ఒక ఆధార్ ఐడి లాగా భూఆధార్ అని ఇవ్వడానికి కోసంకేంద్ర ప్రభుత్వ ప్రయత్నం ,ప్రభుత్వ పథకాలు అయినటువంటి సీఎం కిసాన్ రైతు భరోసా రాయితీ పైవిత్తనాలు వంటి ప్రభుత్వ పథకాలు ప్రతీది కూడా రైతులకు గుర్తింపుగా ఉంటుంది. ఈ భూఆధార్ నంబర్ ఇవ్వ దం జరుగుతుంది. ఈ విధంగా రిజిస్ట్రేష న్ చేసుకున్న వాళ్లకు మాత్రమే భవిష్యత్తు లో పిఎం కిసాన్ లాంటి పథకాలు వర్తింప చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఆలోచన కాబట్టి ప్రతి రైతు కూడా తమ రైతు సేవా కేంద్రాలకు విచ్చేసి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవలసినదిగా కోరుచున్నాము. దీనికి కావలసినటు వంటి ప్రధాన మైనటువంటి పత్రాలు వన్ బి ,ఆధార్ కార్డ్, ఆధార్ కార్డు లింక్ అయిన మొబైల్ నెంబర్, రేషన్ కార్డ్ ఈ నాలుగు కూడా విధిగా రైతు సేవా కేంద్రం తీసుకువెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకోవలసినదిగా రైతులను కోరడం జరుగుతుంది.

# ఘనంగా పాఠశాల ఆత్మీయ సమ్మేళనం





పూసపాటిరేగ, ఫిబ్రవరి 7,మేజర్ న్యూస్:

విలువలతో కూడిన విద్యను అందిస్తూనే విద్యార్థులకు భవిష్యత్తు ప్రణాళిక నిర్దేశించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సర్పంచ్ బేసెట్టి గణేష్ అన్నారు. మండలంలోని కందివలస ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు వారి తల్లిదండ్రుల ఆత్మీయ సమ్మేళనం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన రావు ఆధ్వర్యంలో గురువారం జరిగింది.ఈ ఆత్మీయ సమావేశానికి సర్పంచ్ దేశెట్టి గణేష్ తో పాటు ఎంపీటీసీ సభ్యులు సత్తిబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ గణేష్ మాట్లాడుతూ విద్యార్థి లకు విలువలతో కూడిన విద్యను అందించినప్పుడే వారు భవిష్యత్ తరాలకు మార్గదర్శకులుగా నిలుస్తారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.పాఠశాలలో అన్ని మౌలిక సదుపాయాలు ఉన్నాయని, విద్యార్థులు మౌలిక సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూనే విద్యలో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రాథమిక స్థాయిలోనే కృషి పట్టుదలతో విద్యార్థులు చదివినప్పుడే భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదుగుతారు అన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అంతకుముందు పాఠశాలలో విద్యార్థుల తల్లులతో రంగవల్లుల పోటీలను నిర్వహించడంతోపాటు, బాల ప్రదర్శన పోటీలతోపాటు చిన్నారుల ఆలరించిన కోలాట ప్రదర్శన ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బందితో పాటు గ్రామ పెద్దలు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# మొక్కలతో పర్యావరణ పరిరక్షణ

ఆమదాలవలస, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్



మొక్కల పెంపకంతో పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చునని మున్సిపల్ కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్ అన్నారు. ఆమదాలవలస పట్టణంలో ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్ ఆవరణలో గురువారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణంలో కాలుష్యం వలన మానవాళికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని, వాటిని నివారించేందుకు ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలను నాటుకోవాలని సూచించారు. ఆమదాలవలస పట్టణాన్ని సుందర పట్టణంగా తయారు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో క్యాంటీన్ సిబ్బంది పాల్గొన్నారు.

# 9న ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ గ్రాండ్ ఫినాలే

విశాఖపట్నం,06 ఫిబ్రవరి మేజర్ న్యూస్ :-




మనసుని హత్తుకునే పాటలు, అద్భుతమైన ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరిస్తున్న పాపులర్ షో సరిగమప సీజన్ 16- ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ గ్రాండ్ ఫినాలేకు చేరుకుందని మట్టిలోని మాణిక్యాలను వెలికితీస్తూ అత్యంత ప్రేక్షకాదరణతో కొనసాగుతున్న సరిగమప 16 సీజన్ చివరి అంకానికి చేరుకుందని జీ తెలుగు ప్రతినిధి తెలిపారు.నాగచైతన్య, సాయిపల్లవి ముఖ్య అతిథులుగా ఉత్కంఠగా సాగిన సరిగమప సీజన్ -16 ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ గ్రాండ్ ఫినాలే, ఫిబ్రవరి 9 ఆదివారం సాయంత్రం 6 గంటలకు జీ తెలుగులో ప్రసారమవుతుందన్నారు ఈ సీజన్కి యాంకర్ శ్రీముఖి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తుండగా, సంగీత దర్శకుడు కోటి, గాయని ఎస్పీ శైలజ, పాటల రచయిత కాసర్ల శ్యామ్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరిస్తున్నారని ఈ సీజన్లో ఎంపికైన గాయనీగాయకులు విలేజ్ వోకల్స్, సిటీ క్లాసిక్స్, మెట్రో మెలోడీస్ మూడు జట్లుగా పోటీపడ్డారని . ఈ జట్లకు ప్రముఖ గాయకులు రేవంత్, రమ్య బెహర, అనుదీప్ దేవ్ మెంటర్లుగా వ్యవహరించారన్నారు. ఉత్కంఠగా సాగనున్న ఈ గ్రాండ్ ఫినాలేకు తండేల్ చిత్ర బృందం నుంచి హీరో నాగచైతన్య, హీరోయిన్ సాయి పల్లవి, నిర్మాత అల్లు అరవింద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారని . అంతేకాదు సీనియర్ నటి రాధ, హీరో విశ్వక్ సేన్ ఈ ఫినాలే ఎపిసోడ్కి హాజరై ఫైనలిస్టో ఉత్సాహం నింపారని, గాయని మంగ్లీ ప్రత్యేక ప్రదర్శన ఇవ్వగా, సీరియల్ నటులు నిసర్గ గౌడ, ప్రీతి శర్మ, అభినవ్, సంగీత, పృథ్వీ, సాయికిరణ్ హాజరై ఫైనలిస్టులకు తమ మద్దతు తెలిపారన్నారు. రసవత్తరంగా సాగే ఈ గ్రాండ్ ఫినాలేలో ఫైనలిస్టులు పలు మ్యూజికల్ రౌండ్లలో పోటీపడి ప్రేక్షకులను అలరిస్తారని . ఈ గ్రాండ్ ఫినాలేలో గెలిచిన కంటెస్టెంట్ సరిగమప 16-ది నెక్ట్సింగింగ్ యూత్ ఐకాన్ టైటిల్తోపాటు పదిలక్షల నగదుని కూడా గెలుచుకోనున్నారన్నారు.

# సచివాలయ ఉద్యోగుల ఉదారత

పాలకొండ, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్:



నగర పంచాయతీలో అవుట్సోర్సింగ్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తూ ఇటీవల గుండెపోటు తో రాజాం వెంకటరమణ(టోపీ రమణ)మృతి చెందడంతో పాలకొండ నగర పంచాయతీ సచివాలయ ఉద్యోగులు వారి ఔదార్యాన్ని చాటుకున్నారు గురువారం రమణమూర్తి భార్యకు సచివాలయ ఉద్యోగుల తరపున పదివేల రూపాయలను నగదు ను రమణమూర్తి ఇంటికి వెళ్లి అందించారు ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగుల ప్రతినిధి ,వాసుదేవరావు శివకృష్ణ మాట్లాడుతూ రమణమూర్తి అకాల మరణం కలించి వేసింది అని ఉడత భక్తి సహాయం అందించడం జరిగిందని వెల్లడించారు వీరితోపాటు గోవింద నాయుడు,షారుక్ ఖాన్,రవి తేజ,తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ వైజాగ్ కపుల్స్ వారు వివేకానంద సంస్థకు , రిఫ్రిజిరేటర్, వాషింగ్ మిషన్, వితరణ..






**వైజాగ్ ఫిబ్రవరి6 , మేజర్ న్యూస్ :**

రోటరీ క్లబ్ వైజాగ్ కపుల్స్ వారు, వన్ టౌన్ నందు ఉన్న వివేకానంద అనాధ ఆశ్రమం నకు రిఫ్రిజిరేటర్, ఆటోమేటిక్ వాషింగ్ మిషన్, ఒక %ు.ఎ%ని అందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ వైజాగ్ కపుల్స్ ప్రెసిడెంట్ ధర్మేంద్ర గారు, సెక్రటరీ శ్రావణి గారు, కంచర్ల. రాంప్రసాద్ గారు, అన్నపూర్ణమ్మ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వివేకానంద సంస్థ వారు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు, నిత్య అన్నదాన కార్యక్రమాలు, వృద్ధాశ్రమ నిర్వహణ చాలా ఆదర్శవంతమైన వని, రాంప్రసాద్ పర్యవేక్షణలో మా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలియజేశారు.

## కూటమి ప్రభుత్వం కృషి ఫలితమే రైల్వే జోన్, విశాఖ డివిజన్



**విజయనగరం టౌన్ , ఫిబ్రవరి6 , మేజర్ న్యూస్ :**

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కృషి తోనే విశాఖపట్నం కేంద్రంగా నాలుగు డివిజన్లతో కూడిన దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుతో పాటుగా వాల్తేరు స్థానంలో విశాఖపట్నం రైల్వే డివిజన్ ఏర్పాటు కి కేంద్రం ఆమోదం తెలిపిందని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ విశాఖపట్నం ఎంపీ శ్రీ భరత్ విశాఖపట్నం డివిజన్ తో పాటుగా రైల్వే కి సంబంధించిన సరి కొత్త డీపీఆర్, ఇతర అంశాలపై నిరంతరం పర్యవేక్షణ చేసారని, అందుకే కేంద్ర ప్రభుత్వం త్వరగా నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని విశాఖపట్నం డివిజన్ పరిధిలో పలాస, విశాఖపట్నం, దువ్వాడ, కూనేరు,విజయనగరం, నౌపడ,పర్లాకిముండీ, బొబ్బిలి, సాలూరు, సింహాచలం నార్త్,దువ్వాడ బైపాస్,వడ్లపూడి దువ్వాడ, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్, జగ్గయ్యపాలెం సెక్షన్లు తో కలిపి మొత్తం 410 కిలోమీటర్ల తో కలిపి విశాఖపట్నం కొత్త డివిజన్ ఏర్పాటు చెయ్యడం అభినందనీయమని,విజయవాడ,విశాఖపట్నం, గుంటూరు, గుంతకల్లు డివిజన్లను కలుపుతూ నాలుగు డివిజన్ల తో దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రధాన కేంద్రం గా విశాఖపట్నం ని నిర్ణయిస్తూ కేంద్ర కార్యాలయంకి ప్రధాని నరేంద్ర మోడీ జనవరి 8 న శంకుస్థాపన చెయ్యడం తో రైల్వే బోర్డు ఇక్కడ నుండే పనిచేస్తుందని గతంలో మన యువత కలకత్తా, భువనేశ్వర్, సికింద్రాబాద్,ఉపాధి కోసం తిరిగేవారని ఇప్పుడు ఉత్తరాంధ్ర లో యువతకి ఉపాధి అవకాశాలు పెరుగుతాయని కేంద్ర ప్రభుత్వం వెంటనే కార్యకలాపాలు మొదలు కావడానికి వెంటనే జనరల్ మేనేజర్(రైల్వే జి.ఎమ్)ని నియమించి పనులు ప్రారంభించాలని భీశెట్టి కోరారు,ఆదాయం తెచ్చే కేకే లైన్ లేకపోవడం బాధగా ఉన్నప్పటికీ విశాఖపట్నం డివిజన్, రైల్వే జోన్ రెండూ మన ఉత్తరాంధ్ర లో ఉండటం సంతోషంగా ఉందన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా ప్రతినిధి అల్లంశెట్టి నాగభూషణం, పౌర వేదిక కార్యదర్శి తుమ్మగంటి రాంమోహన్ రావు పాల్గొన్నారు.

## నిర్ణిత కాల వ్యవధిలోగా మ్యూటేషన్లు పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్







**పార్వతీపురం, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్ :**

రీసర్వే, రెవిన్యూ సదస్సులు, మీ సేవా పోర్టల్ ద్వారా వచ్చే మ్యూటేషన్లను నిర్ణిత కాల వ్యవధిలోగా 30 రోజులు లలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తహశీల్దార్లకు తేల్చిచెప్పారు. 30 రోజులు దాటి ఒక్క రోజు ఆలస్యమైన సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెవిన్యూ సమస్యలపై సబ్ కలెక్టర్లు, తహశీల్దార్లు, రెవిన్యూ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వీలైనంత త్వరగా రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలని అన్నారు. దీనిపై సంబంధిత సబ్ కలెక్టర్లు ప్రత్యేక చొరవ చూపాలని పేర్కొన్నారు. రీసర్వే, రెవిన్యూ గ్రామ సభల్లో అనేక ఫిర్యాదులు వచ్చాయని, వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. పట్టాదారు పాసు పుస్తకం వచ్చేందుకు కొంత సమయం పట్టే అవకాశం ఉన్నందున, ఈలోగా 1బి ని భూయజమానులకు అందించాలని సూచించారు. తద్వారా ప్రభుత్వం రైతులకు అందించే ఆర్థిక సాయంతో పాటు రుణాలు తీసుకునేందుకు, ఇతరత్రా వాటికి ఉపయోగకరంగా ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. 1బి మంజూరు చేసే సమయంలో పట్టాదారు పాసు పుస్తకం మంజూరుచేసే సమయంపై రైతులకు ముందుగా తెలియజేయాలని వివరించారు. రీసర్వేలో అధికంగా భూసమస్యలు వచ్చినందున అడంగల్, మ్యూటేషన్, 1బి తదితర వాటిపై గ్రామ రెవిన్యూ అధికారులకు, సర్వేయర్లకు శిక్షణ ఇచ్చి సరైన పరిష్కార మార్గాలను వివరించాలని సబ్ కలెక్టర్లను కలెక్టర్ ఆదేశించారు. తుది ఆర్ఓఆర్ భూమికి సంబంధించిన వివిధ హక్కులను వివరించే కీలకమైన పత్రమని, అందులో భూ యాజమాన్యం, అద్దె, భూమి వినియోగం, ఇతర సంబంధిత సమాచారం ఈ పత్రంలో ఉన్నందున క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి జారీచేయాలని అన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోబిక, పార్వతీపురం, పాలకొండ సబ్ కలెక్టర్లు అశుతోష్ శ్రీవాస్తవ, సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమ లత, భూ సర్వే, ల్యాండ్ రికార్డుల అధికారి, మండల తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 10 న జాతీయ నులిపురుగుల దినోత్సవం

### -మధ్యాహ్న భోజనానంతరం అరగంట తర్వాత అల్బెండజోల్ మాత్రలు వేయాలి -జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్



**విజయనగరం బ్యూరో, ఫిబ్రవరి 06 , మేజర్ న్యూస్ :**

జిల్లాలో గుర్ల మండలం లో తప్ప జిల్లా అంతటా ఈ నెల 10 న డీ వార్మింగ్ డే సందర్భంగా అల్బెండజోల్ మాత్రలను సరఫరా చేయడం జరుగుతుందని , మధ్యాహ్న భోజన అనంతరం అరగంట తర్వాత ఈ మాత్రలు 19 ఏళ్ళ లోపల ఉన్న వారంతా ఈ మాత్రలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. గుర్ల మండలం లో బోదకాలుకు సంబంధించిన మాత్రలు వేస్తున్నందున నులిపురుగుల నివారణా మాత్రలు ప్రస్తుతం వేయడం లేదని తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా జిల్లా అధికారులతో కన్వర్జన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సుమారు 3 లక్షల 60 వేల మందికి ఈ నెల 10 న అన్ని పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో , కళాశాలల్లో, ఐ.టి.ఐ, పాలిటెక్నిక్ కళాశాలల్లో విద్యార్థులందరికీ , బడి బయట ఉన్న 19 ఏళ్ళ లోపు వారికీ తప్పక మాత్రలు వేయాలని సంబంధిత అధికారులు చొరవ చూపాలని తెలిపారు. పంచాయతి కార్యదర్శుల ద్వారా గ్రామాల్లో అవగాహన కలిగించాలని, వైద్య శాఖ ద్వారా వైద్య సిబ్బందికి, ఐ.సి.డి.ఎస్ ద్వారా అంగన్వాడీ కార్యకర్తలకు, ఆయాలకు మాత్రలు ఏ విధంగా వేయాలో అవగాహన కలిగించాలన్నారు. ఎం.పి.డి.ఓ లు , మండల ప్రత్యేకాధికారులు కూడా ఈ కార్యక్రమం లో పాల్గొని పర్యవేక్షించాలని సూచించారు. సోమవారం మధ్యాహ్నం 1 గంట లోపలే మధ్యాహ్న భోజనం పూర్తి చేసి, 1.30 నుండి 2.30 గంటల మధ్య మాత్రలు మింగించాలని, మధ్యాహ్నం 4 గంటల వరకు పరిశీలన లో ఉంచాలని , ఎటువంటి రియాక్షన్ వచ్చినా సమీప పి.హెచ్.సి లకు తీసుకు వెళ్ళాలని, అందుకోసం 108, 104 వాహనాలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. మాత్రలు తీసుకొని వారికీ 17 వ తేదీన మాప్ అప్ డే గా భావించి ఆ రోజున మాత్రలు వేయాలని తెలిపారు.జిల్లాలో డయేరియా లేదు, ఆందోళన చెందవద్దు : జిల్లాలో ఎక్కడా ప్రస్తుతం డయేరియా లేదని , ప్రజలు భయాందోళనలు చెందనవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేసారు. డయేరియా పై వార్తా పత్రికల్లో వచ్చేవి అవాస్తవాలని, ప్రజలు వాటిని నమ్మవద్దని తెలిపారు. ఎక్కడిన విరేచనాలు, వంతులు సంభవించినా అవి సాధారణంగా వచ్చినవేనని, డయేరియా వలన కాదని తెలిపారు. ఈ సమావేశం లో డి ఎం హెచ్ ఓ డా. జీవన రాణి, జిల్లా పరిషత్ సి.ఈ.ఓ సత్యనారాయణ, డి.పి.ఓ వెంకటేశ్వర రావు, సి.పి.ఓ బాలాజీ, డి.ఈ.ఓ మాణిక్యం నాయుడు, సమగ్ర శిక్షా పి.ఓ డా. ఏ. రామా రావు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 8న ఎరుకమాంబ ఆలయంలో భీష్మ ఏకాదశి వేడుకలు

**విశాఖపట్నం, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్:**



దొండపర్తిలోని శ్రీ ఎరుకుమాంబ అమ్మవారి దేవస్థానంలో ఈనెల 8, 9 తేదీల్లో భీష్మ ఏకాదశి పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జి.వి.రమాబాయి తెలియజేశారు భీష్మ ఏకాదశి సందర్భంగా హరిహర నామ సంకీర్తన ఏకాహ మహోత్సవాన్ని ఎనిమిదో తేదీ ఉదయం 6 నుండి 9వ తేదీ ఉదయం 6 గంటలకు జరుగుతుందని తెలిపారు.ఆలయ ఆవరణలో సంకీర్తనలు భక్తి గీతాలాపనలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.భక్తులు అమ్మవారి దర్శించుకుని కరుణాకటాక్షాలకు ప్రీతిపాత్రులు కావాలని కోరారు.ఈ నెల 26వ తేదీన మహాశివరాత్రి వేడుకలు వైభవోపేతంగా నిర్వహిస్తామని భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.శ్రీ అమ్మవారికి ప్రతి బుధవారం ఉదయం 10 నుండి 12 గంటల వరకు మధ్యాహ్నం మూడు నుండి ఆరు వరకు పసుపు నీళ్లతో అభిషేకాలు జరుగుతాయని ఈ కార్యక్రమంలో పాల్గొనే భక్తుల కోరిన కోర్కెలు తీరుతాయని చెప్పారు.ప్రతినెల మూడవ గురువారం ఆలయంలో పేదలకు అన్నసంతర్పణ కార్యక్రమం జరుగుతుందని ఈఓ జి.వి.రమాబాయి పేర్కొన్నారు.గురువారం భీష్మఏకాదశి వేడుకల వాలపోస్టర్ ఆవిష్కరించారు. ఆలయ ఈఓ రమాభాయి, అర్చకులు జి. శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్ పితాని సత్యనారాయణ రాజులు కరపత్రం ఆవిష్కరించారు.

## గురుకుల విద్యాలయంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**బాడంగి, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్:**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయాలు ఏపీ సాంఘిక సంక్షేమ



గురుకుల విద్యాలయాల సంస్థ ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు ప్రభుత్వం అనుమతితో 2025 – 26వ విద్యా సంవత్సరమునకు 5వ తరగతిలో మరియు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి ఆన్లైన్లో దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని బాడంగి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ కెఎంపి నారాయణరావు అన్నారు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 7వ తేదీ నుండి వచ్చేనెల 6వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవచ్చునని ఆయన అన్నారు బాడంగి గురుకులంలో 5వ తరగతిలో ప్రవేశానికి సుమారుగా 80 మందికి సీట్లు కలవని ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రభుత్వ ఆదేశాలు వచ్చాక సీట్లు సంఖ్య ఉంటుందని పూర్తి వివరాల కోసాం %ఫ్ట్రజూం://ఖజూఎతీఖుస్త్రఎవ్.ఖజూఎటంం.ఱఅ% సైట్ ను సందర్శించవచ్చునని ఆయన తెలిపారు ఈ అవకాశమును పేద ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని దీనిలో మంచి ఆహారము క్రమశిక్షణ గల నాణ్యమైన విద్య వ్యాయామము క్రీడలు పుస్తకాలు యూనిఫామ్ తదితర అన్ని ఉచితంగానే ప్రభుత్వము అందిస్తుందని ఆయన అన్నారు

## రైతులు రబీ పంటలకు విధిగా ఈకేవైసీ చేసుకోవాలి

**నెల్లిమర్ల, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్:**



రైతులంతా తమ రబీ పంటలకు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి విటి రామారావు సూచించారు. మండలంలోని సీతారామునిపేట, సతివాడ గ్రామాల్లో సాగుచేస్తున్న వరి పంట సాగు, జియో ఫెన్సింగ్ విధానాన్ని గురువారం ఆయన పరిశీలించారు. మొక్కజొన్న, చోడి, వరి పంటల సస్యరక్షణ చర్యలను రైతులకు వివరించారు. ఇ పంట నమోదుపై ఆరాతీశారు. ఆయన వెంట ఏఓ పూర్ణిమ, పట్టు పరిశ్రమ సహాయకులు ఆర్ లలిత,ఏఈఓలు నాగరాజు, శ్యామ్ కుమార్, ఉన్నారు.

## బాబు షురిటీ.. మోసానికి గ్యారెంటీ....

### - 9 నెలల కూటమి పాలనలో విస్తుపోతున్న ప్రజలు...- పొరపాటును సరిదిద్దుకుంటూ జగన్ వైపే మొగ్గు- జమిలి ఎలక్షన్లో వైసిపి సత్తా చూపిస్తాం..- 37వ వార్డు నుండి వైఎస్ఆర్సిపి లోకి చేరికలు...



**ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్:**

దక్షిణ నియోజకవర్గం 37వ వార్డు నుండి మహిళలు వైయస్సార్సీపీలోకి చేరారు. జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు సనపల రవీంద్ర భరత్, సౌత్ మహిళా అధ్యక్షురాలు వాసుపల్లి బంగారమ్మ సమక్షంలో చేరిన తుపాకుల శకుంతలా దేవితో పాటు మరి కొంతమంది మహిళలకు వైసిపి కండువా కప్పి మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ పార్టీలోకి ఆహ్వానించారు. ఆశీల మెట్ట కార్యాలయంలో గురువారం జరిగిన చేరికల్లో వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ కూటమి అధికారంలో ఉన్నప్పటికీ వైసిపి వైపే మొగ్గు చూపుతూ వైసీపీలోకి మహిళలు మళ్ళీఅడుగుపెట్టడం శుభ సూచకమన్నారు. జమిలి ఎలక్షన్లో మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి ప్రమాణ స్వీకారం చేయనున్నారని వాసుపల్లి జోష్యం చెప్పారు. చంద్రబాబు అందలం ఎక్కడం కోసం అబద్దాల హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం తొమ్మిది నెలల పాలనలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. జగన్ హయంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమానికి తూట్లు పొడిచారని మండిపడ్డారు. జగన్ హయంలో రెండు హార్బర్లు ప్రారంభించారని, అలాగే కొత్త మెడికల్ కళాశాలలు తీసుకోవచ్చి భవిష్యత్తు తరాలకు నాంది పోసారన్నారు. కానీ చంద్రబాబు మెడికల్ కాలేజీలకు సీట్లు వద్దంటూ కేంద్రానికి లేఖలు రాయడం సిగ్గుచేటు అన్నారు. కపట ప్రేమ అబద్ధాలతో ఇంకా ప్రజలను నయవంచన చేయడానికి సూపర్ సిక్స్ డ్రామా కొనసాగిస్తున్నాడన్నారు. ప్రభుత్వ ఆదాయం తగ్గుతుంటే చంద్రబాబు ఆస్తులు మాత్రం పెరుగుతున్నాయని ఆరోపించారు. మోసాల్లో పీహెచ్డీ చేసిన చంద్రబాబు రెడ్ బుక్ రాజ్యాంగంతో ఎదురు తిరిగే వారికి బెదిరింపులు చేస్తూన్నారని విమర్శించారు. పనికిమాలిన హామీలతో ప్రతి ఇంటికి బాండ్లు పంచపెట్టి తాను వస్తే ఇంటింటికి సంక్షేమం రెట్టింపు అంటూ, ఉద్యోగాలు యువతకి కల్పిస్తామని హామీలు ఇచ్చి మోసం చేసిన ఘనత చంద్రబాబుదన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే సచివాలయాల వాలంటీర్లు ఉద్యోగాలు తొలగించి రాక్షస ఆనందం పొందాడన్నారు. రూపాయి అవినీతి లేకుండా మహిళలు ఖాతాల్లోకి సంక్షేమ అందించిన జగన్మోహన్ రెడ్డి పాలన ప్రజలు గుర్తు చేసుకుంటూ తమ పొరపాటున సరిదిద్దుకుంటామంటూ ఇప్పుడు పశ్చాత్తాపం పడుతున్నారన్నారు.

## నేడు ఈ గ్రామాలకు పవర్ కట్

**నెల్లిమర్ల, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్:**

నెల్లిమర్ల మండలంలోని కొండవెలగాడ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆ విభాగం విజయనగరం డివిజన్ ఈఈ త్రినాథరావు తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలో నిర్వహణ పనులు చేపడుతున్న కారణంగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కొండవెలగాడ, చంద్రంపేట, టెక్కలి, బూరాడపేట, ఎల్ ఎన్ పురం, పారసాం తదితర గ్రామాలకు సరఫరా నిలిపివేస్తామన్నారు.

## పూత దశ నుంచే జాగ్రత్తలు తీసుకుంటే మామిడిలో మంచి దిగుబడులు వస్తాయి

**బాడంగి, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్:**



ప్రతికూల వాతావరణంతో పాటు చీడపీడల దాడులతో మూడేండ్లుగా మామిడి రైతులు నష్టాలు చవి చూస్తున్నారు. కాబట్టి ఈ ఏడాదైనా మంచి దిగుబడులను సాధించాలంటే పూత దశ నుంచే సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాల్సి ఉంటుంది జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఏవీఎస్ వి జమదగ్ని అన్నారు. గురువారం మండలం లోని ఆకులకట్ట గ్రామం లో బొబ్బిలి హెచ్ ఓ మోహన్ కృష్ణ ఆధ్వర్యంలో మామిడి రైతులు తో సమావేశం నిర్వహించిరు ఈ కార్యక్రమం కి ముఖ్య అధితిగా ప్రముఖ ఉద్యాన శాస్త్రవేత్త శ్రీను వాసు రాజు హాజరు అయ్యారు ఈ సందర్భంగా వారంతా మామిడి రైతులతో మాట్లాడుతూ ప్రస్తుతం మామిడి తోటల్లో పూత ప్రారంభమైంది. ఈ సమయంలో ఎలాంటి చీడపీడలు, తెగుళ్లు ఆశిస్తాయో వాటిని ఏవిధంగా నిర్మూలించాలో అవగాహన పరిచారుమామిడి పండ్లలో రారాజు, మామిడి పూత నవంబర్, నుండి జనవరి మధ్య మొదలై ఫిబ్రవరి నెల వరకు వస్తుంది. దాదాపు 8 నెలల పాటు చేసే యాజమాన్య పద్ధతులు ఒక ఎత్తయితే పూత నుంచి కోత వరకు అనగా దాదాపు 4 నెలల పాటు చేపట్టే సమగ్ర యాజమాన్యం మరో ఎత్తు. మామిడిలో పూతంతా ఒకేసారి రాకుండ దశలుగా ఉంటుంది.దీంతో సుమారుగా ఒక నెల మొత్తం పూత కాలం ఉంటుంది. పూత ఒకేసారి రాకపోవడం వలన మామిడిలో సస్యరక్షణ చర్యలు చేయడం, కాత సమయంలో వివిధ దశలలో పండ్లు ఉండడం వలన రైతులకు ఇబ్బందులు ఎదురవుతాయికాబట్టి పూత, కాత మొదలైన తర్వాత సస్యరక్షణ చేయడం సరైన పద్ధతి కాదు, ఒక వేళా చేసిన దిగుబడులు తగ్గే అవకాశం ఉంటుంది. పూతకు కొన్ని రోజుల ముందు నుండి తోటను గమనిస్తూ సమగ్ర యాజమాన్య పద్ధతులు చేపడితే అధిక దిగుబడులను తీయవచ్చని వారు తెలియజేసారు.మామిడి పంటలో పూతదశే కీలకం. పూతను రక్షించుకుంటేనే ఆశించిన దిగుబడి వస్తుంది. అయితే పూత నుండి కాయ దశలో చీడపీడలు అధ?

## నులుపురుగులు టాబ్లెట్లపై అపోహాలు వద్దు ఎంపీడీవో ఎస్ రామకృష్ణ

**బాడంగి, ఫిబ్రవరి6, మేజర్ న్యూస్:**



మండలంలో ఈ నెల 10వ తేదీన నిర్వహించేటటువంటి జాతీయ నులుపురుగుల నివారణ దినోత్సవం ను విజయవంతం చేయాలని మూడు పురుగులు టాబ్లెట్ల పై ఎవరు అపోహ పడవద్దని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఆయన ఆధ్వర్యంలో దీనిపై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి దాదాపుగా 5951 టాబ్లెట్లు దీంతోపాటుగా బఫర్ అనగా కొన్ని ఎక్సెస్ టాబ్లెట్లు కూడా పంపించడం జరుగుతుంది వాటిని సుమారుగా 5410 మంది విద్యార్థులకి మన మండలంలో నులు పురుగుల నివారణకు సంబంధించినటువంటి ఆల్బెండజోల్ మాత్రం వేయవలసింది 19 సంవత్సరాల లోపు ఉన్నటువంటి ప్రతి విద్యార్థి వీటిని మధ్యాహ్న భోజనం అయిన తర్వాత అరగంట గ్యాప్ ఇచ్చి వేసుకోవాలి అని ఆయన అన్నారు ఎవరు ఎలాంటి అపోహ చెందాల్సినటువంటి అవసరం లేదని సూచించారు గ్రామపంచాయతీలో కార్యదర్శుల ద్వారా ఏఎన్ఎం లు ద్వారా అందరికీ అవగాహన పరుస్తూ ఈ నెల 10వ తేదీన నిర్వహించేటటువంటి డి వార్మింగ్ డే ను విజయవంతం చేయాలని అలాగే ప్రతి పిల్ల వాళ్లకి ఈ టాబ్లెట్ అందే విధంగా చూడాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఎంఈఓ లు, అంగన్వాడి అధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్, గ్రామపంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మహిళా పోలీసులు బెల్ట్ షాపులపై దృష్టిసారించాలి



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్:** మహిళ పోలీసులు గ్రామాలలో బెల్టుషాపులపై దృష్టిసారించాలని ఎస్ఐ డి గణేష్ సూచించారు. నెల్లిమర్ల పోలీసుస్టేషన్ లో మహిళ పోలీసులకు గురువారం సమావేశం నిర్వహించారు. గ్రామాలలో బెల్టుషాపులపై ప్రత్యేక నిఘా ఉంచాలని చెప్పారు. అలాగే ప్రధాన కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలని తెలిపారు. పోక్సో యాక్ట్ కోసం యువతకు అవగాహన కల్పించాలని సూచించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు కోసం వివరించాలని సూచించారు.

# దళితుల భూముల ఆక్రమణ పై సమగ్ర విచారణ జరిపించాలి



**పార్వతీపురం, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్ :** దళితుల భూములు పై సమగ్ర విచారణ జరపాలని టిడిపి నాయకులు గొట్టాపు వెంకటనాయుడు, బార్నాల సీతారాం, బోను చంద్రమౌళి, పట్టణ ప్రెసిడెంట్ రవి కుమార్, వంగపండు త్రినాథరావు, వంగపండు శ్రీనివాసరావు, చంద్రమౌళి ఆధ్వర్యంలో దళిత బాధితుల రైతు లకు అండగా కలెక్టరేట్ వద్ద నిరసనచేపట్టారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ పార్వతీపురం మండలం పెదబొండపల్లి, ఎం ఆర్ నగర్ ప్రాంత్రంలో దళిత భూములు చుక్క శ్రీదేవి కబ్జా చేసి దళితులపై కి దాడులు దిగుతుందిని ఆరోపించారు.మా తాత తండ్రుల కు చెందిన హక్కుల గల భూమి ని ఆక్రమణ చేసి దాడులకు పాల్పడుతుందిన్నారు. రెండు గ్రామాల దళితులు, రజికలు సైతం ఇబ్బందులకు గురి చేస్తుందిని వెల్లడించారు.గత ప్రభుత్వం లో శ్రీదేవి ఆధీనంలో ఉన్న భూములు దళితులకు చెందినవే అని చెప్పి న అధికారులు పట్టించుకోలేదన్నారు. దళితులంటే లెక్కలేనివిధంగాదుర్భషాలాడుతుందిన్నారు. కేసు లు పెట్టి మానసిక క్షోభ కు గురిచేస్తుందిని చెప్పారు. గత ప్రభుత్వం లో ఆమె చేసిన భూ అక్రమాలు పై పూర్తి స్థాయిలో విచారణ చేయాలని డిమాండ్ చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్థానిక ఎమ్మెల్యే విజయ్ చంద్ర ను ఆశ్రయించామన్నారు. ఎమ్మెల్యే పై తప్పుడు ఆరోపణలు చేసిన మహిళ పై చర్యలు తీసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్ నగర్, పెదబోండపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

# విడివికెలను బలోపేతం చేయాలి

## -పార్వతీపురం జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్





**పార్వతీపురం, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లాలో ప్రధానమంత్రి వన్ ధన్ వికాస కేంద్రాల (వీడీవీకే) కార్యకలాపాలను మెరుగుపరిచేందుకు అన్ని చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. గురువారం జిల్లా కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్, గిరిజన సహకార కార్పొరేషన్ (జిసిసి) మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి కల్పనా కుమారి పార్వతీపురం కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. పార్వతీపురం ఐటీడీఏ పరిధిలో 68, సీతంపేట ఐటీడీఏ పరిధిలో దాదాపు 54 వీడీవికెలు ఉన్నాయి. అటవీ ప్రాంతంలో లభించే ముడిసరుకులైన కొండ చీపుర్లు, చింతపండు, పసుపు, జీడిపప్పు, మినుములు, సబ్బులు మొదలైన వాటి ద్వారా విడివికెలు వ్యాపారం చేస్తూ అగరబత్తులు, చిరు ధాన్యాల బిస్కెట్లు, చింతపండు తదితరాలను ఉత్పత్తి చేస్తున్నారు. పార్వతీపురం, సీతంపేట ఐటీడీఏ ప్రాంతాలు కొండ చీపుర్లు, పసుపు, చింతపండు, జీడిపప్పు లభ్యత ఎక్కువగా ఉంది. జిల్లాలో దాదాపు 65 వేల హెక్టార్లలో జీడి సాగు జరుగుతుండగా, కేవలం సీతంపేట ప్రాంతం నుంచే దాదాపు 7 లక్షల కొండ చీపుర్లు ఉత్పత్తి అవుతున్నాయి. వీటన్నింటిని పరిగణనలోకి తీసుకున్న అధికారులు నాణ్యమైన మరియు పరిమాణాత్మక ఉత్పత్తులు, బ్రాండింగ్, ప్యాకింగ్‌తో పాటు మంచి మార్కెటింగ్‌ను అందించాలని ఆలోచించారు. దీని కోసం గ్రూపులకు యంత్ర పరికరాలు, అన్ని అంశాల్లో శిక్షణ వంటి అన్ని రకాల లాజిస్టిక్స్ అందించడం వలన మరింత లభిస్తుందని చర్చించారు. జీడిపప్పు – పార్వతీపురం, సీతంపేట విడివికె క్లస్టర్లు, చింతపండు – గుమ్మ లక్ష్మీపురం, కొండ చీపుర్లు – సీతంపేట తదితర క్లస్టర్ల వారీగా యూనిట్లను ఏర్పాటు చేయాలని యోచిస్తున్నారు. ఇతర గ్రూపులతో పోలిస్తే క్రియాశీలకంగాఉన్న విడివికెలను ముందుగా బలోపేతం చేయాలని అధికారులు భావించారు. ఆ క్లస్టర్లలో మార్చి 15 నాటికి అన్ని రకాల యంత్రాలను సమకూర్చుటకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఉత్పత్తులు పూర్తిగా సేంద్రీయంగా ఉండటం వల్ల దేశవ్యాప్తంగా మంచి మార్కెటింగ్ ఉండగలదని విశ్వసిస్తున్నారు. పార్వతీపురం మన్యం జిల్లా ఉత్పత్తులను ప్రదర్శించేందుకు గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈ నెల 16 నుంచి 26 వరకు ఢిల్లీలో నిర్వహిస్తున్న ఆది మహోత్సవాన్నివినియోగించుకోవాలన్నారు. గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ, పోర్ట్ ట్రస్ట్, టాటా, టిటిడి, ట్రైఫెడ్, ఎపిటిడిసి తదితర సంస్థలతో సమన్వయం చేసుకుని ఉత్పత్తులను పెద్ద ఎత్తున విక్రయించాలని అధికారులు నిర్ణయించారు.జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో పూర్తిగా సేంద్రియ ఉత్పత్తులేనని, ఉత్పత్తులకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు పొందాలన్నారు. కార్యకలాపాలు నిర్వహించేందుకు వీడీవీకేలను బలోపేతం చేసేందుకు రీయింబర్స్‌మెంట్ ప్రాతిపదికన వర్కింగ్ క్యాపిటల్ కోసం కనీసం కోటి రూపాయలు అందించాలని జీసీసీ ఎండీని కోరారు. పీవీటీజీ (ప్రిమిటివ్ వాల్యూనరబుల్ ట్రైబల్ గ్రూప్)తో వీడీవీకే గ్రూపులు ఏర్పాటు చేయవచ్చని తెలిపారు.గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ (జిసిసి) మేనేజింగ్ డైరెక్టర్ కల్పనా కుమారి మాట్లాడుతూ అనేక శాఖలు మరియు సంస్థలతో కలిసి ఉత్పత్తులను విక్రయించవచ్చని అన్నారు.ఈ సమావేశంలో పార్వతీపురం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అశుతోష్ శ్రీవాస్తవ, సీతంపేట ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సీ యశ్వంత్‌కుమార్‌రెడ్డి, జీసీసీ జనరల్ మేనేజర్ శ్రీమతి సంధ్య, డివిజనల్ మేనేజర్ వీ మహేంద్రకుమార్, పార్వతీపురం ఐటీడీఏ ఏపీఓ మురళీధర్, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ వై సత్యంనాయుడు, సీతంపేట డీపీ సన్యాసి రామారావు, ఏపీడీఎం సన్యాసి రామారావు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీఓ భాస్కరరావు.!

## -కనీస వేతనం గిట్టుబాటు అయ్యేలా చర్యలు చేపట్టాలి.!

## -సాంకేతక సహాయకులు కొలతలు ఇచ్చి పని చేయించాలి.!





**మెరకముడిదాం ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్.** మండలంలో గరుగుబిల్లి,యాడిక గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనుల ను మండల పరిషత్ అభివృద్ధి అధికారి గొర్లె. భాస్కరరావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ గరుగుబిల్లిలో సంఘం నాయుడు చెరువులో పనిచేస్తున్న 132 వేతన దారుల మస్తరులను, యాడిక పంచాయతీ కొత్త చెరువులో పనిచేస్తున్న 190 వేతన దారుల మస్తరులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. వివిధ పంచాయతీలలో చేపడుతున్న ఉపాధి హామీ పనులకు వేతనదారులు పెద్ద ఎత్తున హాజరయ్యేలా చూడాలని అందుకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలని క్షేత్ర సహాయకులను ఆయన ఆదేశించారు. ఉపాధి హామీ పనుల నాణ్యతలో రాజీ పడవద్దని, ఉపాధి హామీ వేతనదారులకు ప్రభుత్వం నిర్దేశించిన వేతనం గిట్టుబాటు అయ్యేలా సాంకేతిక సహాయకులు ముందస్తుగా కొలతలను ఇచ్చి పని చేయించాలని కోరారు. ఉపాధి హామీ వేతదారులు రెండు పూటల పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని క్షేత్ర సహాయకులకు సాంకేతిక సహాయకులకు సూచించారు. స్థానికుల సహకారంతో వేతన దారులకు నీడ సౌకర్యం కలిగించే విధంగా చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ సూచనలు ఇచ్చారుఈ కార్యమంలో సాంకేతిక సహాయకుడు వెంకటేష్, యాడిక, గరుగుబిల్లి క్షేత్ర సహాయకులు చిన్నం నాయుడు, రామ కృష్ణ లు పాల్గొన్నారు.

# స్టేమీ చికిత్స.. గుండెకు భరోసా.

## -భద్రగిరి సిహెచ్సి వైద్యులు ఆధ్వర్యంలో ర్యాలీ.





**గుమ్మలక్ష్మీపురం. ఫిబ్రవరి 6, (మేజర్ న్యూస్).** స్టేమి చికిత్సతో గుండెను భద్రపరచుకోవచ్చని భద్రగిరి సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సూచించారు. గురువారం వైద్యులు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు గుండె జబ్బులపై అవగాహన పరిచారు. గుండె జబ్బులు మరణాలను నివారించేందుకు స్టేమీ చికిత్స భరోసా కల్పిస్తుందని అన్నారు. గుండె నొప్పి వచ్చే ముందు ఎడమవైపు ఛాతిలో నొప్పి అనిపించడం, భుజం లాగటం, ఆయాసంగా ఉండటం, గుండె దడ, నీరసంగా ఉండటం, శ్వాస ఆడకపోవడం, విపరీతమైన చమట రావడం, వ్యక్తులు అప్పటికి అప్పుడే స్పృహ కోల్పోయి పడిపోవడం వంటి లక్షణాలు వస్తాయని అన్నారు. ఈ మేరకు అటువంటి లక్షణాలు ఎవరికైనా చోటు చేసుకుంటే తక్షణమే అప్రమత్తం అయి అందుబాటులో ఉన్న వైద్యులను సంప్రదించాలని కోరారు. అంతేకాకుండా 108 కి సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రగిరి సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ రమ్య, త్రివేణి, రవికుమార్, రాజన్, రామకృష్ణ, దుర్గాప్రసాద్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు చేపట్టాలి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



**విజయనగరం క్రైం , ఫిబ్రవరి6, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషను వెలువడడంతో జిల్లాలో ఎన్నికల కోడ్ను కఠినంగా అమలు చేయాలని,ఎన్నికల కోడ్ ను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ గురువారం ఆదేశించారు.ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమీషను నోటిఫికేషను వెలువవడంతో ఎన్నికల నిబంధనలు, ప్రవర్తనా నియమావళిని జిల్లాలో ఖచ్చితంగా అమలు చేయాలని, ఎన్నికల కోడ్ ను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల కోడ్ మార్చి 8వరకు అమలులో ఉంటుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు,ప్రాంగణాల్లోను, పబ్లిక్ ప్రదేశాల్లో రాజకీయ నాయకులు ఫోటోలు ఉన్న ఫ్లెక్సీలు లేకుండా చూడాలని, విగ్రహాలకుముసుగులు వేసే విధంగా మున్సిపల్, పంచాయతీ, రెవెన్యూ అధికారుల సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. ప్రతీపోలీసు స్టేషను పరిధిలో తుపాకుల లైసెన్సులు కలిగిన వ్యక్తుల నుండి ఆయుధాలను డిపాజిట్ అయ్యే విధంగా చూడాలన్నారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నాన్ బెయిలబుల్ వారెంట్లను ఎగ్జిక్యూటివ్ చేయాలని, ఇందుకు బృందాలనుప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. గ్రామాల్లో బెల్టు షాపులు లేకుండా చూడాలని, విస్తృతంగా దాడులు నిర్వహించాలని, మద్యంను అక్రమంగా విక్రయించే వారిపై కేసులు నమోదు చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. రాత్రి బీట్లును, పగటి బీట్లును వేయాలని, గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అంశాలను ముందుగా గుర్తించి, ఎటువంటి శాంతిభద్రతల సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. దత్తత గ్రామాల్లో పోలీసు సిబ్బంది వారంలో రెండుసార్లు సందర్శించి, క్షేత్ర స్థాయిలో సమాచారాన్ని సేకరించి, ఉన్నతాధికారులకుఎప్పటికప్పుడు అందించాలని పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.ఎన్నికల కోడ్ ను అమలు చేసేందుకు క్షేత్ర స్థాయిలో సంబంధిత సిఐలు వారి పరిధిలోని పని చేసే ఎస్ఐలకు మార్గదర్శకం చేయాలన్నారు. ఎన్నికల కోడ్ అమలు తీరును విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, బొబ్బిలి డిఎస్పీ జి.భవ్య రెడ్డి, చీపురుపల్లి డిఎస్పీ ఎస్. రాఘవులు పర్యవేక్షించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.

# బాడంగి మండలం పంచాయతీ కార్యదర్శులు సంఘం అధ్యక్షులుగా సూర్యారావు

**బాడంగి, ఫిబ్రవరి6, మేజర్ న్యూస్:** బాడంగి మండలం పంచాయతీ కార్యదర్శులు సంఘం అధ్యక్షులుగా వై సూర్యారావును పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గ సభ్యులందరూ గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ప్రస్తుతం సూర్యారావు ముగడ గ్రామ పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తున్నారు సీనియర్ పంచాయతీ కార్యదర్శి కావడం వలన వివాద రహితుడు అందరితో సమన్వయం తో ఉండటం వలన ఆయనను ఆ సంఘం అధ్యక్షులుగా ఎన్నుకున్నట్లు ఆ కార్యవర్గ సభ్యులు సూర్యప్రతినిధికి తెలిపారు గౌరవ అధ్యక్షులుగా బాడంగి గ్రామపంచాయతీ కార్యదర్శి మరడాన ధనంజయ నాయుడు ను ఉపాధ్యక్షులుగా ఏ జయప్రకాష్, ఎస్ గణపతి రావు, ప్రధాన కార్యదర్శులుగా పి మహేశ్వర రావు, జామి శేఖర్, కోశాధికారిగా పి.బంగారు బాబు, సహాయ కోశాధికారిగా బొంగు అప్పలనాయుడు, కార్యవర్గ సభ్యులుగా కే రమేష్, ఎస్ సతీష్, వై జ్యోతి, వై సింహాచలం, బి .గణపతరావు, ఎస్.కె ముజీబ్ లు వారంతా ఏకగ్రీవంగా ఆమోదించి తీర్మానించుకున్నారు ఈ సందర్భంగా ఎంపీడీవో ఎస్ రామకృష్ణ మాట్లాడుతూ ఈ సంఘం అంతా బాడంగిమండలం అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలని కోరుతూ వారినందరిని ఆయన అభినందించారు ఏకగ్రీవంగా కార్యవర్గం ఎన్నిక జరగడం పట్ల పార్టీలకతీతంగా మండల నాయకులు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు అందరూ వారికి అభినందనలు తెలిపారు



# పంచాయితీలు సంపద కేంద్రాల నుండి ఆదాయం సమకూర్చుకోవాలి. ఈవోపీఆర్డి వర్మ



**సీతానగరం, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్:** గ్రామ పంచాయతీల్లో నిర్మాణం చేపట్టిన చెత్తనుండి సంపద తయారీ కేంద్రాల ద్వారా గ్రామ పంచాయతీలు ఆదాయ మును సమకూర్చుకోవాలని మండల ఈవోపీఆర్డి వర్మ అన్నారు. మండల పరిధిలోని పాపమ్మ వలస. ఇప్పలవలస. అంటి పేట. రంగంపేట. కోట సీతారాంపురం గ్రామ పంచాయతీలో గురువారం చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. గ్రామపంచాయతీల్లో సేకరించిన చెత్తను నిర్మాణం చేపట్టిన చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల్లో వేయాల్సి ఉందని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీల్లో పూర్తిస్థాయిలో పారిశుధ్యం మెరుగు పరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాల్సి ఉందని తెలిపారు. ఈ పంచాయతీ సెక్రెటరీలు పిల్లి మురళి .సంతోష్ కుమార్. రాజు. కామేశ్వరరావు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# తోటపల్లిలో రెండవ రోజు ఘనంగా పూజా కార్యక్రమాలు

## -శ్రీవెంకటేశ్వరస్వామి నూతన ఆలయ పునఃప్రతిష్ట సందర్భంగా ప్రత్యేక పూజలు -శ్రీమదభినవోద్దండ విద్యాశంకర భారతీస్వామివారి ఆశీస్సులతో కార్యక్రమం

**తోటపల్లి ఈవో వి వి సూర్యనారాయణ వెల్లడి**

గరుగుబిల్లి, ఫిబ్రవరి6, మేజర్ న్యూస్: ఉత్తరాంధ్రలో చిన తిరు పతిగా ప్రసిద్ధి చెందిన తోటపల్లిలో వెలసిన స్వయంభూ శ్రీపద్మావతి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి వారి నూతన ఆలయ%శీ% మరియు విగ్రహ పున:ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా గురువారం పలు పూజా కార్యక్ర మాలు నిర్వహించారు. ఈమేరకు ఉదయం సుప్రభాతసేవ ,విష్ణు సూక్త పారాయణం, సేవాకాలము, ద్రవిడ ప్రబంధం, మండపారాధనలు, మూర్తి ప్రబంధం ,మూర్తి కుంభారాధన, అగ్ని ప్రతిష్టాపన, పంచగవ్యాధి వాసం, హెూమములు, క్షీరాధివాసం, అధి వాస హెూమములు, జలాధివాసం, ప్రాయశ్చిత్త హెూమములు, దాన్యా ధివాసం, నీరాజనం, మంత్ర పుష్ప ములు, పంచశయ్యాధివాసం, తదితర పూజ కార్యక్రమాలు నిర్వ హించడం జరిగిందని దేవస్థానం కార్యనిర్వాహణాధికారి వి వి సూర్యనారాయణ తెలిపారు. శుక్ర వారం ఉదయం సుప్రభాతసేవ, పురుషసూక్త, శ్రీసూక్తహెూమములు, శాంతిహెూమము, ద్రావిడబంధం, ప్రాయశ్చిత్త హెూమములు, కర్ణ కళా న్యాసం, గర్తన్యాస, రత్నన్యాస, ధాతున్యాస, బీజన్యాస, యంత్ర, ప్రతిష్ట ,ధ్వజ విగ్రహ శిఖర ప్రతిష్ట మహెూత్సవం జరుగుతుందని ఈవో సూర్యనారాయణ పేర్కొన్నారు. ఈమేరకు స్వయంభూ శ్రీపద్మావతి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి వారి నూతన ఆలయం, విగ్రహ పున: ప్రతిష్ట మరియు కుంభాభిషేక వార్షిక కళ్యాణ మహెూత్సవములు, శ్రీపుష్ప గిరి పీఠాధిపతులు జగద్గురువులు శ్రీమధభినవోద్దండ విద్యాశంకర భారతీస్వామి వారి ఆశీస్సులతో కార్యక్రమాలు జరుగుతున్నాయ న్నారు. ప్రతిష్ఠా కార్యక్రమం పాంచ రాత్రి ఆగమ విధానముగా బ్రహ్మశ్రీ కొడవగంటి వెంకటనర సింహాచార్యు లు బ్రహ్మత్వమున, మరియు వేద హవనములతో, చతుర్వేద పారాయ ణములతో తిరుమల తిరుపతి దేవ స్థానం వేద పండితుల సహకారంతో వైదిక మంత్ర అనుష్టా నములతో బ్రహ్మశ్రీ జంధ్యాల జగన్నాథ శాస్త్రి పర్యవేక్షణలో, ఆలయ ప్రధాన అర్చకులు వి వి అప్పలాచార్యులు తదితరుల సహకారముతో కార్య క్రమాలు నిర్వహించడం జరుగు తోందని కార్యనిర్వహణ అధికారి వి వి సూర్యనారాయణ వెల్లడించా రు.అదేవిధంగా శ్రీవెంకటేశ్వర స్వామి నూతన ఆలయ మరియు విగ్రహ పున: ప్రతిష్ట కార్యక్రమాలు దేవా దాయ శాఖ ఆధ్వర్యంలో, టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ సమన్వ యంతో నిర్వహిస్తున్నామని తెలి పారు. ఈమేరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించాలని దేవ స్థానం కార్య నిర్వాహన అధికారి వి వి సూర్యనారాయణ కోరారు.









## ఉపాధి హామీ పథకానికి తగిన నిధులు విడుదల చేయాలి వ్యవసాయ కార్మిక సంఘం రెడ్డి ఈశ్వరరావు

సీతానగరం ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్.



ఉపాధి హామీ పథకానికి తగినన్ని నిధులు విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రెడ్డి ఈశ్వరరావు డిమాండ్ చేశారు ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ వేతందారులకు రోజుకు 500 రూపాయల వేతనం ఇవ్వాలని 150 రోజులు పని కల్పించాలని బడ్జెట్లో ఉపాధి చట్టానికి తగినన్ని నిధులు కేటాయించబడలేదు కాబట్టి నిరసిస్తు వ్యవసాయ కార్మిక నాయకుల ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాలను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చందనపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## గుండె జబ్బుల నివారణకు స్టేమి చికిత్స ను వినియోగించుకోవాలి. గుమ్మలక్ష్మీపురం/కురుపాం.

ఫిబ్రవరి 6 (మేజర్ న్యూస్)



గుండె జబ్బుల మరణాలను నివారించేందుకే స్టేమి చికిత్స గుండె కు భరోసా కలిపిస్తుందనీ కురుపాం సిహెచ్సీ సూపర్డెంట్ బి.శోభారాణి అన్నారు. గురువారం సి హెచ్ సి లో ఆశా వర్కర్లకు పలువురు ప్రజలకు స్టెమీ చికిత్స పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చాతి నొప్పి, ఎడమ భుజం లాగటం, ఆయాసం ఉండటం, గుండె దడ, నీరసంగా ఉండడం, స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే అప్రమత్తమై దగ్గర గా ఉన్న ఆస్పత్రిలో వైద్యులకు సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వం ఆస్పత్రుల్లో 45,000 రూపాయలతో విలువచేసిన స్టెమి ఇంజక్షన్ ను ఏర్పాటు చేసిందని, ఈ ఇంజక్షన్ గుండె నిలుపుదల చేసి తదుపరి ట్రీట్మెంట్ చేయడానికి జిల్లా కేంద్ర ఆస్పత్రులకు తరలించి ఈసీజీ ఆపరేషన్ చేసి ప్రాణాన్ని కాపాడుకునేఅవకాశం ఉంటుందని అన్నారు. కావున ఇది ప్రజలందరూ గమనించి ఎవరికైనా ఇటువంటి లక్షణాలు కలిగితే వెంటనే ఆస్పత్రులకు సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు కె.సునీల్ కుమార్,కె.సందీప్, సాయి ప్రసాద్, మౌనిక,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రెడ్డి వాని వలస రోడ్డు కిరువైపులా ఉన్న జంగిల్ క్లియరెన్స్ చేస్తున్న సర్పంచ్, గ్రామ పెద్దలు, ప్రజా సంఘాలు.

సీతానగరం ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్..



రెడ్డి వానవలసకు అంటి పేట నుండి వెళ్లే రహదారిలో రోడ్డుకు రెండు వైపులా కంచికచెట్లు, చొప్పలు డొంకలో రోడ్డు కనిపించని విధంగా ఉండటంతో రహదారిపై వెళ్లే వారికి ప్రమాదం జరిగే పరిస్థితి ఉన్నదని గమనించిన గ్రామస్తులు కోరిక మేరకు రామవరం పంచాయతీగ్రామ సర్పంచ్ పెంట సత్యం నాయుడు, ఉప సర్పంచ్ రెడ్డి లక్ష్మీనాయుడు,గ్రామ పెద్దలు, ప్రజా సంఘాల నాయకులు రెడ్డి సత్యనారాయణ మూడెడ్ల రాఘవ వసంతల మహేష్ రెడ్డి ప్రభాకర్, చిన్నారావు , రెడ్డి శ్రీరాములు కౌలు రైతు సంఘం, రైతు సంఘం నాయకులు రెడ్డి రవణమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రెడ్డి ఈశ్వరరావు, సహాయ,సహకారంతో జెసిబి పెట్టి రోడ్డుకి ఇరువైపులా తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఈ జంగిల్ క్లియరెన్స్ చేసి రహదారి శుభ్రం చేసినందుకు గ్రామ ప్రజలు, అటువైపుగా వెళుతున్న వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు, ఈ కార్యక్రమం చేపట్టినందుకు గ్రామస్తులంతా సర్పంచ్ కు. గ్రామ పెద్దలకు ధన్యవాదాలు తెలియజేశారు.

## అంబేద్కర్ విగ్రహం ధ్వంసం పట్ల కన్నీటి పర్యంతమైన డాక్టర్ రత్న భరత్.

పాయకరావుపేట ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్.

పాయకరావుపేట అంబేద్కర్ పార్కులో ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్



అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేసిన సంగతి తెలిసిందే.ధ్వంసమైన విగ్రహం స్థానంలో అంబేద్కర్ నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.ఈ నేపథ్యంలో బిజెపి దళిత నాయకులు డాక్టర్ రత్న భరత్ ఆ ప్రాంతానికి వెళ్లి అంబేద్కర్ విగ్రహం వద్ద కన్నీటి పర్యంతం చెందారు.భారతదేశానికి దిశా దశ నిర్ధారించిన రాజ్యాంగ ప్రదాత అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేయడం జీర్ణించుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.దోషులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా జాయింట్ సెక్రెటరీ,పీఎం జేజే కే వై స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఆచంట శ్రీకాంత్,దాసరి జగదీష్,వేముల వెంకటరమణ,కలిగట్ల మూలస్వామి,డాక్టర్ పిల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## .విశాఖ ఇంజనీరింగ్ కళాశాలలో రోడ్ సేఫ్టీ మరియు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన సదస్సు.



మర్రిపాలెం, మెజర్ న్యూస్:

విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో రోడ్ సేఫ్టీ మరియు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన సదస్సును కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ మరియు బి.సి.డి.ఈ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం.బుచ్చిరాజు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు ఎక్కువ శాతం ద్విచక్ర వాహన చోదకులు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. దీనికి ప్రధాన కారణం హెల్మెట్ ధరించలేకపోవడమే అని చెప్పారు. బాధ్యత కలిగిన పౌరులుగా రహదారి భద్రత నియమాలు పాటించాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకపోయినా హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపిన ముగ్గురు వ్యక్తులు ద్విచక్ర వాహనం పై ప్రయాణం చేసినా మద్యం తాగి వాహనం నడిపిన కఠిన చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ నిర్ణయించింది అన్నారు. అతివేగంగా వాహనం నడిపిన వారికి కూడ శిక్ష తప్పదని హెచ్చరించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా,, జి.వి ప్రదీప్ వర్మ, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ చీటిమిరెడ్డి వీరు నాయుడు బి.సి.డి. ఈ కో-ఆర్డినేటర్ డా,, కె. దయానా వివిధ విభాగాలు అధిపతులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయితీలు సంపద కేంద్రాల నుండి ఆదాయం సమకూర్చుకోవాలి

**-గొట్టివలసలో ఎస్ డబ్ల్యూ పి సి పరిశీలించిన ఎంపీడీవో జి పైడితల్లి..**

**-పాల్గొన్న డిజిటల్ అసిస్టెంట్ రెడ్డి కుంతి తదితరులు**





గరుగుబిల్లి, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్:

గ్రామ పంచాయతీల్లో నిర్మాణం చేపట్టిన చెత్తనుండి సంపద తయారీ కేంద్రాల ద్వారా గ్రామ పంచాయతీలు ఆదాయ మును సమకూర్చుకోవాలని మండల ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాలరావు అన్నారు. మండల పరిధిలోని గొట్టివలస గ్రామ పంచాయతీలో గురువారం చెత్త నుండి సంపద తయారీ కేంద్ర%శీ%ను పరిశీలించారు. ఈసందర్భంగా ఈ ఓ పి ఆర్ డి గోపాలరావు మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. గ్రామపంచాయతీల్లో సేకరించిన చెత్తను నిర్మాణం చేపట్టిన చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల్లో వేయాల్సి ఉందని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీల్లో పూర్తిస్థాయిలో పారిశుధ్యం మెరుగు పరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాల్సి ఉందని తెలిపారు. ఈ పరిశీలనలో గ్రామ సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ రెడ్డి కుంతి,తదితర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**-దాతల సహకారంతో అన్న సమారాధన కార్యక్రమం**

**-అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించిన భక్తులు**

గరుగుబిల్లి, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్:





మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజా కార్య క్రమాలు జరిగాయి. ఈసందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీషిరిడి సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈమేరకు ఉదయం సుప్రభాతసేవ, కాకడ హారతి, తదితరపూజ కార్యక్రమాలు జరిగాయి. అదేవిధంగా శ్రీషిరిడి సాయిబాబాకు విశేష అర్చనలు, అభిషేకములు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా వీరఘట్టంకు చెందిన ప్రముఖ యజ్ఞయాగకర్త, అసంఖ్యాక దేవాలయాల ప్రతిష్టాపకులు ఎస్ వి ఎల్ ఎన్ శర్మయాజి సంపూర్ణ సహాయ సహకారాలతో పలు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తు న్నారు. ఈమేరకు పూజా కార్య క్రమాల్లో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాద%శీ%ను అందజేయడం జరిగిం దని తెలిపారు. అన్న సమారాధన కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అన్న ప్రసాద%శీ%ను స్వీకరించారు

## వేతనదారులు రెండు పూటలా పనుల్లో పాల్గొనాలి

**-ఉపాధి హామీ పథకం ప్రోగ్రాం అధికారి జి పైడితల్లి వెల్లడి**

**-సంతోషపురంలో పనులు పరిశీలించిన ఎంపీడీవో పైడితల్లి**

**-పెదగుడబలో పనులు పరిశీలించిన ఉపాధి ఏపీవో గౌరీనాథ్**





గరుగుబిల్లి , ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్:

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొంటున్న వేతన దారులు ఉదయం, సాయంకాలం, పనుల్లో పాల్గొనాల్సి ఉందని ఉపాధి హామీ పథకం ప్రోగ్రాం అధికారి మరియు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి వెల్లడించారు. మండల పరిధిలోని సంతోషపురం గ్రామంలో చేపడుతున్న ఉపాధి హామీ పథకం పనులను గురువారం ఎంపీడీవో పైడితల్లి, అదేవిధంగా పెదగుడబ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను మండల ఉపాధి హామీ పథకం ఏపీవో మండల గౌరీనాథ్ లు పరిశీలించారు. ఈసందర్భంగా ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొంటున్న వేతనదారులకు సంబం ధించిన మస్తర్లను పనులు పరిశీలిం చిన అనంతరం క్షేత్ర సహాయకులకు తగు సూ చనలు సలహాలను అందజేశారు. గ్రామపంచాయతీల్లో చేపడుతున్న ఉపాధి హామీ పథకం పనుల్లో వేతన దారులు అధిక సంఖ్యలో పాల్గొనేలా క్షేత్ర సహాయకులు తగు చర్యలు చేపట్టాల్సి ఉందని ఎంపీడీవో పైడితల్లి సూచించారు. ఉపాధిహామీ పథకం పనుల్లో వేతనదారులు ఉదయము, సాయంకాలం ,పాల్గొనేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం పనులు జరుగుతున్న ప్రదేశంలో నీడ ఉండేందుకు వీలుగా స్థానికుల సహకారముతో టెంట్లను ఏర్పాటు చేసేందుకు తగుచర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈపరిశీల నలో మండల ఉపాధి హామీ పథకం ఏపీవో మండల గౌరీనాథ్, క్షేత్ర సహాయకులు గాడి వెంకట నాయుడు,తదితరులు పాల్గొన్నారు

## సీతారాముల ఆలయం ప్రారంభం



మునగపాక ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్

మండలంలో తిమ్మరాజుపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారాముల ఆలయం పునః ప్రారంభం గురువారం ఉదయం 8 గంటలకు గో పూజతో అఖండ దీపారాధనతో, వేద పండితుల ఆధ్వర్యంలో యాగశాలలో యజ్ఞములతో ప్రారంభించారు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదము పంపిణీ చేశారు సాయంత్రం ఐదు గంటలకు యాగశాల నందు అగ్ని ప్రతిష్టతో యజ్ఞంలో నిర్వహించారు సాయంత్రం 6 గంటలకు సమీపంలో కూచిపూడి నృత్య కళాకారులచే సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు నాగేశ్వరరావు,రాష్ట్ర గవరకార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, సర్పంచ్ భీమిశెట్టి మంగ లక్ష్మి కృష్ణారావు, ఉప సర్పంచ్ కాండ్రేగుల జగన్, మాజీ సర్పంచ్ సూరిశెట్టి రాము రాజేశ్వరి, మల్ల చంద్ర సోమనాయుడు ( స్వామి), కాండ్రేగుల రాజు, శరగడం జగన్నాథరావు, బివి రమణ, డాక్టర్ బుద్ధ విశ్వనాథం, భీమిశెట్టి గణేష్ నాయుడు, దొడ్డి భాస్కరరావు, కొయిలాడ శివాజీ, సూరిశెట్టి ఆది విష్ణు,ఆడారి గణేష్, తదితరులు పాల్గొన్నారు

## పెద్దాపురం ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకునుగా కర్రి సాయికృష్ణ





మునగపాక ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్

మండల కేంద్రమైన మునగపాక గ్రామానికి చెందిన , రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి కర్రీ సాయి కృష్ణ, ఉభయగోదావరి లో జరగబోయే పట్ట బద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థి పేర బొత్తుల రాజశేఖర్ గెలిపే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ అధిష్టానం నియమించింది, పెద్దాపురం శాసనసభ్యులు, మాజీ ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప వారి నివాసంలో కలుసుకొని ఎన్నికల వ్యూహంపై చర్చించారు, పెద్దాపురం నియోజకవర్గం కూటమి నాయకులతో కలిసి సామర్లకోట పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు, ఎన్డీఏ ఎమ్మెల్సీ అభ్యర్థి అయిన పేరా బత్తుల రాజశేఖర్ గెలుపునకు కృషి చేయాలని , అక్కడ గల నాయకులతో పర్యటించారు

## బాధితులకు అండగా తెదేపా శ్రీదేవి ఆటలు ఇక ...సాగవు.



పార్వతిపురం రూరల్ ఫిబ్రవరి 6( మేజర్ న్యూస్):

మండలంలోని ఎంఆర్ నగరం, పెద్ద బండపల్లి గ్రామాల్లో గల దళితుల భూములను ఆక్రమించుకొని రాక్షస పాలన సాగించిన చుక్క శ్రీదేవి ఆటలిక సాగబోవని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక శాంతిభద్రతలు మరింత పటిష్టంగా అమలు జరుగుతున్నాయని ని బాధ్యతలకు అన్యాయం జరిగితే చూస్తూ సహించమని తెదేపా నాయకులు తెగేసి చెప్పారు. గడిచిన వైసిపి పాల ల్లో దళితుల భూములను ఆక్రమించుకొని భయభ్రాంతులకు గురిచేసిన చొక్కా శ్రీదేవి సామ్రాజ్యంపై ఇటీవల అధికార యంత్రాంగం చర్యలు తీసుకున్న సంగతి తెలిసిందే వీరికి పరోక్షంగా ప్రత్యక్షంగా మండల పేదప నాయకులు అండగా నిలిచారు ఇందులో భాగంగా పంచాయతీ సర్పంచ్ల ఆధ్వర్యంలో బాధిత మహిళలు వారి ఆవేదనను వెల్లబుచ్చారు. దళిత బాధితుల, రైతు లకు అండగా కలెక్టరేట్ వద్ద నిరసన లో పెదబొండపల్లి, ఎం ఆర్ నగర్ నాయకులు మాట్లాడుతూ పాంత్రంలో దళిత భూములు చుక్క శ్రీదేవి కబ్జా చేసి దళితులపై కి దాడులు దిగుతుందిని ఆరోపించారు.మా తాత తండ్రుల కు చెందిన హక్కుల గల భూమి ని ఆక్రమణ చేసి దాడులకు పాల్పడుతుందిన్నారు .రెండు గ్రామాల దళితులు, రజికలు సైతం ఇబ్బందులకు గురి చేస్తుందిని వెల్లడించారు.గత ప్రభుత్వం లో శ్రీదేవి ఆధీనంలో ఉన్న భూములు దళితులకు చెందినవే అని చెప్పి న అధికారులు పట్టించుకో లేదని, అప్పటి ఎమ్మెల్యే సుఖ శ్రీదేవి కు పరోక్షంగా సహకరించారని బాధితులు తీవ్రంగా మండిపడ్డారు.దళితులంటే లెక్కలేని విధంగా దుర్భషాలాడుతుందిన్నారు. కేసు లు పెట్టి మానసిక క్షోభ కు గురిచేస్తుందిని చెప్పారు. గత ప్రభుత్వం లో ఆమె చేసిన భూ అక్రమాలు పై పూర్తి స్థాయిలో విచారణ చేయాలని డిమాండ్ చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్థానిక ఎమ్మెల్యే విజయ్ చంద్ర ను ఆశ్రయించామన్నారు. ఎమ్మెల్యే పై తప్పుడు ఆరోపణలు చేసిన మహిళ పై చర్యలు తీసుకోవాలి ఆన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్ నగర్, పెదబోండపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి కి మద్దతుగా కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లి అప్పలనాయుడు ప్రచారం



బాడంగి, ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్:

ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌కు మద్దతుగా గురువారం బాడంగి మండలం కోడూరు గ్రామానికి చెందిన రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లి అప్పలనాయుడు కొత్తపేట నియోజకవర్గంలోని రావులపాలెం మండలం కేతరాజుపల్లి, కొత్తపేట మండలం హెడ్ క్వార్టర్స్, ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలో పట్టభద్రులకు కరపత్రాలు పంచుతూ పేరాబత్తుల రాజశేఖర్‌కు మొదటి ప్రాధాన్యతా ఓటు వేయాలని కోరుతూ జోరుగా ప్రచారాన్ని నిర్వహించినట్లు ఆయన చర్వాణి ద్వారా సూర్య ప్రతినిధికి తెలిపారు కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించానని. రాష్ట్రంలో యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించేందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్ చేస్తున్న కృషిని తెలియజేసినట్లు ఆయన తెలిపారు ఈ ప్రచారంలో తనతో పాటు రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పివిజి కుమార్, యువ నాయకులు బండారు సంజీవ్, ఆకుల రామకృష్ణ, శ్రీ ముత్యాలు బాబ్జి, పట్టాభి రామారావు, సతీష్ రాజు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు

## బాల్య వివాహాలను అరికట్టాలి





పార్వతీపురం, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్ :

బాల్య వివాహాలు ను అరికట్టాలని పార్వతీపురం మన్యం జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ మాధవ రెడ్డి జిల్లా మహిళా చైల్డ్ వెల్ఫేర్ %ఆ% సాధికారిక అధికారి తోట కనకదుర్గ జిల్లా బాలల సంరక్షణ అధికారి సత్యనారాయణ పేర్కొన్నారు. వారి చేతుల మీదుగా జిల్లా బాలల సంరక్షణ లైంగిక దాడులు నివారణ గోడ పత్రికలను ఆవిష్కరించారు. పార్వతిపురం మన్యం జిల్లా ఎస్పీ ఆఫీసు గల కాన్ఫరెన్స్ హాల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లామహిళ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ టి కనకదుర్గ ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్ జరిగింది.మన్యం జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి తోట కనకదుర్గ మాట్లాడుతూ జిల్లాలో ఉన్నటువంటి అన్ని పోలీస్ స్టేషన్ - సబ్ ఇన్స్పెక్టర్ మరియు మహిళా పోలీస్, స్టేషన్ హౌస్ ఆఫీసర్, సి డి పో లు తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.అదే విధంగా మన్యం జిల్లాలో బాల్యవివాహాలు నివారణ కొరకు జీవో నెంబర్ 31%ఆ% 39 ప్రకారంగా జిల్లాలో ఉన్నటువంటి అధికారులు స్టేషన్ హౌస్ ఆఫీసర్ మరియు మహిళా సంరక్షణ కార్యదర్శి లు చైల్డ్ మ్యారేజ్ ప్రొబ్షన్ ఆఫీసర్లుగా ప్రభుత్వము నియమించింది. బాల్యవివాహాల నివారణ అధికారులు మహిళా పోలీసీలు, స్టేషన్ హౌస్ ఆఫీసర్, గ్రామ సెక్రెటరీ వీఆర్వో, ఐసీడీఎస్ సూపర్వైజర్లు, సిడిపిఓ, బాల్యవివాహాల నివారణ అధికారులు గా విధులు నిర్వహించాలని అవగాహన కల్పించారు.అదేవిధంగా గ్రామస్థాయిలో బాల్య వివాహాల నివారణ అండ్ మౌనిటింగ్ కమిటీలు గ్రామస్థాయిలో ఫార్మేషన్ అయ్యాయి వాటిని బలోపేతం చేసి ఫంక్షనింగ్ అయ్యే విధంగా గ్రామస్థాయి సిబ్బంది కృషి చేయాలని కొనియాడారు. అదేవిధంగా కిషోర్ వికాసం ప్రోగ్రాంలో భాగంగా జిల్లాలలో ఉన్నటువంటి కౌమర దశలో ఉన్నటువంటి బాలబాలికలను గుర్తించి వారిని గ్రూపులుగా ఏర్పాటు చేసి మరల వారిని ఆరోగ్యము విద్యా మరియు న్యూట్రిషన్ గ్రోత్, రక్తహీనత, లైఫ్ స్కిల్స్, సెల్ఫ్ డిఫెన్స్, లైంగిక దాడులు పై,ఋతు చక్ర పరిశుభ్రత మొదలగు విషయాలపై అవగాహన చేయడము మరియు గ్రామస్థాయిలో గ్రామ పిల్లల సంక్షేమ పరిరక్షణ కమిటీలను ఏర్పాటు చేసి ఆ కమిటీల ద్వారా పిల్లలు దిశ నిర్దేశం చేయాలని మహిళ కార్యదర్శిలకు తెలియజేయడం జరిగింది. జిల్లా బాలల సంరక్షణ అధికారి అల్లు సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామస్థాయిలో బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి వారికి బడిలోకి చేర్చాలని అదేవిధంగా పిల్లలు వారి యొక్క కోరిక మేరకు వృత్తి విద్యా కోర్సులను ఎడ్మిట్ చేయాలని కోరారు. అదేవిధంగా పిల్లపై జరిగే లైంగిక దాడులను అరికట్టాలని గ్రామస్థాయిలో ఉన్నటువంటి హై స్కూల్స్ జూనియర్ కాలేజీల్లో ఉన్నటువంటి ఆడ మగ పిల్లలకు అవగాహన కల్పించాలని తెలియజేశారు.జిల్లాలో అనధికార దత్తత జరగకుండా చూడాలని, ఆడపిల్లలకు జరుగుతున్నటువంటి లైంగిక దాడులను అరికట్టాలని మన జిల్లాలో మండలాల్లో ఎక్కడ కూడా ఎలాంటి లైంగిక దాడులు జరగకుండా పిల్లలందరికీ పిల్లలు చట్టాలపై అవగాహన చేయాలని మహిళా కార్యదర్శిలను తెలియజేశారు ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్పీ ఆఫీస్ నుంచి సిఐలు, ఎస్ఐలు జిల్లా బాలల సంరక్షణ విభాగం లీగల్ కం ప్రొబిషన్ అధికారి పి శ్రీధర్ హాజరవడం జరిగింది

## శ్రీలక్ష్మీనరసింహస్వామిఆలయానికి విచ్చేసిన పార్వతీపురం, విజయనగరం జిల్లా జాయింట్ కలెక్టర్లు



సీతానగరం, ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్:

మండల కేంద్రంలోని సువర్ణముఖినది ప్రక్కన శ్రీవేణుగోపాలస్వామి ఆలయప్రాంగణంలో అత్యంత ప్రాచుర్యంపొందిన శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గురువారంజరిగిన ముడుపులపూజలకు పార్వతీపురం మన్యంజిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్ శోభిక, విజయనగరం జిల్లా జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ లు విచ్చేసి భక్తిశ్రద్ధలతో ముడుపుల పూజలను నిర్వహించారు. ఆలయం చుట్టూ 27సార్లు ప్రదక్షిణలుచేసి, పూజలు చేసి, తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈకార్యక్రమంలో ఆలయ ప్రధానఅర్చకులు పీసపాటి శ్రీనివాసచార్యులు, రామానుజాచార్యులు దగ్గరుండి పూజలు నిర్వహించారు

## ప్రతి ఒక్కరికీ గుడ్ సమరిటన్ లా గురించి అవగాహన ఉండాలి



నెల్లిమర్ల, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్:

ప్రతి ఒక్కరికీ గుడ్ సమరిటన్ లా గురించి అవగాహన ఉండాలని ఉప రవాణా కమిషనర్ డి మణికుమార్ చెప్పారు. నెల్లిమర్ల మిమ్స్ లో గురువారం జాతీయ రోడ్డు భద్రత అవగాహనా సదస్సు నిర్వహించారు. సదస్సులో మణి కుమార్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ ప్రయివేటు ఆసుపత్రులలో గుడ్ సమరిటన్ లా గురించి ఒక చార్ట్ ను ప్రచురించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలని కోరారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీటు బెల్టు ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. కార్యక్రమంలో మిమ్స్ డీన్ డాక్టర్ సిహెచ్ లక్ష్మి కుమార్, సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, మెడికల్ ఆఫీషర్ డాక్టర్ రఘురాం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## దొడ్డవరంలో ఎన్ఆర్ఈజీఎస్ పనులకు ఆడిట్ జరగలేదన్నది అవాస్తవం

### -ఉపాధి హామీ కూలీలు ప్రకటన





కొయ్యూరు ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్:

కొయ్యూరు మండలం దొడ్డవరం గ్రామంలో ఉపాధి హామీ పనులకు సంబంధించి మూడు సంవత్సరాలుగా ఎటువంటి ఆడిట్ జరగలేదని ప్రకటన చేయటం లో ఎటువంటి నిజం లేదని ఉపాధి పనులలో వీఆర్పీ జుర్రా సత్యనారాయణ అవినీతికి పాల్పడినట్లు కలెక్టర్కు ఫిర్యాదు చేశారని దీనిపై గ్రామంలో ఏపీ డి విచారణ చేపట్టడం జరిగిందని చేస్తున్న ఆరోపణలో ఎటువంటి వాస్తవం లేదని మర్రివాడ పంచాయతీ దొడ్డవరం గ్రామానికి చెందిన ఎన్ఆర్ఈజీఎస్ ఉపాధి కూలీలు గడతూరి సాయి జనుమూరి శ్రీను మడపల వెంకటేష్ సాగిన రమ్య వెండికొండ సూర్యనారాయణ మడపల నూకరాజు చెదల నడిపఅబ్బాయి కాకూరి రాజబాబు తుబెసింహాద్రి సాగిన సావిత్రి మురళ సత్యవతి తెలియజేశారు.

## ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకాన్ని వినియోగించుకోవాలి. విద్యుత్తు

### -వినియోగదారుల అవగాహనలో ఎంపీడీవో సాల్మన్ రాజు, ఏ ఈ రవికుమార్.



గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 6 (మేజర్ న్యూస్).

కేంద్ర ప్రభుత్వం విద్యుత్తు వినియోగాన్ని దృష్టిలో పెట్టుకొని 40% సబ్సిడీతో సోలార్ తో నడిచే ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఎంపీడీవో ఎస్.సాల్మన్ రాజు, మండల విద్యుత్ శాఖ ఏఈ తోయక రవికుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ప్రధానమంత్రి సూర్యగ్రహ పథకం గురించి పలువురి అవగాహన పరిచారు. సోలార్ పథకంలో ప్రతి ఒక్కరూ తమకు అవసరమనుకున్న విద్యుత్తును పొదుపు చేసుకున్నందుకు ఈ పథకంలో చేరితే బ్యాంకులో రుణాలను అందిస్తాయని అన్నారు. జల విద్యుత్తు ఉత్పత్తి ప్రస్తుత రోజుల్లో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండడం లేదని,ఈమేరకు వినియోగదారులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు ఈ మేరకు విద్యుత్ వినియోగదారులు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు సోలార్ సిస్టం ప్రధానమంత్రి సూర్య గారు యోజన పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఒక కిలోవాటు సోలార్ విద్యుత్తు ఏర్పాటుకు ప్రభుత్వ 30 వేలు చెప్పన్నా రాగితే అందిస్తుందని అన్నారు. అలాగే రెండు కిలోమీటర్లు విద్యుత్తు ఉత్పత్తికి కేంద్ర ప్రభుత్వం 60000 రూపాయలు సబ్సిడీ అందిస్తుందని, మూడు కిలోమీటర్ల సోలార్ విద్యుత్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం 78,000 రాయితీ అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది వెంకటరమణ తదితరులు ఉన్నారు.

## సెంచూరియన్ లో బయోవియా డిస్కవరీ వర్క్ షాప్



నెల్లిమర్ల, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్:

సెంచూరియన్ విశ్వవిద్యాలయం లో బయోవియా డిస్కవరీ స్టూడియో ఆధారిత హ్యాండ్స్-ఆన్ వర్క్ షాప్ గురువారం ప్రారంభమైంది. కంప్యూటర్ సైన్స్ అండ్ బయోసైన్సెస్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ వర్క్ షాప్ కు ముఖ్య అతిథిగా రిసోర్స్ పర్సన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ భీష్మ నారాయణ రథ్ డ్రగ్ డిస్కవరీ, లైగాండ్-టార్గెట్ ఇంటరాక్షన్ మరియు డాకింగ్ ప్రక్రియను ప్రాక్టికల్ డెమోతో ప్రదర్శించారు. విభాగాదిపతి డాక్టర్ పోలాకి సుమన్ ప్రారంభించారు. డీన్ డాక్టర్ సన్నీ డియాల్ డ్రగ్ డిస్కవరీ, బయోఇన్ఫర్మేటిక్స్ మరియు కంప్యూటేషనల్ బయోలాజీ రంగాలలో ఉద్యోగ అవకాశాల గురించి వివరించారు. డాక్టర్ నాగజోగయ్య, డాక్టర్ కోస్తవ, గౌరీ శంకర్ తో పాటు బి టెక్, బి. ఫార్మసీ, ఎమ్మెస్సీ ఫోరెన్సిక్ సైన్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

## రాచపేట స్కూలును సందర్శించిన ఎంఈఓ ధర్మ శ్రీను.



మెరకముడిదాం ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్.

మండలంలోని రాచపేట యంపియుపి స్కూలును ఎంఈఓ2 ధర్మ శ్రీను గురువారం సందర్శించారు. మధ్యాహ్నం భోజన పథకంలో ఆహారము నాణ్యత లేదని వచ్చిన ఫిర్యాదు మేరకు రాచపేట యంపియుపి స్కూలును సందర్శించినట్లు ఎంఈఓ ధర్మ శ్రీను తెలిపారు. అనంతరం వంటకాలను పరిశీలించి నిర్వాహకులకు, ఉపాధ్యాయులకు పలు సూచనలు, సలహాలను అందించారు. అనంతరం పేరెంట్స్ కమిటీని సమావేశపరిచి వారి బాధ్యతలను గుర్తు చేశారు. రుచికరమైన భోజనం వండించి పిల్లలకి అందించాలని వారికి తెలియజేశారు.

## బాల్యవివాహాల నియంత్రణకు శ్రద్ధ తీసుకోవాలి

### -వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా ఎస్పీ

పార్వతీపురం రూరల్ ఫిబ్రవరి 6 (మేజర్ న్యూస్):



బాల్య వివాహాలు క్షేత్రస్థాయిలో ఎక్కడ జరగకుండా మరింత పటిష్టంగా పోలీస్ వ్యవస్థ పని చేయాలని అలాగే ఐసిడిఎస్ సమన్వయంతో ముందుకు వెళ్లాలని జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి అన్నారు. ఇందుకు సంబంధించి గురువారం ఐసిడిఎస్ పిడి ఆధ్వర్యంలో స్థానిక ఎస్పీ కార్యాలయంలో కరపత్రాలను విడుదల చేశారు. భేటీ బచావో.. బేటి పడావో అన్న నినాదంతో కేంద్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందని అదేవిధంగా బాల్యవివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎస్పి సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రూరల్ ఎస్సై సంతోషి తన సిబ్బందితోపాటు సచివాలయ మహిళా పోలీసులతో పాల్గొన్నారు. బాలికలు ఉన్నత విద్యలు అభ్యసించి ఉన్నత చక్రాలు అందుకోవాలని చిన్నతనంతో వివాహ బంధాలు చట్టరీత్యా నేరం అవుతాయని తెలిపారు.

## బోర్లకు మరమ్మతులు చేపట్టిన సర్పంచ్ గౌరీ శంకర్రావు.

గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 6 (మేజర్ న్యూస్)



రానున్న మండువేసవిని దృష్టిలో ఉంచుకొని గుమ్మలక్ష్మీపురం గ్రామంలో పాడైన బోర్లకు మరమ్మత్తులు చేపడుతున్నట్లు సర్పంచి బొత్తాడ గౌరీ శంకర్రావు తెలిపారు. ఇందులో భాగంగా గురువారం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణంలో పాడైన త్రాగునీటి బోరుకు మరమ్మతులు చేపట్టారు. మరోవైపు రక్షిత నీరు ప్రజలకు పుష్కలంగా అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వీధుల్లో ఎక్కడైనా బోర్లు పాడైతే తమకు సమాచారం అందించాలని కోరారు. గ్రామంలో విద్యుత్ దీపాలు, పారిశుధ్య కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు.

## ఉపాధి హామీ పనులు పరిశీలించిన ఎంపీడీవో రమేష్.

గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 6 (మేజర్ న్యూస్).



జియమ్మ వలస మండలంలోని పెదబుడ్డిడి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపిడిఒ శంభంగి రమేష్ ఆకస్మిక సందర్శన చేశారు. గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులకు సంబంధించి పనుల వద్దకు వెళ్లి మస్టర్లను పరిశీలించిన అనంతరం ఆయన వేతన దారులను ఉద్దేశించి మాట్లాడుతూ, సమయ పాలన ప్రతి ఒక్కరూ పాటించి సకాలానికి పని ప్రదేశానికి చేరుకుని చేసిన పనికి తగ్గ వేతనాన్ని పొందాలని, ఒకరి పేరుకు బదులుగా మరొకరు వచ్చినట్లయితే వారి జాబు కార్డులను తొలగించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈయన వెంట గ్రామ ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు వావిలపల్లి వరహాల నాయుడు తదితరులు పాల్గొన్నారు.ఉపాధి హామీ వేతనదారులతో మాట్లాడుతున్న ఎంపిడిఒ రమేష్.

## ఎమ్మెల్సీ ఎన్నికలలో గాదె కు పండిత్ పరిషత్ మద్దతు



**భీమునిపట్నం, ఫిబ్రవరి 06, మేజర్ న్యూస్ :**
గురువారం జరిగిన రాష్ట్రీయ ఉపాధ్యాయ పండితు పరిషత్ సమావేశంలో త్వరలో జరగబోయే ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయుచున్న గాదె శ్రీనివాస నాయుడుకు రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ సంపూర్ణ మద్దతు ప్రకటించడం ప్రకటించిందని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వై. దయానంద్, టీ.ఎస్ .వి ప్రసాదరావు తెలిపారు. జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాల తరపున పండిత పరిషత్ సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరిగినదని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి టి ఎస్ వి ప్రసాద్ రావు మాట్లాడుతూ జిల్లాలో ఉన్నటువంటి ప్రభుత్వ , పురపాలక, జిల్లా పరిషత్ యాజమాన్యాల్లో పనిచేస్తున్నటువంటి తెలుగు, హిందీ పండితులు పక్షాన రాబోయే ఎన్నికల్లో పోటీ చేస్తున్న గాదె శ్రీనివాసులు నాయుడుకు మద్దతు ప్రకటిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో పిఆర్టియు కామన్ జిల్లా అధ్యక్షులు జి. గోపీనాథ్ మాట్లాడుతూ సరైన సమయంలో తగిన నిర్ణయం తీసుకున్న రాష్ట్రీయ ఉపాధ్యాయ పండితు పరిషత్తు కు, మరియు పాఠశాలలో పనిచేస్తున్నటువంటి తెలుగు,హిందీ పండితులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో పండిత్ పరిషత్ తరపున రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భవాని శంకర్, జిల్లా సభ్యులు టీవీ రమణ, రాజేశ్వరి, ఫాతిమా, కమల , తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా భీమిలి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఫేర్వెల్





**భీమునిపట్నం, ఫిబ్రవరి 06, మేజర్ న్యూస్ :**
జీవీఎంసీ 3వ వార్డు భీమునిపట్నం, గొల్లల పాలెం లో ఉన్న కస్తూరీబా గాంధీ బాలికల విద్యాలయంలో ఫేర్వెల్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సమగ్ర శిక్షా అడిషనల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ డాక్టర్.జె . చంద్ర శేఖర్ రావు మాట్లాడుతూ విద్యార్థి దశ జీవితంలో చాలా విలువైనది, తిరిగిరానిది. కర్తవ్యం, క్రమశిక్షణ,నియమ నిబంధనలు లేని జీవితం వ్యర్థం కాబట్టి ప్రతీ ఒక్కరూ మంచి ప్రవర్తన కలిగి టార్గెట్ పెట్టుకుని ప్లాన్ చేసుకుని దానిని ఆచరించాలి. అప్పుడు జీవితం విక్టరీ లా కాకుండా హిస్టరీ లా ఉంటుంది. సైన్సుని నిజ జీవితానికి అన్వయించు కోవాలి. ఇన్నోవేటివ్ గా ఆలోచించాలి, ప్రతీ దానిని పరిశీలించాలి అని చెబుతూ అబ్దుల్ కలామ్ గారి జీవితాన్ని ఉదాహరణగా చెప్పి విద్యార్థినుల కు ప్రేరణ కల్గించే స్పీచ్ ఇచ్చారు. జి. సి. డి. ఓ. డా. కలీషా బేగం మాట్లాడుతూ విద్య యొక్క ఆవశ్యకతను తెలియజేసే భర్తృహరి గారి పద్యాన్ని పాడి వినిపించారు. ఇక్కడ నుండి %ు%తీసుకువెళ్ళే సర్టిఫికెట్ మంచి మెమోరిబుల్ గా ఉండాలని, పరీక్షలకు మంచిగా సిద్ధపడి 100 శాతం రిజల్ట్ , ఐఐటీ లు తీసుకురావాలని సూచించారు. ఎస్. ఏం. సి.చైర్మన్ కుమార్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని,10వ తరగతి లో మంచి రిజల్ట్ వచ్చిన వారికి ప్రైజ్ లు ఇస్తామని చెప్పారు. విద్యార్థినులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీమతి గంగకుమారి, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## వైసిపి ఎలమంచిలి నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు



**మునగపాక ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్**
మండల కేంద్రమైన మునగపాక మండలానికి చెందిన వివిధ గ్రామాల వైసీపీ నాయకులకు , నియోజకవర్గ అనుబంధం విభాగ అధ్యక్షులు నియమిస్తున్నట్లు రాష్ట్ర వైసీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు, బీసీ సెల్ అధ్యక్షునిగా బొడ్డేడ చల్లయ్య నాయుడు, ఎస్సీ సెల్ అధ్యక్షునిగా మంద రాము, వైయస్సార్ టి యు సి అధ్యక్షునిగా సుందరపు నీలకంఠ స్వామి తాతాజీ, అంగన్వాడి విభాగం అధ్యక్షునిగా పల్లెల సూర్యప్రకాశరావు, సోషల్ మీడియా పోలవరపు రమణ ప్రసాద్, ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షుడిగా పిట్టా చినమంగారెడ్డి, కల్చరల్ వింగ్ అధ్యక్షునిగా మల్ల బాపు నాయుడు, నియమిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు, వీరిని మాజీ శాసనసభ్యులు యు వి రమణ మూర్తి రాజు, జడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, తదితరులు అభినందించారు

## కేర్ లో రోబోటిక్ సాయంతో మోకాలి మార్పిడి విజయవంతం

**ఆరిలోవ, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్**



తీవ్రమైన మోకాలి ఆర్థరైటిస్తో బాధపడుతున్న 50 ఏళ్ల కనకదుర్గ అనే రోగికి విశాఖ , ఆరిలోవ హెల్త్ సిటీలో ఉన్న కేర్ హాస్పిటల్ లోని సర్జన్లు రోబోటిక్ సహాయంతో మోకాలి మార్పిడిని విజయవంతంగా నిర్వహించినట్లు గురువారం హాస్పటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైద్యులు తెలిపారు. ఆర్థోపెడిక్, రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్. రవి చంద్ర వట్టిపల్లి ఈ ప్రక్రియ గురించి మాట్లాడుతూ, "ఇది కీళ్ళ శస్త్రచికిత్సలో గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. రోబోటిక్ టెక్నాలజీ సాయం ఉపయోగించడం ద్వారా మేము విజయవంతంగా సాధించాము. సాంప్రదాయిక దశల ప్రక్రియల పరిమితులు రోబోటిక్స్ అందించే ఖచ్చితత్వం, వ్యక్తిగతీకరణ మాకు రోగి యొక్క ప్రత్యేకమైన అనాటమీకి శస్త్రచికిత్స, సరైన అమరిక, మెరుగైన కార్యాచరణ మరియు వేగవంతమైన రికవరీని నిర్ధారిస్తుంది."బలహీనపరిచే మోకాలి నొప్పి, పరిమిత కదలికలతో బాధపడుతున్న రోగి ఇప్పుడు కోలుకునే మార్గంలో ఉన్నారు. త్వరలో పూర్తి పనితీరును తిరిగి పొందగలరు. కేర్ హాస్పిటల్స్ పేషెంట్ ఫలితాలను మెరుగుపరచడానికి ,ఆరోగ్య సంరక్షణలో కొత్త బెంచ్ మార్క్ ను సెట్ చేయడానికి అత్యాధునిక సాంకేతికతను అవలంబించడంలో ముందుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేర్ ఆసుపత్రి వైద్య నిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మునగపాక మండలంలో ఈ పంట నమోదు



**మునగపాక ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్**
మండలంలో వాడ్రపల్లి, గంటవానిపాలెం, మునగపాక గ్రామాలలో రబీలో వేసుకున్న ప్రతి రైతు పంట నమోదు చేయించుకోవాలని అనకాపల్లి వ్యవసాయ సహాయ సంచాలకులు ఏడి రామారావు అన్నారు, ప్రతి సచివాలయంలో విలేజ్ అగ్రికల్చరల్ అసిస్టెంట్ అధికారిని అందుబాటులో ఉంటారని ఫిబ్రవరి 15 లోపు ఈ పంట నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారిని సిహెచ్ జోష్నకుమారి తెలిపారు, ఏ ఈ ఓ లక్ష్మి, రవిరాజ్, వి ఏ ఏ సింధు, మాధవి, వీహెచ్ఏ తులసి, రైతులు పాల్గొన్నారు

# వృద్ధుడు అదృశ్యం



**బాడంగి, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్:**
మండలంలోని గజరాయుని వలస గ్రామానికి చెందిన సుమారుగా 80 సంవత్సరాలు వయసుగల వ్యక్తి దాసరి సత్యం ఈనెల 5వ తేదీన సుమారు గా ఉదయం 11 గంటలకు ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి చేరుకోలేదని గ్రామంలో నా మరియు తెలిసిన బంధువులను ఫోన్ ద్వారా అడిగి తెలుసుకున్నప్పటికీ ఆచూకీ లేకపోవడం తో ఆయన కుమారుడు దాసరి రమణారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై జె తారకేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## ఇల్లు పన్నులు వసూళ్లు ముమ్మరం

**రామభద్రపురం మేజర్. న్యూస్**



మండల కేంద్రంలో మేజర్ పంచాయతీలోఇల్లు పన్నులు ముమ్మరంగా చేపడుతున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అలికాని శ్రీనివాసరావు తెలిపారు మండల అభివృద్ధి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటివరకు రెండు లక్షలు డిమాండ్ ఉన్నదని మార్చి నెలాఖరులోగా పూర్తి చేయడానికి లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు దీనికోసం విష్కృతకంగా ప్రసారం చేస్తున్నట్లు తెలిపారు గాడువులోగా ప్రతి ఒక్కరు ఇల్లు పన్ను కట్టాలని తెలిపారు అయితే మేజర్ పంచాయతీలో బిల్లు కలెక్టర్ లేకపోవడంతో వసూళ్లు ఆలస్యం అవుతుందని తెలిపారు

## మద్యం షాపులు దరఖాస్తు గడువు పెంపు



**సీతానగరం ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్ .**
పార్వతీపురం మన్యం జిల్లా పరిధిలోని కల్లుగీత ఉపకులాలకు కేటాయించబడిన మద్యం షాపులు దరఖాస్తు గడువు ఐదవ తేదీ నుండి 8వ తేదీ వరకు ప్రభుత్వం పొడిగించిందని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ డి.పద్మావతి తెలిపారు . హౌత్సాహకవంతులైన దరఖాస్తుదారులు ఎవరైనా ఎనిమిదో తారీకు వరకు దరఖాస్తు చేసుకోవచ్చు అని , 10 వ తారీఖున లాటరీ ద్వారా షాపు కేటాయించబడును అని పత్రిక ప్రకటనలో తెలియజేశారు.

## ఆర్టీసీ యాజమాన్యం వేధింపులకు దళిత డ్రైవర్ ఆత్మహత్యాయత్నం

### - వీరిపై చర్యలు చేపట్టకపోతే దీక్ష చేపడుతాం

### - పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన కుటుంబ సభ్యులు

**ఆరిలోవ, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్**
విశాఖ వాల్తేరు ఆర్టీసీ డిపోలో యాజమాన్యం ఎన్ఎంయు నాయకులతో కుమ్మక్కై దళిత డ్రైవర్ వేధింపులకు గురిచేయడంతో ఆత్మహత్య కు పాల్పడ్డాడు. పెదవాల్తేరు ఆర్టీసీ డ్రైవర్ ఎంవీ రావు ఆత్మహత్యకు పాల్పడినట్టు భీమిలి పోలీసులకు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. ఎన్ఎంయూ నాయకులతో కుమ్మక్కై అయిన ఆర్టీసీ అధికారులు వ్యక్తిగత దూషణల దాష్టికంతో ఆయన ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ప్రస్తుతం చావుబతుకుల మధ్య కొట్టు మిట్టాడుతు న్నాడని కుటుంబ సభ్యులు భీమిలి పోలీస్ స్టేషన్లో సెక్రటరీ వసంతరావు, చార్ట్ కంట్రోలర్ ప్రసాద్ పై యాజమాన్యం వేధింపులే కారణమంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎన్నిసార్లు అసిస్టెంట్ మేనేజర్ , డిపో మేనేజర్లకు బాధితుడు ఫిర్యాదులు చేసిన పట్టించుకో లేదని తెలిపారు. గుట్టుచప్పుడు కాకుండా ఈ కేసుమాఫీచేయడానికి మేనేజ్మెంట్ ప్రయత్నంచేస్తుందన్నారు. గతంలో సింహాచలం డిపోలో జరిగిన దుర్ఘటన మరువక ముందే ఈ ఘటన, విషయం తెలుసుకొని మేనేజ్మెంట్పై యుద్ధ సన్నాహాలకి సిద్ధమైన యూని యన్లు జాతీయ ఎస్సీ కమిషను, పోలీస్ కమిషనర్ కు, మానవ హక్కుల సంఘానికి, లోకాయుక్తకు ఫిర్యాదు చేయడానికి సిద్ధ పడుతున్నారు. వేధింపులకు గురిచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని రీజనల్ మేనేజర్ పిర్యాదుచేశారు. వీరిపై చర్యలు తీసుకోలేని ఎడల తీవ్ర స్థాయిలో ప్రజాసంఘాలను సైతం కలుపుకొని ఉద్యమం చేపడతామని, ఆమరణ నిరాహార దీక్షకు సైతం సిద్ధమని తెలియజేశారు. పోలీసులు దర్యాప్తుచేయాలని కోరారు.

## 8తేదీన కొండకేంగవ దేవుడు బాబు యాత్ర

**రామభద్రపురం.మేజర్ న్యూస్**



మండల పరిధిలో ఈనెల ఎనిమిదో తేదీన కొండకె %శీ%గు వ దేవుడు బాబు యాత్ర నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ కంచుపల్లి సుజాత తెలిపారు ప్రతిఏట భీష్మఏకాదశి రోజున దేవుడు బాబుకు పూజలు అభిషేకాలు ఘనంగా నిర్వహిస్తారు సాయంత్రం నాలుగు గంటలకు దేవుని నాయ ను పల్లకిలో ఊరేగిస్తూ భజన కార్యక్రమాలు కోలాటాలు తప్పిట గుళ్ళు సంస్కృతి కార్యక్రమం నిర్వహిస్తారు ఈ యాత్రకు చుట్టుపక్క గ్రామాల నుండి కాకుండా రాజమండ్రి విశాఖపట్నం ఒరిస్సా నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారురాత్రి పది గంటలకు జానకి రావు ట్రూపు వారిచే రేలారే రేలారే సంస్కృత కార్యక్రమం నిర్వహిస్తారు మారసట రోజు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు ఈ కార్యక్రమం గ్రామ పెద్దలు ప్రజల యావన్మందిపాల్గొంటారు

## ఉద్దాన ప్రాంత అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం.

### -పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష.



**పలాస,ఫిబ్రవరి 06,మేజర్ న్యూస్.**
పలాస నియోజకవర్గంలో గల ఉద్దాన ప్రాంతంతో పాటు మారుమూల ప్రాంతాలు సైతం అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష స్పష్టం చేశారు.వజ్రపుకొత్తూరు మండలం నౌపడ జంక్షన్ నుండి పూండి మీదుగా బెండి గేటు జంక్షన్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి గత ఏడాది డిసెంబర్ నెలలో కేంద్ర మంత్రి నితిన్ ఘట్కర్ కు కింజరాపు రామ్మోహన్ నాయుడు సహకారంతో ఢిల్లీలో వినతి పత్రాన్ని ఎమ్మెల్యే శిరీష, తెదేపా పలాస నియోజవర్గ సమన్వయకర్త వై వెంకన్న చౌదరి అందజేశారు.ఈ సందర్భంగా వజ్రపుకొత్తూరు మాజీ ఎంపీపీ గొరకల వసంత స్వామి, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ ఈశ్వర రావు,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కర్ని. రమణ, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గోవిందు పాపారావు, టిడిపి నాయకులు దున్న షణ్ముఖరావు, చింత నారాయణ, దుర్రి నారాయణస్వామి, గర్తం గణేష్ తదితరులు మాట్లాడుతూ నౌపడా జంక్షన్ నుండి పూండి మీదుగా బెండిగేట్ జంక్షన్ వరకు డబల్ రోడ్డుకు 47 కోట్ల 50 లక్షలు మంజూరు కోసం ఎమ్మెల్యే శిరీష కృషి మరువలేనిదని, స్వాతంత్ర వచ్చినప్పటినుండి అభివృద్ధికి నోచుకోని ఈ ఉద్దానం ప్రాంతానికి డబల్ రోడ్డు చాలా ఉపయోగకరం అని, గతంలో చిన్న రోడ్లు వల్ల ఎంతోమంది ప్రమాదాలు జరిగి ఇబ్బందులు పడ్డారని అన్నారు.నేడు నూతన రోడ్డు మంజూరు అవ్వటం వలన ఈ ప్రాంత ప్రజల తరపున శాసనసభ్యులు గౌతు శిరీష కు ధన్యవాదాలు తెలిపారు.అదే విధంగా కింజరాపు అచ్చెన్నాయుడు, కింజరాపు.రామ్మోహన్ నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రారంభమైన వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ ప్రతిష్ట.



**కోటపాడు ఫిబ్రవరి 6 (మేజర్ న్యూస్)**
శ్రీ విజయ గణపతి నగరేశ్వర సహిత వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ శిఖరా మరియు విగ్రహా ప్రతిష్ట కార్యక్రమం గురువారం భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. మండల వాసవి క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో తొలి రోజు గణపతి పూజ యాగశాల ప్రవేశం హెూమములు జరిగాయి శుక్రవారం క్షీరాధివాసము చండీ హెూమము చివరి రోజు శనివారం ఆలయ శిఖర కలశ ప్రతిష్ట కుంభ బలిహరణ విగ్రహా ప్రతిష్ట కార్యక్రమం జరుగుతుంది.అదే రోజు అన్నదానం కూడా నిర్వహిస్తున్నారు. పురోహితులు గోరుగొంతు రమేష్ బాబు ఆధ్వర్యంలో పూజలు హెూమాలు జరుగుతున్నాయి.

## నక్కపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



**నక్కపల్లి ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్:**
జిల్లా ఎస్పీతుహిన్ సిన్హా గురువారం నక్కపల్లి సర్కిల్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ కు వచ్చిన ఆయన పరిసరాలను పరిశీలించి స్టేషన్ సిబ్బందితో కొంతసేపు మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేయాలని ఎక్కడా ఎటువంటి పరిస్థితులకు లోను అవకుండా చూసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని అందుకు అవసరమైన అవగాహనను ప్రతి ఒక్కరిలో కల్పించే విధంగా ప్రయత్నించాలని సిబ్బందికి తెలియజేశారు. హైవే మొబైల్ సిబ్బందితో మాట్లాడి పలు సూచనలు చేశారు. అనంతరం నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించి గతం కంటే ప్రస్తుతం నేరాలు తగ్గిన పరిస్థితిని పరిశీలించిన ఆయన సీఐ కుమారస్వామి తో పాటు ఎస్సై సన్నీ బాబు ,సిబ్బంది పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. గంజాయి సంబంధించిన కేసులను క్షుణ్ణంగా పరిశీలించి ప్రత్యేక నిఘాతో జాతీయ రహదారిపై పని చేయాలని ఆదేశించారు ఎస్ రాయవరం సిఐ ఎల్ రామకృష్ణ ఉన్నారు.

## ఉత్తమ ఫలితాలు కోసం విద్యార్థులను దత్తత తీసుకున్న ఉపాధ్యాయులు

**రావికమతం ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్ :**



ఏడది 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాల కోసం కొత్తకోట హై స్కూల్ విద్యార్థులను ఉపాధ్యాయులు దత్తత తీసుకున్నారు. ఇప్పటికే సిలబస్ పూర్తి కాగా పాఠశాలలో రివిజన్ కోసం సమయాన్ని కేటాయించారు. సెలవు రోజుల్లో కూడా రివిజన్ కొనసాగుతుంది. మరొక అడుగు ముందుకేసి ఒక్కొక్క ఉపాధ్యాయుడు ఆరుగురు విద్యార్థులను దత్తత తీసుకున్నారు. పాఠశాల అనంతరం ఉపాధ్యాయులు దత్తత తీసుకున్న విద్యార్థులు ఇళ్లకు వెళ్లి ప్రత్యేక తర్ఫీదు ఇస్తున్నారు. శతశాతం ఉత్తీర్ణతతో పాటు ఎక్కువ మార్కులు సాధించే దిశగా విద్యార్థులు ను తీర్చిదిద్దడమే లక్ష్యంగా తీసుకున్నామని ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు తెలిపారు . జాబ్ చార్టులో లేనప్పటికీ విశ్రాంతి తీసుకోవలసిన సమయాన్ని కూడా విద్యార్థులకు శిక్షణ కు వెచ్చించడం పట్ల సహచర ఉపాధ్యాయులు అందరికీ ప్రధానోపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

# వడ్డాది ఎన్.టి.ఎస్ ప్రవేట్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని పట్ల లెక్కల టీచర్ గంగా ప్రసాద్ అసభ్యకర ప్రవర్తన

## - టీచర్ గంగా ప్రసాద్ చితకోట్టిన గ్రామస్తులు - టీచర్ కి దేహశుద్ధి... అనకాపల్లి డి.ఈ.వో విచారణ - నిందితుడిని తక్షణమే అరెస్టు చేయాలి - హెూంమంత్రి అనిత - ప్రసాద్ పై ఫోక్సో కేసు నమోదు చేసి నిందితుడిని కోర్టులో హాజరుపరుచుతున్నట్లు ఎస్.ఐ శ్రీనివాసరావు తెలిపారు.






**బుచ్చయ్యపేట, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్ :-**

వడ్డాది ఎన్టిఎస్ ప్రవేట్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని పట్ల లెక్కల టీచర్ గంగా ప్రసాద్ అసభ్యంగా ప్రవర్తించడం సభ్య సమాజం తలదించుకునేలా చేసింది. ఈ ఘటన సంచలనం సృష్టించింది. విద్యార్థుల తల్లిదండ్రులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఎన్టిఎస్ స్కూల్లో జరిగిన ఈ ఘటనతో విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళనలు చెందుతున్నారు. తమ పిల్లలను సంబంధిత ఎన్టిఎస్ స్కూలుకు పంపించేందుకు భయపడుతున్నారు. స్కూల్లో చిన్నారులకు భద్రత కల్పించ లేనందుకు ఎన్టిఎస్ స్కూల్ యాజమాన్యంపై తల్లిదండ్రులు మండిపడుతున్నారు. ప్రైవేటు పాఠశాలలో అర్హత లేని వారిని ఉపాధ్యాయులుగా నియమిస్తుండడంతోనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని పలువురు ఆందోళన చెందుతున్నారు. స్కూల్ ముగిసిన తర్వాత ట్యూషన్లు నిర్వహిస్తున్న పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైవేటు స్కూల్ల పై విద్యాశాఖ ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ప్రైవేటు పాఠశాలలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు.



వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు యాజమాన్యంకి పిల్లల భద్రతపై శ్రద్ధ లేదన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా నిందితులుని శిక్షించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ ఘటనపై జిల్లా డీఈవో జి అప్పారావు నాయుడు విచారణ చేపట్టారు. ఘటన జరిగిన వడ్డాది ఎన్టీఆర్ స్కూలు ను గురువారం ఆయన సందర్శించారు. స్కూల్ కరస్పాండెంట్ రామరాజు, బాలిక తల్లిదండ్రులు, బుచ్చయ్యపేట ఎస్సై శ్రీనివాసరావు కలిసి ఉపాధ్యాయ సిబ్బందిని విచారించారు. అలాగే ఈ విషయం తెలుసుకున్న హెూంమంత్రి అనిత స్పందించి నిందితుడిని వెంటనే అరెస్టు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. విద్యాబుద్ధులు చెప్పే వృత్తిలో ఉన్న వ్యక్తి ఈ విధంగా ప్రవర్తించడం సిగ్గుచేటు అని అన్నారు. అలాగే నిందితుడు గంగా ప్రసాద్ పై ఫోక్సో కేసు నమోదు చేసి నిందితుడిని కోర్టులో హాజరుపరుచుతున్నట్లు ఎస్.ఐ శ్రీనివాసరావు తెలిపారు

# డ్రగ్స్ పట్ల విద్యార్థులకు అవగాహన అవసరం



**చీపురుపల్లి ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్:**

డ్రగ్స్ పట్ల విద్యార్థులకు అవగాహన అవసరమని ఎస్ఐ ఎల్ దామోదర్ రావు అన్నారు. పట్టణంలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకులం, ప్రైవేట్ జూనియర్ కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సు బాగంగా సంకల్పం వాహనం ద్వారా వీడియో మాధ్యమాల ద్వారా గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ కలిగి ఉండటం వలన కలిగే ఆరోగ్య సమస్యలు, జీవనవిధానం పై కలిగి ప్రభావాలు వంటి అంశాలను వివరించారు. సైబర్ క్రైమ్ బారిన పడకుండా, రోడ్డు పై ప్రయాణించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమాజంలో వృద్ధులు, మహిళలను, చిన్నపిల్లలను ఏవిధంగా గౌరవించాలో తదితర విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాల్ రాణిశ్రీ , ఎన్ వి ఎస్ ప్రసాద్, ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

# వచ్చే ఏడాది ఉత్సవాల నాటికి ధర్మకర్త గా నేనే వస్తా...

## - మాజీ పి.ఎ.సి.ఎస్ అధ్యక్షుడు దొండా సన్యాసిరావు



**బుచ్చయ్యపేట, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్:-**

వడ్డాది లో వచ్చే ఏడాది ఉత్సవాల నాటికి వడ్డాది వెంకటేశ్వర స్వామి ఆలయ వంశపారంపర్య ధర్మకర్తగా తానే వస్తానని పిఏసిఎస్ మాజీ అధ్యక్షుడు దొండా సన్యాసిరావు అన్నారు. గురువారం ఆయన బంగారు మెట్టలో విలేకరులతో మాట్లాడారు. తమ కుటుంబ సభ్యుడైన ప్రస్తుత చైర్మన్ దొండా కన్నబాబు ఉత్సవాల నిర్వహణలో విఫలమయ్యారన్నారు. తన సోదరుడిపై వ్యక్తిగత ద్వేషం లేదన్నారు. కేవలం ఆలయం అభివృద్ధి చెందాలని ఉద్దేశం అన్నారు. తన తండ్రి దొండా వెంకటరమణ, వారి తండ్రి శ్రీరామ్మూర్తి, వారి సోదరుడు దొరబాబుల హయాంలో వడ్డాది వెంకన్న ఉత్సవాలు ఎంతో వైభవంగా జరిగాయన్నారు. వంశపారంపర్య ధర్మకర్తగా పనిచేసే అవకాశం హక్కు తనకు కూడా ఉందన్నారు. వచ్చే ఏడాది ఉత్సవాలనాటికి ధర్మకర్తగా తన పేరిట ప్రభుత్వం నుండి ఉత్తర్వులు తెచ్చుకుంటానన్నారు. దమ్ముంటే అడ్డుకోవాలని కన్నబాబుకి సవాల్ విసిరారు. అదేవిధంగా ఆలయంలో జరిగే అక్రమాలపై రాష్ట్ర దేవాదాయ కమిషనర్ కు ఫిర్యాదు చేస్తామన్నారు. దొండా కన్నబాబు తమ జనసేన పార్టీలో చేరడం వలన పార్టీకి ఎటువంటి ఉపయోగం లేదని అన్నారు. గోవడ సాగసు చైర్మన్ గా చేసిన దొండా కన్నబాబు ఎంపీటీసీగా ఓడిపోయారని గుర్తు చేశారు. స్థానిక ఎన్నికల్లో ఓడిపోయారని గుర్తు చేశారు ఆయనకు నిజంగా సత్తా ఉంటే వారి కుమారులను రాజకీయాలలోకి తీసుకొచ్చి స్థానిక ఎన్నికల్లో పోటీ చేయించి గెలిపించుకోవాలన్నారు. వారి కుమారులు రాజకీయాల్లోకి వస్తే తాము స్వాగతిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు కుబిరెడ్డి వెంకట్రావు వీర్ల సురేష పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**చీపురుపల్లి ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్:**



రెండు వాహనాలు ఒకదాని వెనుక ఒకటి వస్తున్న సమయంలో ముందు వాహన దారుడు సడన్ బ్రేక్ వేయడంతో వెనకనుంచి వస్తున్న ద్విచక్ర వాహన దారుడు ముందు వాహనాన్ని డీ కొన్న ప్రమాదంలో ద్విచక్ర వాహన దారుడు మృతి చెందాడు. ట్రాక్టర్ బుల్డోజెర్, ద్విచక్ర వాహనం ఒకే డైరెక్షన్ లో వచ్చి ఢి కొనడంతో ద్విచక్ర వాహన దారుడు మండలంలోని విజయరాంపురం గ్రామానికి చెందిన దాన్నాన శ్రీనివాసరావు (31)అక్కడికక్కే మృతి చెందాడు. బుధవారం రాత్రి సుమారు పది గంటలు సమయంలో చీపురుపల్లి నుంచి గరివిడి వెళ్తుండగా ప్రధాన రహదారి వెంకటేశ్వర స్వామి కోవెల వద్ద ఈ ప్రమాదం చోటుచేసుకుంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ ఎల్ దామోదర్ రావు చెప్పారు.

# సీతం కళాశాల లో "ఏ క్రిటికల్ ఎనాలసిస్ ఆఫ్ యూనియన్ బడ్జెట్ 2025 "




**విజయనగరం టౌన్, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్:**

విజయనగరం గాజులరేగ , సీతం కళాశాల లో "ఏ క్రిటికల్ ఎనాలసిస్ ఆఫ్ యూనియన్ బడ్జెట్ 2025" అనే అంశంపై గురువారం అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చార్టెడ్ అకౌంటెంట్లు ఎమ్.రామా రావు, జీ.మారుతీ రాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ డిగ్రీ (బీ.బీ.ఏ) , పిజి (ఎమ్.బీ.ఏ) విద్యార్థులకు బడ్జెట్ ఆవశ్యకతను, విశ్లేషణ చేయడం ద్వారా భారత దేశ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆదాయం, వ్యయాలు దేశ ఆర్థిక విధానాలను రూపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రత్యేకంగా ఫోర్ ఇంజన్స్ అనే కొత్త అంశం ద్వారా వ్యవసాయం , ఎమ్.ఎస్.ఎమ్.ఈ , ఇన్వెస్ట్మెంట్, ఎక్సోర్ట్స్ వంటి వాటి పై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. యూనియన్ బడ్జెట్ 2025 ఆదాయపు పన్ను మినహాయింపు థ్రెషోల్డ్ను %×చీఖీ% 12 లక్షలకు పెంచడం ద్వారా మధ్య తరగతి ప్రజలకు ప్రయోజనం కలిగించే విధంగా ఉందని అన్నారు. స్టార్టప్స్ , ఇన్కమ్ టాక్స్ , వికసిత్ భారత్ , మేక్ ఇన్ ఇండియా , రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్, మైనింగ్ , రూరల్ డెవలప్మెంట్ , రక్షణ వంటి అనేక రంగాలలో కేటాయించిన నిధులు, వాటి ద్వారా వచ్చే ఆదాయలను వివరించారు. ఈ సందర్భంగా సీతం కళాశాల డైరెక్టర్ ఎం శశిభూషణ్ రావు మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థులకు యూనియన్ బడ్జెట్ లాంటి అంశాలను తెలియజెప్పడం ఎంతో అవసరమన్నారు. ఆర్థిక ప్రణాళిక, నిర్వహణ , పన్నులు, పన్నుయేతర వనరుల నుండి ప్రభుత్వానికి వచ్చే ఆదాయాలు గూర్చి తెలుసుకోవడం ద్వారా విద్యార్థులు ఆర్థిక క్రమశిక్షణను నేర్చుకుంటారన్నారు . అనంతరంకళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి , డిపార్ట్మెంట్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ హెచ్.ఓ.డీ డాక్టర్ యస్ వరూధిని మాట్లాడారు . ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమాచారం హక్కు చట్టం పై అవగాహన కార్యక్రమం.



**మేజర్ న్యూస్.**

వి మాడుగుల గురువారం మాడుగుల మండల వ్యవసాయ కేంద్రంలో వ్యవసాయ శాఖ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఏం వాసుదేవరావు ఆధ్వర్యంలో శాఖ సిబ్బంది సమాచరకార్యక్రమం నిర్వహించడమైనది సంబంధించిన సమాచారాన్ని ప్రతి విధంగా ఎస్సీ, ఎస్టీలకు తెల రేషన్ కార్డులు దారులకు ఎటువంటిరుసం లేకుండా సమాసం పొందు పొందుటకు సమాచారం కోసం దరఖాస్తులతో పాటు ఆధార కార్డులు జత చేయవలసింది నిబంధనలకు లోబడి 30 రోజుల్లో కోరినసమాచారాన్ని దరఖాస్తుదారులకు ఇవ్వాల్సి ఉంటుందని దేశ భద్రత ప్రతి పౌదరు వ్యక్తిగత స్వేచ్ఛపై అవగాహన ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వాసుదేవరావు మరియు అన్ని గ్రామ పంచాయతీ రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు

# చెత్త సంపద కేంద్రాల పరిశీలన.

**నక్కపల్లి ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్:-**



మండలంలోని ఉపమాక పెద్ద బోధిగలం చెత్త సంపద కేంద్రాలను ఎండిఓ దెందుకూరు సీతారామరాజు గురువారం పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇంకా పూర్తికాని చెత్త సంపద కేంద్రాలను పూర్తి చేయాలని సర్పంచులు దానిపై చొరవ చూపాలని సూచించారు. మరమ్మతులు చేయాల్సిన షెడ్లు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. ఆయనతో పాటు సహాయ ఈవోపీఆర్డీ మజ్జి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

# సమాజంలో విద్యార్థులే కీలకం: ఎస్సై సన్నీ బాబు



**నక్కపల్లి ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్:-**

సమాజంలో ఎటువంటి సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరు వారి వారి బాధ్యతలను గుర్తుకు తెచ్చుకొని ఆ బాధ్యతలు మేరకు నేరాలకు పాల్పడకూడదు అనే విధంగా ప్రతి ఒక్కరూ చైతన్యవంతులు కావాలంటే విద్యార్థులు చాలా కీలకమైన వారని ఎస్సై సన్నీ బాబు అన్నారు. జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా ఆదేశాల మేరకు సీఐకే. కుమారస్వామి నేతృత్వంలో గురువారం స్థానిక కేజీబీవీ పాఠశాల నందు దిశ చట్టం ర్యాగింగ్ కు పాల్పడకూడదు పాల్పడితే ఎటువంటి చట్టపరమైన చర్యలు, సైబర్ నేరాల పైన రోడ్డు ప్రమాదాల నివారణ పైన, రోడ్డు భద్రత విషయంలో ఎటువంటి నియమాలు పాటించాలి అనే విషయాల పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరిని గౌరవప్రదమైన పద్ధతిలో గౌరవించినప్పుడు ఎదుటి వ్యక్తి ఎటువంటి ఇబ్బందులకు గురి చేయరని, ఆ విధంగా ప్రతి ఒక్కరం నడుచుకునేటప్పుడు తప్పుదుగా వ్యవహరించడానికి ఇష్టపడరని అన్నారు. సమాజంలో సైబర్ నేరాలు పెరిగాయని, ఆ సైబర్ నేరాలు పెరగకుండా తల్లిదండ్రుల్లో అవగాహన తీసుకురావాలని, అదే కాకుండా సమాజంలో ప్రతి ఒక్కరిలో చైతన్యం తీసుకురావాలని సూచించారు. సీనియర్లు జూనియర్లనే భావన లేకుండా ప్రతి ఒక్కరూ స్నేహపూర్వకంగా చదువుకోవాలని ఎటువంటి ర్యాగింగ్ కు పాల్పడవద్దని అన్నారు. ఎవరైనా ఇబ్బందులకు గురిచేసిన తక్షణమే స్థానిక పోలీసులకు సమాచారం అందజేయాలని 94407 96105 నెంబర్ కు ఫోన్ చేసి తెలియజేయాలని కోరారు. ప్రధానంగా చట్టం పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని అన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో ప్రిన్సిపల్ సలీమా, తోపాటు ఉపాధ్యాయులు ఉన్నారు.

# అభివృద్ధి పనులను పర్యవేక్షించిన మండల అభివృద్ధి అధికారి రత్నం



**రామభద్రపురం మేజర్ న్యూస్**

మండల పరిధిలో డప్పులపూడి గ్రామంలో 15వ ఆర్థిక సంఘం నిధులు చేపట్టిన అభివృద్ధి పనులను పర్యవేక్షించారు అనంతరం సచివాలయంలో రికార్డులను తనిఖీ నిర్వహించారు గ్రీన్ అంబాసిడర్స్ వారి యొక్క శాలరీ గురించి పంచాయతీ కార్యదర్శిఅడిగి తెలుసుకున్నారు పక్కన ఉన్న అంగన్వాడి సెంటర్ ను తనిఖీ నిర్వహించారు పిల్లలకు పౌష్టికాహారంసక్రంగా అందుతుందాఅడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ఇ ఓపిఆర్డి వెంకటరమణ సర్పంచ్ వైకుంఠం విజయభాస్కరరావు పంచాయతీ కార్యదర్శి సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

# వాసుపల్లి శివాజీ తన పదవికి రాజీనామా.!



**నక్కపల్లి ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్:-**

జాతీయ మత్యకార సంఘం (నాఫ్) మండల శాఖ అధ్యక్ష పదవికి రాజయ్యపేట గ్రామానికి చెందిన వాసుపల్లి శివాజీ గురువారం రాజీనామా చేశారు. ఈరాజీనామా పత్రాన్ని నాఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మోస అప్పలరాజు కి వాట్సప్ ద్వారా తెలియజేసినట్లు శివాజీ స్థానిక విలేకరులకు తెలిపారు. వ్యక్తిగత కారణాల రీత్యా రాజీనామా చేయడం జరిగిందని చెప్పారు.

# కొనసాగుతున్న భూదాతల ఆందోళన.



**దుంబ్రిగుడ, ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్:-**

స్థానిక మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఏకలవ్య పాఠశాల భవనాల నిర్మాణంకు భూములు దానం చేసిన భూదాతలకు ఆ పాఠశాలలో ఉద్యోగాలు కల్పించి న్యాయం చేయాలని కోరుతూ గత రెండు వారాల క్రితం చేపట్టిన నిరసన ఆందోళన గురువారం 14వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఏకలవ్య పాఠశాల ఎదురుగా టెంటూ వేసి భూధాతల కుటుంబీకులు ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ టి రాందాస్, వైసిపి, కాంగ్రెస్ నాయకులు పరశురాం భూదాతల కుటుంబీకులు తదితరులు పాల్గొన్నారు.

# 48 మద్యం బాటిళ్లు స్వాధీనం... వ్యక్తి అరెస్ట్.



**గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 6 (మేజర్ న్యూస్):**

మండలంలోని దుడ్డు ఖల్లు గ్రామంలో ఒడిశా నుంచి అక్రమంగా తీసుకువచ్చిన 48 మద్యం బాటిల్లు స్వాధీనం చేసుకున్నట్లు కురుపాం ఎక్సైజ్ సిఐ శ్రీకాంత్ తెలిపారు. ఎటువంటి పన్నులు చెల్లించకుండా ఒడిశా నుంచి అక్రమంగా మద్యం తీసుకువచ్చి అమ్మకాలు చేపడుతున్న తోయక శ్రీకాంత్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామాల్లో ఎవరైనా అక్రమంగా మద్యం అమ్మకాలు చేపట్టిన వారిపై చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

# సూర్య కథనానికి స్పందన.. స్పందనకు వందనం...

**నరసన్నపేట ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్ :**

నరసన్నపేట పట్టణ ప్రధాన రహదారి నుండి జమ్ము జంక్షన్ వైపు వెళ్లే మార్గంలో ముళ్ళ పొదలతో అటువైపు రోడ్డు కానరాకపోవడంతో ప్రజల





ఇబ్బందులను 5వ తేదీ సూర్య నేటి దినపత్రికలో "ఆ మలుపు ప్రమాదాలకు పిలుపు" అనే శీర్షికతో ప్రచురించిన కథనానికి స్పందించిన గ్రామపంచాయతీ ఈవో గురువారం ఉదయం పిచ్చి మొక్కలు, ముళ్ళపొదలు తొలగింపు చర్యలు చేపట్టారు. ఈవో చర్యల పట్ల స్థానికులు ధన్యవాదాలు తెలియజేశారు.

# స్టేమి చికిత్స గుండెకు భరోసా

**కురుపాం, ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్ :**

కురుపాం మండల సి హెచ్ ఆధ్వర్యంలో గుండె జబ్బుల మరణాలను నివారించేందుకే స్టేమి చికిత్స గుండె కు భరోసా కలిపిస్తుందనీ కురుపాం




సిహెచ్ సూపర్డెంట్ బి.శోభారాణి అన్నారు. గురువారం సి హెచ్ లో ఆశా వర్కర్లకు పలువురు ప్రజలకు స్టేమీ చికిత్స పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చాతి నొప్పి, ఎడమ భుజం లాగటం, ఆయాసం ఉండటం, గుండె దడ, నీరసంగా ఉండడం, స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే అప్రమత్తమై దగ్గర గా ఉన్న ఆస్పత్రిలో వైద్యులకు సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వం ఆస్పత్రుల్లో 45,000 రూపాయలతో విలువచేసిన స్టెమి ఇంజక్షన్ న ఏర్పాటు చేసిందని ఈ ఇంజక్షన్ గుండె నిలుపుదల చేసి తదుపరి ట్రీట్మెంట్ చేయడానికి జిల్లా కేంద్ర ఆస్పత్రులకు తరలించి ఈసీజీ ఆపరేషన్ చేసి ప్రాణాన్ని కాపాడుకునే అవకాశం ఉంటుందని కావున ఇది ప్రజలందరూ గమనించి ఎవరికైనా ఇటువంటి లక్షణాలు కలిగితే వెంటనే ఆస్పత్రులకు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు కె.సునీల్ కుమార్,కె.సందీప్, సాయి ప్రసాద్, మౌనిక, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# టోల్ గేట్ కిరువైపులా లారీలు నిలుపుదల

**- ప్రయాణికులకు తీవ్ర ఇబ్బంది, ప్రమాదాలకు చోటు..**



**నరసన్నపేట ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్:**

నరసన్నపేట నుండి శ్రీకాకుళం వెళ్లే జాతీయ రహదారి మడపాం టోల్ గేట్ వద్ద రోడ్డుకు అడ్డంగా లారీలు నిలిపివేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రాత్రి సమయాలలో రోడ్డుపై అడ్డంగా ఉన్న లారీల వల్ల ప్రమాదాల సంభవించవచ్చునని పోలీసులు జోక్యం చేసుకొని జాతీయ రహదారిపై టోల్ గేట్ కి ఇరువైపులా లారీలు నిలుపుదల లేకుండా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. నరసన్నపేట వచ్చే రహదారిపై, శ్రీకాకుళం వెళ్లే రహదారిపై ఎక్కువ లారీలను వరుస క్రమంలో నిలపడం వల్ల ద్విచక్ర వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తక్షణమే పోలీసులు స్పందించి సర్వీస్ రహదారిపై లారీలకు కేటాయించే స్థలాలలో నిలుపుదల చేసే సౌకర్యాన్ని కల్పించి ప్రమాదాలను నిరోధించాలని వేడుకుంటున్నారు.

# చిన్నపిల్లలు - వికలాంగ పిల్లలు సంక్షేమములో పాలుపంచుకోండి

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్ సన్యాసినాయుడు**

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 06, మేజర్ న్యూస్:**

బాల బాలికల మరియు వికలాంగ సంరక్షణ నిమిత్తము డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిమిత్తము ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఏ వెంకట్, మేనేజర్ డి అప్పలనాయుడు, కె.వి రమణ వారితో మీటింగ్ ఏర్పాటు చేశారు. బాలలకు సత్వర చికిత్స కేంద్రము గురించి చర్చించారు ఇది పిల్లల యొక్క సంక్షేమం మరియు శ్రేయస్సుకి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.



# థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటు సరికాదు

**-కూటమి ప్రభుత్వం పునరాలోచన చేయాలని తమ్మినేని సీతారాం డిమాండ్**

**ఆమదాలవలస, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్**

ఆమదాలవలస నియోజకవర్గంలో బూర్జ, సరుబుజ్జిలి మండలాల మధ్య క్రిటికల్ థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం సరికాదని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. ఆమదాలవలసలో తన నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజన గ్రామాల సమీపంలో 1600 ఎకరాల విస్తీర్ణంలో ఏపీ జెన్కో విద్యుత్ సంస్థ ఆధ్వర్యంలో థర్మల్ విద్యుత్ కేంద్రం నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై గిరిజనులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ప్రాజెక్ట్ వల్ల తమ జీవనాధారం కోల్పోతామన్న భయంతో, గిరిజన సంఘాలు ఉద్యమానికి సిద్ధమవుతున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం ప్రాజెక్ట్‌పై పునరాలోచన చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రాజెక్ట్ వల్ల గిరిజనులు భూములు కోల్పోయి రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందన్నారు.వారి జీవనోపాధిని కాపాడటం ప్రభుత్వ బాధ్యత అన్నారు. ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా ప్రభుత్వం తన నిర్ణయాన్ని కొనసాగిస్తే, ప్రజా పోరాటాలు తప్పవని హెచ్చరించారు. గిరిజన గ్రామాల్లో ప్రతిపాదిత 1600 ఎకరాల్లో పోడు వ్యవసాయం చేసే 23 గ్రామాల ప్రజలు తీవ్ర అనిశ్చితిలో ఉన్నారని అన్నారు.థర్మల్ ప్లాంట్ వల్ల స్థానిక నీటి వనరులు దెబ్బతినే అవకాశం కూడా ఉందని వ్యాఖ్యానించారు. నాగావళి, వంశధార నదుల నీటిని ప్లాంట్ కోసం మళ్లిస్తే, జిల్లాలోని రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే, అన్ని ప్రజా సంఘాలు, విపక్షాలను కలుపుకుని ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తమ్మినేని హెచ్చరించారు. "రైతుల పట్ల,గిరిజనుల పట్ల ప్రభుత్వం కనీస అనురాగం చూపాలన్నారు.



అభివృద్ధి పేరుతో వేలాది మంది పేద ప్రజల జీవితాలను అంధకారంలోకి నెట్టివేయొద్దని హితవు పలికారు.ఈ సమావేశంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తమ్మినేని చిరంజీవి నాగ్, రాష్ట్ర కార్యదర్శి కే వి జీ సత్యనారాయణ, సరుబుజ్జిలి జడ్పిటిసి సురవరపు నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు కింజరాపు సురేష్, డి సీ సీ బీ మాజీ డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు, పార్టీ నాయకులు పేడాడ చిరంజీవి, రావాడ రవి, సురవరపు సింహాచలం పాల్గొన్నారు.

# మంత్రి అచ్చన్న చొరవతో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు



**సంతబొమ్మాలి, ఫిబ్రవరి 6,మేజర్ న్యూస్:**

మండలంలో మర్రిపాడు గ్రామపంచాయతీ లో పెద్ద మర్రిపాడు చిన్న మర్రిపాడు గ్రామాల లో ప్రజలు విద్యుత్ లో వోల్టేజ్ సమస్యతో అనేక సంవత్సరాలుగా ఇబ్బంది పడుతున్న సమస్యలను దృష్టిలో పెట్టుకుని స్థానిక సర్పంచ్ అట్టాడ కల్పనా రాంప్రసాద్ చొరవ తీసుకొని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు దృష్టికి సమస్యను తీసుకువెళ్లగా మంత్రి అచ్చం నాయుడు విద్యుత్ సమస్యపై స్పందిస్తూ వెంటనే ట్రాన్ఫర్లు ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మంత్రి ఆదేశాలతో చిన్న మర్రిపాడు ,పెద్ద మర్రిపాడు గ్రామాల్లో విద్యుత్ ట్రాన్ఫర్లు ఏర్పాటు చేసి ప్రజలకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు .ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఏఈ శివకుమార్, లైన్స్పెక్టర్ ఎల్లయ్య, జూనియర్ లైనమన్ వినోద్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అరకులోయలో మినీ రైల్వే స్టేషన్: ఎంపీ వెల్లడి

**అరకులోయ, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్:**

ప్రముఖ పర్యాటక కేంద్రం అరకులోయలో మినీ రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని అధికారులను భారత ప్రభుత్వ రైల్వే,ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్ కాస్టింగ్ టెక్నాలజీ మంత్రి శ్రీ అశ్విన్ వైష్ణవ్ ఆదేశించినట్టు అరకులోయ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ గుమ్మా.తనూజరాణి వెల్లడించారు.కేంద్ర రైల్వేశాఖ మంత్రిను మర్యాదపూర్వకంగా కలిసిన పార్లమెంట్ సభ్యురాలు గిరిజన ప్రాంతంలోని రైల్వే సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. అనంతరం న్యూఢిల్లీ నుంచి ఆమె చరవాణి ద్వారా గురువారం విలేకరులతో మాట్లాడుతూ అరకులోయ పర్యాటక కేంద్రంలోని రైల్వే రిక్వెస్ట్ స్టాప్ వద్ద నూతనంగా మినీ రైల్వే స్టేషన్ ను ఏర్పాటు చేయాలని ఆదేశించారన్నారు.కిరండోలు పాసింజర్ రైళ్ల ప్రయాణికులు,పర్యాటకులు, కళాకారులు,వ్యాపారులు, విద్యార్థులు,గిరిజనుల సౌకర్యార్థం రిక్వెస్ట్ స్టాప్ పరిధిలో వెంటనే మినీ రైల్వే స్టేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు చరవాణి ద్వారా మంత్రి ఆదేశించారని ఆమె తెలిపారు.రైల్వే రిక్వెస్ట్ స్టాప్ వద్ద కిరండోలు పాసింజర్ రైలు నిలుపుదల,ఈ ప్రాంతం రైల్వే సమస్యలను డిఆర్ఎం దృష్టికి తీసుకువెళ్లిన విషయాన్ని కూడా కేంద్రమంత్రి వద్ద ప్రస్తావించినట్టు ఆమె చెప్పారు.వాల్తేరు రైల్వే డివిజన్లో ఉన్న అరకు రైల్వేను కొనసాగించాలని రైల్వేశాఖ మంత్రిను అభ్యర్థించినట్టు ఆమె తెలిపారు.విశాఖపట్నం కేంద్రంగా ఏర్పడిన దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటులో కేంద్ర ప్రభుత్వం వాల్తేరు డివిజన్ పరిధిలో ఉన్న అరకు రైల్వేను ఒడిస్సా లోని రాయగడ డివిజన్ కు విభజించడం సరికాదని మంత్రికు విన్నవించామన్నారు.వాల్తేరు రైల్వే జోన్ కు కిరండోలు, కొత్తవలస,అరకు రైల్వే లైన్ గుండెకాయ వంటిదని, ఈ లైన్ ద్వారా రైల్వేశాఖకు ఏడాదికి సుమారు పదివేల కోట్ల రూపాయల మేర ఆదాయం వస్తుందని, అటువంటి అరకు రైల్వేను రాయగడకు కలపడం సమంజసం కాదని మంత్రికి తెలిపామన్నారు.ఈ మేరకు కొత్తగా ఏర్పడే విశాఖపట్నం రైల్వే డివిజన్లో అరకును కొనసాగించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించినట్టు పార్లమెంట్ సభ్యురాలు చెప్పారు.తమ వినతి పత్రాన్ని అందుకొని పరిశీలించిన కేంద్ర మంత్రి వాల్తేరు రైల్వే డివిజన్లో అరకును కొనసాగించే విషయమై పునః పరిశీలన జరిపి తదుపరి చర్య తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు ఎంపీ డాక్టర్ గుమ్మా.తనూజరాణి తెలిపారు.రైల్వేశాఖకు సంబంధించిన సమస్యలను నేరుగా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని కేంద్ర మంత్రి చెప్పారన్నారు.



# 10న నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

**విద్యార్థులకు మాత్రలు వేయించాలని కలెక్టర్ ఆదేశం**

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్:**

జిల్లాలోని అన్ని అంగన్వాడీ, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లోని విద్యార్థులకు నులిపురుగుల నిర్మూలన మాత్రలు ఈ నెల 10న పక్కాగా వేయించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. ఈ మాత్రలు తీసుకోవడం వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని వివరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓలు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, స్వచ్ఛంద సేవా సంఘాలు భాగస్వాములు కావాలన్నారు. ఈ నెల 10న డీ-వార్మింగ్ డే, 17న మాప్ అప్ డే కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు విజయవంతం చేయాలన్నారు. 17వ తేదీన మాప్ అప్ కార్యక్రమంలో వివిధ కారణాల రీత్యా మాత్రలు వేసుకోని వారిని గుర్తించి ఆరోజు మాత్రలు వేయించడం జరుగుతుందని వివరించారు.జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంపై జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో 1 నుంచి రెండేళ్ల వరకు పిల్లలకు సగం మాత్ర, 3 నుంచి 19 ఏళ్ల వరకు గల విద్యార్థులతో పాటు పాఠశాలలకు వెళ్లని పిల్లలకు అంగన్వాడీ కార్యకర్తలు ద్వారా మాత్రలు వేయించాలన్నారు. ప్రతి పాఠశాలలో మధ్యాహ్న భోజనం తర్వాత ప్రతి విద్యార్థికి ఒక మాత్రను వైద్య ఆరోగ్య శాఖ, విద్యా శాఖ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తల సమన్వయంతో నమిలి తినిపించాలని పేర్కొన్నారు. అలాగే చేతుల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. ఇప్పటికే జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలలకు మాత్రలు పంపిణీ చేసేందుకు ఆయా పీహెచ్సీల్లో సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు.సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ చిన్నారులు, విద్యార్థులందరికీ అల్బెండజోల్ మాత్రల పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో 4,46,982 మందికి మాత్రల పంపిణీ చేయాల్సి ఉండగా, ఐదు లక్షలకు పైగా మాత్రలు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు, డిఎంహెచ్ఓ టీవీ బాలకృష్ణ, ఐసిడిఎస్ పీడి బి.శాంతి శ్రీ, డీఈఓ తిరుమల చైతన్య, డీపీఎంవో బి.రవీంద్ర, డెమో వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించే నాయకుడిని ఎన్నుకోవాలి

**మొదటి ప్రాధాన్యత ఓటువేసి రఘువర్మను గెలిపించాలి**

**ఏ పి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చెన్నుపాటి మంజుల**

**బొబ్బిలి, ఫిబ్రవరి 06:, మేజర్ న్యూస్:**

ఉపాధ్యాయుల ఉద్యమాల చరిత్రే ఏ పి టి ఎఫ్ అని అలాంటి ఉద్యమ స్ఫూర్తి కలిగిన ఏ పి టి ఎఫ్ బలపరచిన ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసన మండలి అభ్యర్థిగా అధ్యాపక ఉపాధ్యాయ సంఘాలు మద్దతు నిస్తున్న పాలకపాటి రఘువర్మను ఉపాధ్యాయ శాసన మండలి సభ్యునిగా మొదటి ప్రాధాన్యతఓటును వేసి గెలిపించాల్సినదిగా ఏ పి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చెన్నుపాటి మంజుల కోరారు.ఈ మేరకు గురువారం ఆమె విజయనగరం పర్యటనలో భాగంగా బొబ్బిలి మండలంలోమరియు పట్టణం లో ఉన్న ఉన్నతపాఠశాలలను కే జి వి బి, ఏ పి రెసిడెన్సిల్, ట్రైబల్ వెల్ఫేర్ పొట్టి శ్రీరాములు, వేణుగోపాల ఉన్నత పాఠశాల తదితర పాఠశాలను సందర్శించారు. అనంతరం ఎన్ జి ఓ హోమ్ లో విలేఖర్లతో మాట్లాడుతూ విద్యా పరిరక్షణ, ఉపాధ్యాయ సంక్షేమం ధ్యేయంగా ఏ పి టి ఎఫ్ గత 77 సంవత్సరాలుగా అవిరళ కృషి చేస్తున్నారు. అలాగే117 వ జి ఓ రద్దు పర్యవసానాలు, ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు, తదితర సమస్యలపై మాట్లాడారు. సంస్కరణల పేరుతో విద్యావ్యవస్థకు నష్టం కలిగించే ఈ చర్యపైన ప్రశ్నిస్తామన్నారు. అవసరమైతే ఉద్యమిస్తామన్నారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలన్నారు పాఠశాలల సందర్శనలో కె జి వి బి ట్రైబల్ వెల్ఫేర్, రెసిడిన్సిల్ పాఠశాలల సిబ్బంది సమస్యల తో కూడిన వినతిపత్రాలు అందించారు.ఈ సందర్భంగా ఈ నెలలో జరుగనున్న శాసన మండలి ఎన్నికల్లో అధ్యాపక, ఉపాధ్యాయ సంఘాలు బల పరచిన అభ్యర్థి పాలకపాటి రఘువర్మకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయులను కలిసి కోరారు. ప్రదానోపాధ్యాయులకు ఉపాధ్యాయ సంచికలను అందించారు. రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ జె సి రాజు మాట్లాడుతూ మేధావి వర్గమైన ఉపాధ్యాయులు అవినీతి మరక లేని, మానవీయత కలిగిన ఉపాధ్యాయ ,విద్యా రంగ పరిరక్షణ కోరుకునే ప్రతి అధ్యాపక,ఉపాధ్యాయులు రఘువర్మ ను గెలి పించుకోవలసిన అవసరం మేధావి వర్గానికి ఉన్నదని అన్నారు.ఈ సందర్భనలో భాగంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పద్మావతి, బంకురు జోగినాయుడు, సిహెచ్ జె ప్రవీణ్ కుమార్, బండి రమేష్,కె శ్రీను, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



# కొత్తమ్మతల్లికి రూ. 40వేలు విరాళం

**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్:**

స్థానిక శ్రీ కొత్తమ్మతల్లి ఆలయంలో జరుగుతున్న నిత్య అన్నదానంకు కోటబొమ్మాళి గ్రామం కర్ణాలవీధికి చెందిన అంగూరు వెంకటేశ్వరరావు పట్నాయక్ లత దంపతులు గురువారం ఆలయ కార్యనిర్వాహణాధికారి వాకచర్ల రాధాక్రిష్ణకి ఆలయ ప్రాంగణంలో రూ. 40వేలు విరాళంగా అందజేశారు. వీరు పెళ్లిరోజు పురస్కరించుకొని ఈ విరాళం అందజేశారని ఈవో తెలిపారు. అనంతరం విరాళ దాతలు అమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా భోజన సమయంలో అమ్మవారిని దర్శించుకున్న సుమారు 300 మంది భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.



# ఘనంగా సత్యసాయిబాబాకి పల్లకి సేవా...

**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్:**

స్థానిక శ్రీ సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో సత్యసాయిబాబా 100వ పుట్టిన రోజు సందర్భంగా గురువారం



సత్యసాయి పల్లకసేవా బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. కోటబొమ్మాళి సత్యసాయి ఆలయం నుంచి సాయి భక్తులు కొత్తపేట, జాతీయ రహదారి, పాకివలస వరకు సాయి పల్లకి మోస్తూ, భజనలు చేస్తూ, సాయినామం స్మరిస్తూ బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ పల్లకి సేవలో జామి శ్రీధర్, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఈ ప్రయాణం కాదా ప్రమాదం...

**ట్రాఫిక్ నియమాలు యదేచ్ఛ ఉల్లంఘనలు**

**ట్రాఫిక్ సమస్య గాలికి వదిలేసిన పోలీసులు**

**దృష్టి సారించండి పట్టణవాసుల విజ్ఞప్తి..**

**నరసన్నపేట ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్ :**

నరసన్నపేట పట్టణంలో ట్రాఫిక్ సమస్య పెను సమస్యగా మారింది. పల్లిపేట జంక్షన్ మొదలుకొని, పాత బస్టాండ్, మారుతి నగర్ జంక్షన్, కళాశాల జంక్షన్, ఆర్టీసీ కాంప్లెక్స్ పరిసర ప్రాంతాల్లో నిరంతరం ట్రాఫిక్ సమస్యతో స్థానికులు పట్టణవాసులు సతమతమవుతున్నారు. స్థానిక నేతాజీ వీధి, మారుతీ నగర్ ఒకటో వీధి పరిధిలో వాణిజ్య అవసరాలు పెరగడంతో నిరంతర ట్రాఫిక్ తో వీధివాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాణిజ్య అవసరాలకు గృహ సముదాయాలను వినియోగిస్తూ రోడ్లపై ద్విచక్ర వాహనాలు కార్లు నిలుపుదల చేయడంతో సమస్య జటిలమైంది. అధికారులు స్పందించాలని వీధి వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. ద్విచక్ర వాహనాలపై కుర్ర కారు సవారీలు పట్టణవాసులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. పరిమితికి మించి నిండా విద్యార్థులతో ఆటో పైన లగేజీలతో రై, రైమంటూ పరుగులు తీస్తున్నాయి. ట్రాఫిక్ నియమాల ఉల్లంఘన పాల్పడుతూ యదేచ్ఛ విహారాన్ని అడ్డుకునే వారు లేకపోవడంతో పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఎక్కువైంది.ఉదయం సాయంత్రం సమయాలలో నరసన్నపేట పట్టణంలో ట్రాఫిక్ నియమాలు అమలు పరచాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. గతంలో ట్రాఫిక్ పై పోలీసుల స్పందించే వారిని, ప్రస్తుతం స్పందన కరువైందని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్ పై పోలీసులు దృష్టి సారించాలని సారించాలని పట్టణ వాసులు, ప్రయాణికులు వేడుకుంటున్నారు.



## రేపు మెలియాపుట్టి మండల సమావేశం



మెలియాపుట్టి. ఫిబ్రవరి 6. మేజర్ న్యూస్..
మెలియాపుట్టి మండల సర్వసభ్య సమావేశం ఈనెల 8వ తేదీ శనివారం ఉదయం 11 గంటలకు స్థానిక వెలుగు కార్యాలయంలో ఎంపీపీ రాణా ఈశ్వరి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో పి .నరసింహ ప్రసాద్ గురువారం తెలిపారు. ఈ సమావేశానికి అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని కోరారు. అలాగే మండల సర్వసభ్య సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచులు హాజరు కావాలని కోరారు.

## లీడ్ స్టూడెంట్ ఛాంపియన్‌షిప్
# విజేతల వెల్లడి

విశాఖపట్నం, ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్ :
అతిపెద్ద స్కూల్ ఎడ్‌టెక్ కంపెనీ అయిన లీడ్ గ్రూప్, ఢిల్లీలో జరిగిన ఉత్తేజకరమైన గ్రాండ్ ఫినాలేలో జాతీయ ఛాంపియన్‌షిప్స్ 2024 విజేతలను ప్రకటించిందని మీడియా ప్రతినిధి తెలిపారు భారతదేశం అంతటా వేలాది పాఠశాలల నుండి ప్రతిభావంతులైన విద్యార్థులను ఆకర్షించే ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి వేదిక యొక్క ఆరవ ఎడిషన్ అయిన నేషనల్ ఛాంపియన్‌షిప్స్ 2024లో 1.9 లక్షలకు పైగా విద్యార్థులు పాల్గొన్నారని . ఈ సంవత్సరం, లీడ్ గ్రూప్ ద్వారా జరిగిన నేషనల్ ఛాంపియన్‌షిప్‌లు విద్యార్థుల అభివృద్ధి కోసం విస్తరించిన దృక్పథాన్ని ప్రవేశపెట్టాయి, కమ్యూనికేషన్, క్రిటికల్ థింకింగ్, సృజనాత్మకత, విశ్వాసం, కోడింగ్ వంటి ఎన్ సీ ఎఫ్ సమలేఖనం చేయబడిన 21వ శతాబ్దపు నైపుణ్యాలపై దృష్టి సారించాయన్నారు. లీడ్ గ్రూప్ సహ వ్యవస్థాపకుడు సుమీత్ మెహతా మాట్లాడుతూ, “భారతదేశంలోని చిన్న పట్టణాలు, నగరాల నుండి వచ్చిన విద్యార్థులు తమ కలలను జాతీయ వేదికపై నిజం చేసుకోవడానికి జాతీయ ఛాంపియన్‌షిప్స్ ఒక అద్భుతమైన అవకాశమని . ఈ సంవత్సరం జాతీయ ఛాంపియన్‌ల సృజనాత్మకత ఉత్సాహం ఉత్తేజకరమైనదని ఊహకు ప్రాణం పోసే అసాధారణ ఆలోచనల నుండి, వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించే యాప్‌ల వరకు, తమ విద్యార్థులు తమ నైపుణ్యాలను ప్రదర్శించారని చెప్పారు.

## ప్లాస్టిక్ కవర్లు అమ్మకాలపై చర్యలు
### షాపులు పై అపరాధ రుసుం వసూలు చేయాలి
### మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి

బొబ్బిలి, ఫిబ్రవరి 06: మేజర్ న్యూస్ :
పట్టణం లో ప్లాస్టిక్ కవర్లు అమ్మిన షాపు యజమానులు పై అపరాధ రుసుం వసూలు చేయాలని మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా కమినర్ గురువారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా శానిటరీ ఇన్స్పెక్టర్, పర్యావరణ ఇంజనీరు, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు



మరియు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మేమెంట్ సెక్రటరీ లతో కుమ్మరివీధి సచివాలయ పరిధిలో విస్తృత స్థాయి పర్యటన నిర్వహించారు. అనంతరం ఉదయం మస్తరు కార్యాలయంనకు హాజరై పారిశుధ్య కార్మికుల హాజరును పరిశీలించారు, అందరు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మేమెంట్ సెక్రటరీలతో సమావేశమై పట్టణ పరిధిలో గల అన్ని షాపులపై ప్లాస్టిక్ రైడ్ నిర్వహించి పాలిథిన్ మరియు ప్లాస్టిక్ పట్టుబడిన షాపుల యజమానులకు జరిమానాలు విధించి కేసులు ఫైలు చేయాలని ఆదేశించారు. తదుపరి కుమ్మరి వీధి సచివాలయ పరిధిలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు, ఔట్ లెట్ డ్రైన్లను పరిశీలించి నీరు పారేవిధంగా చేయాలని ఆదేశించారు, ఖాళీ స్థలములలో చెత్తలు వేయకుండా చూడాలని ఆదేశించారు, గార్బేజ్ వలనరబుల్ పాయింట్లను గుర్తించి వెంటనే క్లియర్ చేయాలని ఆదేశించారు.

## బ్రాండిక్స్ పరిశ్రమలో మహిళల కోసం క్యాన్సర్ అవగాహన సదస్సు



అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్:
బ్రాండ్ ఎక్స్ పరిశ్రమల్లో పనిచేస్తున్న మహిళలకు క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాన్నిప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని (4 వ ఫిబ్రవరి), బ్రాండెక్స్ అపెరల్ ఇండియా ఫ్యాక్టరీలు 3 మరియు 4, అడిస్తాన్ ఇంటిగ్రేటెడ్ ఇండస్ట్రియల్ పార్క్, అచ్యుతపురంలో ఏర్పాటు ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లాలో ఉన్న మహిళల సహచరుల కోసం క్యాన్సర్ అవగాహన సదస్సు ను జిల్లా కలెక్టర్ ఆదేశాల ద్వారా నిర్వహించారు. బ్రాండెక్స్ రెండు కర్మాగారాలలో 2,800 మంది ఉద్యోగులకు క్యాన్సర్ పై అవగాహన కల్పించారు. పార్క్ యొక్క వెల్నెస్ బృందం , పరిశ్రమలో గల వైద్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. క్యాన్సర్ రాకుండా స్వీయ-సంరక్షణ మరియు ముందస్తు గుర్తింపుపై మహిళలు తీసుకోవలసిన రక్షణ చర్యలను ఈ సందర్భంగా వారికి వివరించారు. మహిళలు స్వీయ-తనిఖీలు, సంకేతాలు మరియు లక్షణాలు మరియు ప్రధానంగా ప్రభావితం చేసే వివిధ క్యాన్సర్ల ప్రమాద కారకాలపై అవగాహనతో పాటు. నోటి క్యాన్సర్‌తో సహా ధూమపానం మరియు ధూమపానం కాని పొగాకుతో సంబంధం ఉన్న ప్రమాద కారకాలు కూడా ఉన్నాయని వివరించారు.పార్క్ వెల్నెస్ బృందం ట్రైనర్ బి యొక్క నైపుణ్యాన్ని మహిళలు అందించడం ద్వారా క్యాన్సర్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు క్యాన్సర్ అనుమానిత లక్షణాలు పై మహిళలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా అడిస్తాన్ ప్రతినిధులు మహిళలకు పూర్తిస్థాయిలో వివరించారు.

# ఇది ప్రజా ప్రభుత్వం

### సమస్యల పరిష్కారం కోసమే ప్రజా గ్రీవెన్స్
### వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే గొండు శంకర్
### ప్రజా గ్రీవెన్స్‌కు వినతుల వెల్లువ



శ్రీకాకుళం టౌన్, ఫిబ్రవరి 06, మేజర్ న్యూస్:
ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ఏర్పడిన ప్రభుత్వం ఇది అని, ఇది ముమ్మాటికి ప్రజా ప్రభుత్వమని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. విశాఖ ఏ కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయంలో గార, శ్రీకాకుళం రూరల్ మండలు, అర్బన్ల ప్రజల నుంచి వినతుల స్వీకరణ కార్యక్రమం ప్రజా గ్రీవెన్స్ గురువారం నిర్వహించారు. ప్రజా దర్బార్ లో పింఛన్లు, రేషన్ కార్డులు, ఇళ్ళ కోసం, గ్రామాల్లో రోడ్లు, కాలువలు నిర్మాణానికి అధికంగా అర్జీలు వస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్య పాలన కారణంగా గ్రామాల్లో సమస్యలు పేరుకుపోయాయన్నారు. గ్రామాల్లో తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్తు వంటి కనీస మౌలిక సదుపాయాలు కూడా నోచుకోకపోవడంతో ప్రజలు దుర్భర పరిస్థితిలో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలల్లోనే 15వ ఆర్థిక సంఘం నిధులను గ్రామ పంచాయతీలకు విడుదల చేసి అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. దేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ఒకే రోజులో వేలాదిగా గ్రామసభలు నిర్వహించి పల్లెల్లోని సమస్యలను గుర్తించడం జరిగిందన్నారు. ప్రాధాన్యత క్రమంలో ఆయా సమస్యల పరిష్కారానికి పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా శంకుస్థాపనలు నిర్వహించినట్లు గుర్తు చేశారు. గ్రామాల్లో పూర్తిస్థాయిలో అభివృద్ధి పనులు చేపట్టి పల్లెల్లో పండుగ వాతావరణం నెలకొనే దిశగా కొనసాగుతామన్నారు. ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమానికి వేలాదిగా వినతులు వస్తుండడం చూస్తుంటే గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్య ధోరణి కి నిదర్శనంగా నిలుస్తోందని పేర్కొన్నారు. గార మండలం సత్తివాడ గ్రామానికి చెందిన వెలగాల ఆదినారాయణ తీవ్ర అనారోగ్యానికి గురై ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు పడుతున్న సందర్భంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహకారం అందించాలని కోరేందుకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కు ఆటోలో వచ్చిన వారి దగ్గరకు స్వయంగా శాసనసభ్యులు శంకర్ వెళ్లి ఆరోగ్య సమస్యలను తెలుసుకొని తక్షణం చర్యలు తీసుకున్నారు సీఎం నారా చంద్రబాబునాయుడు తోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారని చెప్పారు. ఒక్క ఛాన్స్ ఇచ్చిన పాపానికి జగన్ రెడ్డి రాష్ట్రాన్ని 30 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లారని విమర్శించారు. రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను నాశనం చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని చెప్పారు. గ్రామ స్వరాజ్య పాలన కోసం గాంధీజీ కలలు కన్నా ఆశయాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో గార మండల టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆపద సమయంలో ప్రథమ చికిత్స సంజీవిని
### రెడ్ క్రాస్ సెక్రెటరీ బి. మల్లేశ్వర రావు



శ్రీకాకుళం, ఫిబ్రవరి 06, మేజర్ న్యూస్:
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీకాకుళం జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో సీనియర్ ప్రొఫెషనల్ ఫస్టే ఎయిడ్ ట్రైనింగ్ 8 రోజులు పాటు నిర్వహించబడింది. జిల్లా నలుమూలల నుండి 20 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రెడ్ క్రాస్ ప్రథమ చికిత్స శిక్షకులు, డాక్టర్ శ్రీకాంత్ మరియు ప్రోగ్రాం మేనేజర్ గొలివి రమణ గార్లుచే ప్రథమ చికిత్సలో శిక్షణ ఇవ్వడం జరిగినది. శిక్షణలో భాగంగా హై బీపీ, గుండెపోటు, సిపిఆర్ ప్రక్రియ పై అవగాహన, ఆపద సమయాల్లో గాయాలు కట్లు కట్టుట, పాముకాటు, తేలుకాటు, “గుండెపోటు వచ్చిన వారికి ప్రథమ చికిత్స, కరెంట్ షాకు తగిలిన వారికి చికిత్స, రోడ్డు ప్రమాదాలలో గాయపడిన వారికి ప్రథమ చికిత్స ఇటువంటి మరిన్ని అంశాలపై శిక్షణ ఇవ్వబడింది. ఈ సమాజంలో ప్రతి ఒక్కరూ ప్రథమ చికిత్స పై అవగాహన ఉండాలని, ఆపద సమయంలో ప్రథమ చికిత్స సంజీవనని, దాని ద్వారా తోటి వారిని రక్షించాలని, సరైన సమయంలో అంబులెన్స్ కి కాల్ చేయాలని మరియు దగ్గర్లో ఉన్న హాస్పిటల్ కి పంపించాలని రెడ్ క్రాస్ సెక్రెటరీ బి. మల్లేశ్వరరావు గారు శిక్షణ తీసుకున్న అభ్యర్థులకు సూచించారు. అలాగే శ్రీకాకుళం జిల్లాలో రెడ్ క్రాస్ సంస్థ ద్వారా చేసే సేవలను గురించి చెప్తూ ఆపద సమయంలో ప్రథమ చికిత్స చేయాలంటే ఈ ఎనిమిది రోజులు శిక్షణ చాలా అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు డా. నిక్కు అప్పన్న , వి ఎం రావు చార్టెడ్ అకౌంటెంట్, ఎం కళ్యాణ్ చక్రవర్తి, చిన్మయ్ రావు, మరియు రెడ్ క్రాస్ సిబ్బంది ఏ వో. నర్సింగరావు, మేనేజర్ గుణాకర్ రావు పి. చైతన్య కుమార్, ఇతరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ కేసులు ఎక్కువ రాజీ చెయ్యండి
### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జూనైద్ అహ్మద్ మౌలానా



శ్రీకాకుళం, ఫిబ్రవరి 06, మేజర్ న్యూస్:
రానున్న లోక్ అదాలత్ ను ఉద్దేశించి ఎక్సైజ్ అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికారి సంస్థ వారి ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవఅధికారి సంస్థ వారు స్థానిక జిల్లా కోర్టు భవనం నందు రాబోవు జాతీయ లోక్ అదాలత్ మార్చి 08 ను ఉద్దేశించి గత అదాలత్ మాదిరిగా ఈ అదాలత్ లో కూడా ఎక్కువ ఎక్సైజ్ కేసులు రాజీ చేసి జిల్లాలో గల పెండింగ్ తగ్గించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జూనైద్ అహ్మద్ మౌలానా కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా కార్యదర్శి ఆర్ సన్యాసినాయుడు, ఎల్ అనురాధ దేవి ఎం వి గోపాలకృష్ణ సి ఐ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వారు పాల్గొన్నారు.

# నులిపురుగులను నివారిద్దాం
### జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.టి.వి.బాలమురళీ క్రిష్ణ

శ్రీకాకుళం, ఫిబ్రవరి 06, మేజర్ న్యూస్:
నులిపురుగులను నివారించేందుకు పిల్లలందరికి ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.టి.వి. బాలమురళీ క్రిష్ణ అన్నారు. గురువారం మధ్యాహ్నం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, అదనపు వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.మేరీ కేథిరిన్, ఆర్ బి ఎస్ కె ప్రోగ్రాం అధికారి డా వెంకట్, డి పి ఎం ఓ డా బి రవీంద్ర, ఎపిడిమాలాజిస్ట్ డా. సుజాత, డిఐఓ డా. ఆర్.రాందాస్ తో కలసి పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీన సోమవారం నాడు డీ - వార్మింగ్ డే ను నిర్వహించడం జరుగుతుందని, ఆరోజు మాత్రలు వేసుకోని వారికి డీ - వార్మింగ్ మాప్ ఆఫ్ డే ను 17 వ తేదీన జరుగుతుందన్నారు. రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమము పాఠశాల ఆరోగ్య పథకంలో భాగంగా ఈ నెల 10 తేది సోమవారం నాడు డీ వార్మింగ్ డే జరుపుటకుకొనుటకు ప్రభుత్వం వారు నిర్ణయించినట్లు తెలిపారు. జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలు, జూనియర్ కళాశాలల విద్యార్థులకు డి వార్మింగ్ మాత్రలు (ఆల్బెండజోల్ - 400 మీ.గ్రా.. నమిలి తినిపించడం జరుగుతుందని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాలలో 1 నుండి 2 సం.ల వరకు 1/2 మాత్ర, 2 నుండి 19 సం.ల వరకు 1మాత్ర,చొప్పున స్కూల్స్ కు వెళ్ళని పిల్లలు, కు అంగన్వాడి కార్యకర్తల ద్వారా ఈ మాత్రలు వేయించబడునని వివరించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ స్కూలు, కాలేజీలలో ఆల్బెండజోల్ మాత్రలను డీ వార్మింగ్ డే రోజున విద్యార్థులకు డీ వార్మింగ్ మాత్రలు (ఆల్బెండజోల్ -400 మీ.గ్రా.) వయస్సు కు తగ్గ మోతాదు బట్టి నమిలి తినిపించేలా కావలసిన చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి పాఠశాలలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం ఈ కార్యక్రమం జరుపబడునని వివరించారు. మధ్యాహ్నం భోజనం తరువాత ప్రతి విద్యార్థికి మోతాదు ప్రకారం నమిలి మింగిస్తారని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, విద్యా శాఖ సిబ్బంది, (ఉపాధ్యాయులు), అంగన్వాడీ కార్యకర్తలు సమన్వయముతో జరుగుతుందన్నారు.జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు మొత్తం 3317 ఉండగా, అందులో చదువుకొనే విద్యార్థులు 3,50,931 మంది ఉన్నారు, జిల్లాలో బడికి వెళ్లకుండా ఉన్న పిల్లల సంఖ్య 484, జిల్లాలో మొత్తం అంగన్వాడీ కేంద్రాలు 3358, అంగన్వాడీ కేంద్రాల్లో 1-5 సంవత్సరాల పిల్లలు 95, 577, మొత్తం జిల్లాలో పిల్లల సంఖ్య 4లక్షల 46వేల 992మందికి అందజేయడానికి మాత్రలు సిద్దంగా ఉన్నాయన్నారు.జిల్లాలో ఆల్బెండజోల్ మాత్రల వినియోగం శతశాతం జరిగేలా చర్యలు చేపట్టడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారుల పర్యవేక్షణలో అన్ని పాఠశాలలకు మాత్రలు పంపిణీకి సిద్ధం అన్నారు. వైద్య సిబ్బందితో పాటు, అంగన్వాడీ కార్యకర్తలు, స్వచ్ఛంద సేవా సంఘాలు సమన్వయంతో విజయవంతం చేయాలన్నారు. మండల పరిధిలో ఉన్నా పి.హెచ్.సి వైద్యాధికారులు, ఎం.పి.డి.ఓ.లు , ఎం.ఇ.ఓ.లు , సి.డి.పి.ఓ.లు , సి.ఆర్.పి. లు ద్వారా పర్యవేక్షణ జరుపబడునని, ఈ మాత్రలు వేసుకొనడం వలన ఏవిధమైన ఔషద దుష్పరిణామాలు ఉండవని, ఒకవేళ ఔషధ దుష్పరిణామాలు



కనిపించిన యెడల దగ్గరలో ఉన్న స్థానిక ఆశ కార్యకర్త , ఏ.ఎన్. ఎమ్ ల ద్వారా పి.హెచ్.సి వైద్యాధికారి కి సంప్రదించవలెనని తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లా స్థాయిలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, జిల్లా సమన్వయ అధికారి రాష్ట్రీయ బాల స్వాస్య కార్యక్రమం, ప్రోగ్రాం ఆఫీసర్లు, జిల్లా విద్యాశాఖాధికారి, ప్రాజెక్ట్ అధికారి (ఆర్.వి.ఎం), పథక సంచాలకులు, ఐ.సి.డి.ఎస్. వారి సమన్వయం తో పర్యవేక్షణ జరుగుతుదన్నారు.

## ప్రభుత్వ మహిళా కళాశాల నందు క్యాన్సర్ అవేర్నెస్ కార్యక్రమం

శ్రీకాకుళం టౌన్, ఫిబ్రవరి 06, మేజర్ న్యూస్
ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయంప్రతిపత్తి) జంతు శాస్త్ర విభాగం వారు “బయోకెమిస్ట్రీ అండ్ ఆర్ ఆర్ సి కొలాబరేట్ విత్ జేమ్స్ అండ్ ఎస్ ఓ జి ఎస్ వారి ఆధ్వర్యంలో “వరల్డ్ క్యాన్సర్ డే” సందర్భంగా “స్త్రీల గర్భాశయ క్యాన్సర్” అనే అంశంపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే .సూర్యచంద్రరావు అధ్యక్షత వహించారు. గౌరవ అతిథిగా విచ్చేసిన డాక్టర్ దానేటి శ్రీధర్ ఈ



సందర్భంగా మాట్లాడుతూ- విద్యార్థులు క్యాన్సర్ పై అవగాహన కల్పించుకోవాలని, ఈ అవగాహనలో భాగంగా 100 మంది విద్యార్థులకు క్యాన్సర్ వ్యాక్సిన్ ఉచితంగా పంపిణీ చేసే అన్ని రకాల స్క్రీనింగ్ పరీక్షలు ఉచితంగా చేయిస్తామని విద్యార్థినులకు తెలిపారు .అదే విధంగా ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా డాక్టర్ ఆర్ .అరవింద్ (జెమ్స్ అండ్ ప్రోగ్రాం డైరెక్టర్) , డాక్టర్ కె ప్రశాంతి (ట్రెసరర్ ఇన్ ఎస్ ఓ జి ఎస్) డాక్టర్ జి ప్రమీల( జాయింట్ సెక్రెటరీ ఎస్ ఓ జి ఎస్) మొదలైన వారు ఈ కార్యక్రమానికి విచ్చేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ పి శంకరనారాయణ, అకడమిక్ కోఆర్డినేటర్ సిహెచ్. కృష్ణారావు ,ఐ క్యూ ఏసి కోఆర్డినేటర్ శ్రీమతి ఎస్ .పద్మావతి ,కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ శ్రీమతిటి .ఆదిలక్ష్మి ఇంకా కళాశాలలోని అధ్యాపకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు .ఈ కార్యక్రమాన్ని జంతు శాస్త్ర శాఖధిపతి శ్రీమతి ఐ .హేమ పద్మజ గారు, డాక్టర్ వై. రవి కుమార్ గారు, జి .నీరజ ఉమెన్ ఎంపోవర్ మెంట్ విభాగం వారైన వై ప్రశాంతి మరియు ఎన్ .ఎస్. ఎస్ విభాగం వారు నిర్వహించారు.

## వేడుకగా మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం





అనకాపల్లి, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్:
పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో అమ్మవారి శతజయంతి ముగింపు ఉత్సవాలలో భాగంగా గురువారం మూడవరోజు ఆలయ మండపంలో సామూహింగా దంపతులచే శ్రీ నగరేశ్వర స్వామి వారికి మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, లక్ష బిళ్వ నామార్చనలు, 108 మంది మహిళలు సుహాసినీల పూజలు నిర్వహించారు. నీరాజనం మంత్రపుష్పం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రతిష్ట జయంతి ఉత్సవాల చైర్మన్ కోరుకొండ బుచ్చిరాజు, కో చైర్మన్ డాక్టర్ గ్రంధి శేషు కుమార్, ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు, ఉపాధ్యక్షులు వుప్పల రవి రామ్ జవహర్, సహాయ కార్యదర్శి గ్రంధి వి. వి.యుఎస్.మాణిక్యం, ఉత్సవ కమిటీ చైర్మన్ వుప్పల శ్రీనివాసరావు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు బొబ్బిలిలో విద్యుత్‌కు అంతరాయం
### విద్యుత్ ఎఇ అనంతరావు

బొబ్బిలి, ఫిబ్రవరి 06: మేజర్ న్యూస్:
బొబ్బిలి డివిజన్ పరిధిలో 132/33 కెవి సబ్ స్టేషను లో మెయింటినెన్స్ తేది 07-02-2025 శుక్రవారం ఉదయం 08.00 గంటల నుండి మద్యాహ్నం 2 .00 గంటల వరకు 33 కెవి బొబ్బిలి, కలవరాయి మరియు బలిజిపేట ఫీడర్స్ మరియు గ్రోత్ సెంటర్ అరోరా, సహారా, %వీణా% ఫీడర్స్ విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును. అందువలన బొబ్బిలి, కలవరాయి, పిరిడి, బలిజిపేట, వంతరాం ,జగన్నాధపురం , పెంట మరియు పినపెంకి సబ్ స్టేషన్లు పరిధిలో విద్యుత్ అంతరాయం కలుగుతుంది. అత్యవసరమయితే బొబ్బిలి మున్సిపాలిటీలో కొన్ని ప్రాంతాలలో విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుంది. ఇతర ప్రాంతాల నుండి అవకాశం ఉన్న ఏరియాలకు విద్యుత్ సరఫరా ఇవ్వబడును. అందుకు విద్యుత్ సరఫరా ఆగిన ప్రాంతంలోని వినియోగదారులు అందరూ సహకరించవలసినదిగా బొబ్బిలి ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీ ఆవాల అనంతరావు తెలిపారు.